శ్రీహరి భరితశరసమూహా సదా నిను హృ-
ద్గేహమునను కని దుర్గాహములను రోసి వి-
వాహాన నే నేవను మోహాంబులను మరిచి-
సోహమనుసుఖము వైదేహి పాలై యుండగ ॥ ఏ ॥
ఈజగతినిగల సుఖరాజిని మరి నిర్జర-
రాజపథంబులనే నీ జన్మము నడుగను-
రాజవదన త్యాగరాజుని మది కెప్పుడు-రాజపథములై నే జయమ్మాగాని ॥

౯౧. కల్యాణి—ఆది

పల్లవి

భజ రే రఘువీరం శర-భరిత దశరథ కుమారం ॥ భ ॥

అనుపల్లవి

నీవు దురాసల రోసి పర-నిందెల నెల్లను బాసి ॥ భ ॥

చరణములు

పంచేంద్రియముల నణచు ప్ర-పంచ సుఖము విసమనుచు ॥ భ ॥
అన్నియు వడికొండిగినా ఇటు-అటు తిరిగినా తెలిసినా ॥ భ ॥
వేరేపనులకు బోక గోముఖ-వ్యాఘ్రము చందమంగాక ॥ భ ॥
కప్పుతంటలను మాని భవ-తరణమునను మతిపూని ॥ భ ॥
ను హరికి నొసంగి స-త్కార్యములందుప్పొంగి ॥ భ ॥
కమును తెలిసి నిజ-భాగవతుల జతగలసి ॥ భ ॥
ని గొలిచి నీ-మనసున రాముని దలచి ॥ భ ॥
త్యాగ-రాజ వరదుడని తెలిసి ॥ భ ॥

౯౨. కల్యాణి—చాపు

పల్లవి

పై నీ దయ-రాక యుండవచ్చునా ఓరామ ॥

చరణములు

-తల్లియు భువిని గలదా ఓరామ ॥ రా ॥
కీ-ధనవంతుడుగలదా ఓరామ ॥ రా ॥
-వెందైననుగలదా ఓరామ ॥ రా ॥

సుతునిమాటకు తల్లితండ్రులు య-సూయ బుట్టగలదా ఓరామ॥ రా॥
బ్రహ్మనిష్ఠుడైనట్టి యాఘునునికి-ప్రబలవంచన గలదా ఓరామ॥ రా॥
తొల్లి జేయు కర్మమనుభవింపకను-తోయువారు గలదా ఓరామ॥ రా॥
కనకతరుణులాస లేని సంసారులు-కలనైననుగలదా ఓరామ॥ రా॥
నిర్వికార శ్రీత్యాగరాజునికి-నిన్ను వినాగలదా ఓరామ॥ రా॥

83. యమునాకల్యాణి—ఆది

పల్లవి

నారాయణహరి నారాయణహరి-నారాయణహరి నారాయణహరి॥

చరణములు

నశ్వరములైన ధనాశ్వములను నే-విశ్వసించ భూతేశ్వరహరి హరి॥
కోటీశులకని సాటిలేని పల్కు-బోటి నోసగి ముమ్మాటికి వేడను॥ నా॥
ఆశపిశాచావేశముగలుగు ధ-నేశులగాచే దేశము నేలుదు॥ నా॥
నాలోనే నీచేలో జిక్కితి-నీలోభము విడక లో తెలియదు॥ నా॥
భూలోకములో మేలోర్వరు విధి-వ్రాలో నీగాజాలో తెలియదు॥ నా॥
దూరేపనులకు దూరేనో కడ-తేరేపనులకు తేరేమనసుకు॥ నా॥
తొలితా జేసిన ఫలమేకలదని-యిలనెంచని మత్తుల చెలిమొందుకు॥ నా॥
దూషణహర పరదూషణ జనగణ-భీషణ సుగుణ విభీషణ సన్నుత॥
నోరెప్పుడు నీపేరే బలుకని-వేరే యెవరున్నారే రాఘవ॥ నా॥
మిత్రకులేశ చరిత్రరసికజన-మిత్రముగోరుదు వృత్రారివినుత॥ నా॥
దీనవిమాన కవీనహృదాలయ-దీనజనావన దానవహార శ్రీ॥ నా॥
నాజూపులు నాజూకుతనము-నే జూడని త్యాగరాజుల్ల మలర శ్రీ॥ నా॥

మూడవ భాగము—దివ్యనామ సంకీర్తనములు

సమాప్తము

శ్రీగురుభ్యోనమః

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ త్యాగరాజస్వామి కీర్తనలు

నాల్గవభాగము—ఉత్సవసాంప్రదాయకీర్తనలు.

హెచ్చరిక

౧. యదుకులకాంభోజి—ఝంప

పల్లవి

హెచ్చరికగారార హే రామచంద్ర-
హెచ్చరికగారార హే సుగుణసాంద్ర ॥ హె ॥

అనుపల్లవి

పచ్చవిల్తుని గన్న పాలిత సురేంద్ర ॥ హె ॥

చరణములు

కనకమయమౌమకుట కాంతి మెరయగను-
ఘనమైనకుండలయుగములు కదలగను-
ఘనమైన నూపుర యుగంబు ఘల్లనను-సనకాదులెల్లకని సంతసిల్లగను ॥
ఆణిముత్యాల సరులల్లలాడగను-వాణిపతీంద్రు లిరువరుస పొగడగను-
మాణిక్య సోపానమందు మెల్లగను-
వీణేపల్కుడు వినుచు వేడ్క చల్లగను ॥ హె ॥
నిను జూడవచ్చు భగిని కరంబు చిలుక-
మనసు రంజిల్ల నీమహిమలను బలుక-
మినువాసులెల్ల విరులను చాలజిలుక-
ఘనత్యాగరాజు కనుగొన ముద్దుగులుక ॥ హె ॥

గౌరీకల్యాణము

౨. శంకరాభరణ—ఖండలఘువు

ప ల్ల వి

సీత కల్యాణ వైభోగమే రామ కల్యాణ వైభోగమే ॥ సీ ॥

అ ను ప ల్ల వి

పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర-
రవిసోమ వరనేత్ర రమణీయ్య గాత్ర ॥ సీ ॥

చ ర ణ ము లు

భక్త జన పరిపాల భరిత శరజాల-భుక్తి ముక్తిద లీల భూదేవ పాల॥సీ॥
పామరాసురభీమ పరిపూర్ణ కామ-శ్యామ జగదభి రామ సాకేత ధామ॥
సర్వలోకాధార సమరైక ధీర-గర్వమానస దూర కనకాగ ధీర ॥ సీ॥
నిగమాగమ విహార నిరుపమ శరీర-నగధరాఘవిదార నతలోకాధార॥
పరమేశనుత గీత భవజలధి పోత-తరణికుల సంజాత త్యాగరాజనుత॥సీ॥

నలుగు పాటలు

3. మధ్యమావతి—ఆది

ప ల్ల వి

నగుమోము గలవాని నా మనోహరుని-
జగమేలు శూరుని జానకీ వరుని ॥ న ॥

చ ర ణ ము లు

దేవాది దేవుని దివ్య సుందరుని-శ్రీవాసుదేవుని సీతారాఘవుని న ॥
సుజ్ఞానాదిని సోమ సూర్య లోచనుని-
అజ్ఞాన తమమును అణచుభాస్కరుని ॥ న ॥
నిర్మలాకారుని నిఖిలాఘహారుని-ధర్మాది మోక్షంబు దయచేయు ఘనుని॥
బోధతో పలుమారు పూజించి నేనా-రాధింతు శ్రీత్యాగరాజసన్నుతుని॥

౪. శంకరాభరణ—ఆది

ప ల్ల వి

నాపాలి శ్రీరామ భూపాలకస్తోమ-కాపాడసమయము నీపాదములీరా॥

చ ర ణ ము లు

భళిభళి భక్తుల పూజాఫలము నీవనుకొంటి-
నళినలోచన నీకు నలుగుబెట్టేరా ॥ నా ॥
కోటిమన్మథులైన సాటిగానీసొగసు-నాటియున్నది మదిని మేటి శ్రీరామ॥
తొలిపూజా ఫలమేమో కలిగె నీపదసేవ-
నలువకైనను నిన్ను తెలియగ తరమా ॥ నా ॥
పతితపావన నీవు పాలించకుంటేను-
గతిమాకెవ్వరు మమ్ము గ్రక్కున బ్రోవు ॥ నా ॥
నిరుపేద కబ్బిన నిధిరీతి దొరికితివి-వర త్యాగరాజుని వరద మ్రొక్కెరా ॥

నలుగు మంగళం.

౫. నాథనామక్రియ—ఆది

ప ల్ల వి

జయమంగళం నిత్య శుభమంగళం ॥ జ ॥

అ ను ప ల్ల వి

మంగళ మవనిసుతా నాథునికి మంగళ మరవిందాక్షునికి-
మంగళ మద్భుత చారిత్రునికి మంగళ మాదిదేవునికి ॥ జ ॥

చ ర ణ ము లు

సుందర వదనునికి సుదేహునికి-బృందారక గుణవంద్యునికి-
మందర ధరునికి మన-మాధవునికి శుభఫలదునికి ॥ జ ॥
ఇనకులమున వెలసిన రామునికి-జనక వచన పరిపాలునికి-
మనసిజకోటి లావణ్యునికి-కనక సింహాసన నిలయునికి ॥ జ ॥
మందానిల భోజశయనునికి-మందాకినీ వరజనకునికి-
మందజనక శతసంకాశునికి-మందార రూపునికి హరికి ॥ జ ॥
ఇంద్రాద్యష్ట దిగీశ నుతునికి-చంద్రాదిత్య సునయనునికి గ
జేంద్రుని సంరక్షించిన రామ-చంద్రునికి జగద్రూపునికి ॥ జ ॥
రాజశేఖర ప్రియునికి మౌని-రాజరాజ పూజితునికి త్యాగ-
రాజ వినుతునికి వరగజ-రాజాది భక్తవరదునికి ॥ జ ॥

హారతి శోభనములు

౧. సురటి—ఆది

పల్లవి

పతికీ హారతీ రే సీతా ॥ ప ॥

అనుపల్లవి

అతి మృదుతర సత్యభాషణునికి-అఖిలాండ నాథునికి సీతా ॥ ప ॥

చరణములు

బంగరురంగు భుజంగునిపైని చె-లంగుచును మరకతాంగుఁడు మెరుపు తె-
రంగున మెరయు తనాంగనతో పలు-కంగ జూచి యుప్పొంగుచు సీతా ॥
అక్కరతో నిరు ప్రక్కల నిలిచి త-ళుక్కని మెరయగ చక్కని మోమున-
చుక్కల రాయని మక్కువతో సరి-ముక్కర కదలగ గ్రక్కున సీతా ॥ ప ॥
రాజ విభాకర రాజ ధరామర-రాజ శుకాజ విరాజులు చూడగ-
రాజమానమగు గాజులు ఘల్లన-రాజిత త్యాగరాజ నుతునికి శ్రీ ॥ ప ॥

౨. ఆరభి—ఆది

పల్లవి

పతికీ మంగళహారతీ రే-భామలార నేడు సాకేత ॥ ప ॥

అనుపల్లవి

మతికి సొంపుకలుగ జేయు సద్గుణ-తతికి మానవతికి శ్రీసీతా॥ ప ॥

చరణము

కామాది రిపువిదారికి హారికి-సామాది నిగమ చారికి సూర్య-
సోమాక్షునికి త్యాగరాజ-ప్రేమావతారునికి కోసల ॥ ప ॥

౩. పంతువరాళి—త్రిపుట

పల్లవి

శోభానే ॥ శో ॥

అనుపల్లవి

వదన ద్యుతిజిత సోమ-వసుధ మానస కామ-
మదమానవగణభీమ-మాం పాహి శ్రీరామ ॥ శో ॥

చ ర ణ ము లు

జనకసుతా హృద్రమణ-జమదగ్నిజ మదహరణ-
ప్రణుతాఘానల వరుణ-పాహి మాం మునిశరణ ॥ శ్రీ ॥
విగళిత మోహ పాశ-విధు కోటి సంకాశ-
భగవన్ సకలాధీశ-పాహి పాప వినాశ ॥ శ్రీ ॥
వర త్యాగరాజనుత-వారిజ సంభవ తాత-
పరమ కల్యాణ యుత-పాహి మాం శుభ చరిత ॥ శ్రీ ॥

పవ్వళింపులు

౯. ఆహిరి—త్రిశ్రలఘువు.

ప ల్ల వి

పూల పాన్పుమీద బాగ-పూర్ణ పవ్వళించు ॥ పూ ॥

అ ను ప ల్ల వి

నీలఘనశ్యామ హరే-నిరుపమ రామయ్య మల్లె ॥ పూ ॥

చ ర ణ ము లు

మధుశర్కర యానుపాలు మరియారగించి-
విధుముఖ కమ్మని విడెము వేశి నను కటాక్షించి ॥ పూ ॥
పరిమళ గంధంబు మేన బాగుగాను బూసి-
మెరయగ సుమహారములను మెడనిండను వేసి ॥ పూ ॥
ఆగమోక్త మయిన శయ్య నంగీకరించి-
త్యాగరాజ కృతములెల్ల తథ్యమని సంతోషించి ॥ పూ ॥

౧౦. రీతిగౌళ—ఆది

ప ల్ల వి

బడలిక దీర పవ్వళించవే ॥ బ ॥

అ ను ప ల్ల వి

సడలని దురితమున తెగకోసి-సార్వభౌమ సాకేతరామ॥ బ ॥
పంకజాసనుని పరితాపము కని-పంకజాప్తకుల పతివై వెలసి-
పంకజాక్షితో వనమున కేగి-జింకను వధియించిన-
మంకురావణుని మదమునణచి ని-శ్శంకుడగు విభీషణునికి బంగారు-
లంకనొసగి సురుల బ్రోచిన నిష్క-ళంక త్యాగరాజనుత రామ ॥ బ ॥

ఊచేలాలి పాటలు

౧౧. హరికాంభోజి—ఆది

పల్లవి

లాలి లాలియని వూచేరా వన-మాలి మాలిమితో జూచేరా॥ లా॥

చరణములు

దేవదేవయని పిలచేరా మహాను-భావ భావమున దలచేరా॥ లా॥
రామరామయని బలికేరా ని-ష్కామ కామరిపునుత రారా॥ లా॥
కోరికోరి నిను కొలిచేరా మాయా-దారి ధారి సద్భజనేరా॥ లా॥
రాజరాజయని పొగడేరా త్యాగ-రాజ రాజయని మ్రొక్కేరా॥ లా॥

౧౨. నీలాంబరి—ఝంప

పల్లవి

ఉయ్యాల లూగవయ్య॥ ఉ॥

అనుపల్లవి

సయ్యాట పాటలను సత్యాసార్వభౌమ॥ ఉ॥

చరణములు

కమలజాద్యఖిల సురులు నిను గొల్వ-విమలులైన మునీంద్రులు ధ్యానింప-
కమనీయ భాగవతులు గుణ కీర్తనములు నాలాపంబులు సేయగ॥ ఉ॥
నారదాదులు మెరయుచు నుతిజెందు-సారములు బాగవినుచు నినునమ్ము-
వారల సదా బ్రోచుచు వేద-సార సభలను జూచుచు శ్రీరామ॥ ఉ॥
నవమోహనాంగులైన సురసతులు-వివరముగ బాడగ నా భాగ్యమా-
నవరత్న మంటపమున త్యాగరా-జ వినుతాకృతి బూనిన శ్రీరామ॥ ఉ॥

౧౩. నీలాంబరి—రూపక

పల్లవి

లాలి యూగవే మా-పాలి దైవమా॥ లా॥

అనుపల్లవి

లాలి యూగవే సును-గాలి తిండి పాన్పుపైని॥ లా॥

చరణము

పమ్మిన వేడుకమీర తమ్ములతోను-కమ్మని విడ మొసగెనాజనకాత్మజతోను-
బొమ్మదేవరతండ్రి భూమీశులతోడను-
సమ్మతమున త్యాగరాజు సన్నుతి జేయగ॥ లా॥

౧౪. శంకరాభరణ—ఆది

పల్లవి

రామ శ్రీరామ లాలి ॥ రా ॥

అనుపల్లవి

ఊగుచు ఘనశ్యామ నను బ్రోవు లాలి ॥ రా ॥

చరణములు

గాచి సేవింతు లాలి శేషతల్పమున-నూచి పాడుదు లాలి-
ఏకాంతమున దాచిపూజింతులాలి
ఏవేళ నిన్ను జూచుచుప్పొంగుదు లాలి ఓవనమాలి ॥ రా ॥
చాలా పాలింతు లాలి మీగడ వెన్న-పాలు దాగింతు లాలి-
వరమైన విద్యల నొసగుదు లాలి-శయ్యపై మల్లెపూలు-
బరతు లాలి ఓవనమాలి ॥ రా ॥
వేదవేద్యమా లాలి కన్నుల జూడ-వే దయానిధి లాలి-
నాకురమున పాదనుంచు లాలి-
శ్రీత్యాగరాజ మోదరూపమా లాలి ఓవనమాలి ॥ రా ॥

౧౫. ఆనందభైరవి—ఝంప

పల్లవి

క్షీరసాగర విహార అపరిమిత-ఘోరపాతక విదార-
క్రూరజనగణ విదూర నిగమ సం-చార సుందర శరీర ॥ క్షీ ॥

చరణములు

శతమఖాహిత విభంగ శ్రీరామ-శమనరిపు సన్నుతాంగ-
శ్రితమాన సాంతరంగ జనకజా-శృంగార జలజభృంగ ॥ క్షీ ॥
రాజాధి రాజవేష శ్రీరామ-రమణీయ్యకర సుభూష-
రాజనుత లలితభాష శ్రీత్యాగ-రాజాది భక్తపోష ॥ క్షీ ॥

లాలి పాటలు

౧౬. గోపికావసంత రాగము

పల్లవి

శ్రీరామ రామరామ-శ్రీమాన సాబ్ధిసోమ-
నారాయణాకామ-నళినాక్ష పవ్వళించు ॥ శ్రీ ॥

చరణములు

జనకరాజింట బుట్టి-జానకి చెట్ట బట్టి-
కనకయా సురటిబట్టి-గాచినది పవ్వళించు ॥ శ్రీ ॥
వర్ణింప తరము గాని-స్వర్ణంపు మేను సీత-
పూర్ణమా భక్తితోను-పూజించు పవ్వళించు ॥ శ్రీ ॥
ఆశుగాశన సుశయన-అంభోజ పత్రనయన-
ఆశతో త్యాగరాజు-అర్చించు పవ్వళించు ॥ శ్రీ ॥

౧౭. శహాన—చాపు

పల్లవి

రామరాను రామలాలి శ్రీరామ-గామరామ లావణ్యశాలి॥ రా ॥

అనుపల్లవి

దొరక రాని నిధి రారా దొరకు-దొరవు నీవు తోటలో రారా॥రా॥

చరణములు

వరమైనట్టి నాపట్టి రారా వర-సురులకు అరుదైన సుందర రారా॥రా॥
తొలి జేసిన నోముఫలమా రామ-ఇలను వెలయు మా ఇనకుల ధనమా॥
కల కలమని రావు చెంత ఆ-కలి కొంటివో లేక కరుణాస్వాంత ॥ రా ॥
మదగజ గమన నా స్వామి ఓ-సదయుడ నీలోని జాలి దెల్పేమి॥ రా ॥
సరి బాలు లాడరమ్మనిరి ఆడి-వరద నీవు రావద్దు పొమ్మనిరి ॥ రా ॥
ఎవరు నిన్ను యేమనిరి రా-ఘువ నీయెడ తప్పుకని రావద్దనిరి ॥ రా ॥
కనులు మూసి యాడినారె కర-మున కణగని నేత్రమని ఖసరేరే॥ రా॥
కలువ రేకులను బోలు కనులు-కలగనేల కన్ను కన్న దయాళో॥ రా ॥
తేట కన్నులను మూసేరు నా-తోటి వారులెల్లతో వద్దనేరు ॥ రా ॥
నుదుటను శ్రమజాలనేల ఆ-కథ యేమి దెలుపవె కరుణాలవాల ॥ రా ॥
చింతచే దాగుదు వేరే మేని-కాంతిచే తగిలితె కర్మమనేరే ॥ రా ॥
ముత్యాల సరుల చిక్కేమి ఓ-సత్యసంధ పాదసరుల నొక్కేమి ॥ రా ॥
ముదమున నేపట్టువేళ నా-పదమున వ్రాలేరు పలుమారు రేవేళ ॥ రా ॥
నిన్నేమని బిల్చుకొనిరి రామ-మన్ననతో యేమని మొంచుకొనిరి॥ రా॥
బాగ సాక్షికమ్మనిరి వర-త్యాగరాజనుత దైవమా యనిరి ॥ రా ॥

౧౮. కేదారగౌళ—ఝంప

పల్లవి

లాలి లాలయ్య లాలి ॥ లా ॥

అనుపల్లవి

లాలి గుణశాలి వనమాలి సుహృదయన-
లాలి మృదుతర హంసతూలికా శయన ॥ లా ॥

చరణములు

ఇనవంశమందు జనియించిన ఘనాభ-కనకమయచేల దినకరకోటిభా-
వనజనయన శూరవరదాబ్జనాభ-సనకాదినుత సకల సద్భక్త సులభ।
కరకలిత శరచాప ఖరశిరోహరణ-
అరుణాబ్జ నిభచరణ అసుర మదహరణ-
పురవైరి వినుత సంపూర్ణ శశివదన-కరుణార సాశుగత కామముని శరణ॥
పుడమి వరద నాదు పూజ గైకొనుమా-
కమనమ్ము వారింట కలుగు శ్రీకరమా-
కడకంటి చూపు నీకది చాల ఘనమా-
ఎడబాయ జాల నన్నేలు కులధనమా ॥ లా ॥
కోటిసూర్య ప్రభల గేరు మంటపము-
చాటుగా నలంకరించినది నెలకొనుము-
సాటి దొరకని సాధుజనవంద్య విడము-
మాటిమాటికి యొసగి మరవక గొలుతుము ॥ లా ॥
అందు మధ్యంబునను అపరంజిగోను-సుందరంబైన మంచము వేశినాను-
అందుపై జాజులను అమరపరిచినాను-అందమా నీపాద యుగము బట్టేను॥
అసమాన శూర ముత్యాలవళులు మెరయ-
అసమానగిరి మధ్య కుసుమములు గురియ-
బిసరుహ భవాది సురబృందకోట్లరయ-
అసరైన బిరుదులిడి యూచెదను సదయ ॥ లా ॥
భాగవత సేవలో బడలియున్నావు-
రాగవిరహిత నను మరవను బోయ్యేవు-
బాగైన జనకజా భాగ్యమా నీవు-త్యాగరాజుని నిండు దయచేసి బ్రోవు॥

జో జో

౧౯. రీతిగౌళ—ఆది

పల్లవి

జోజో జోరామ ఆనందఘన ॥ జో ॥

అనుపల్లవి

జోజో దశరథ బాల-జోజో భూజా లోల ॥ జో ॥

చరణములు

జోజో రఘుకుల తిలక రామ-జోజో కుటిలతరాళక రామ ॥ జో ॥
జోజో నిర్గుణరూప రామ-జోజో సుగుణకలాప రామ ॥ జో ॥
జోజో రవిశశి నయన రామ-జోజో ఫణివర శయన రామ ॥ జో ॥
జోజో మృదుతర భాష రామ-జోజో మంజుళ వేష రామ ॥ జో ॥
జోజో త్యాగరాజార్చిత-జోజో భక్తసమాజ రామ ॥ జో ॥

మేలుకొలుపులు

౨౦. బౌళి—ఝంప

పల్లవి

మేలుకోవయ్య మమ్మేలుకో రామ ॥ మే ॥

అనుపల్లవి

మేలైన సీతాసమేత నా భాగ్యమా ॥ మే ॥

చరణములు

నారదాదులు నిన్ను కోరి నీమహిమ ల-
వ్వారిగా బాడుచున్నా రిపుడు తెల్ల-
వారగా వచ్చినది శ్రీరామ నవనీత-క్షీరములు బాగుగ నారగింపను నీవు ॥
ఫణిశయన యనిమిషరమణులూడిగము సేయ-
అణుకువగ నిండారు ప్రణుతి జేసేరు-
మణిమయాభరణులౌ యణిమాదు లిడు-
దీపములు తెలుపాయను తరణివంశ వరతిలక ॥ మే ॥
రాజరాజేశ్వర భరాజముఖ సాకేత-రాజ సద్గుణ త్యాగరాజ నుతచరణ-
రాజన్య విబుధగణ రాజాదులెల్ల నిను-
పూజింప గాచినారీజగము పాలింప ॥ మే ॥

౨౧. సౌరాష్ట్ర—రూపక

పల్లవి

మేలుకో దయానిధే-మేలుకో దాశరథే ॥ మే ॥

అనుపల్లవి

మేలుకో దయానిధె మిత్రోదయమౌ వేళ ॥ మే ॥

చరణములు

వెన్న పాలు బంగారు-గిన్నెలోనే నుంచినాను-
తిన్న గారగించి తేట-కన్నులతో నన్ను బ్రోవ ॥ మే ॥
నారదాది మునులు సురులు-వారిజభవు డిందు-
కళాధరులు నీ సన్నిధిలో-కోరి కొలువగాచినారు ॥ మే ॥
రాజరాజాగి ది గ్రాజులెల్ల వచ్చినారు-
రాజనీతి తెలియ త్యాగ-రాజవినుత నన్ను బ్రోవ ॥ మే ॥

మంగళములు

౨౨. ధన్యాసి—ఆది.

పల్లవి

జానకీ నాయక నీకు జయమంగళం నృప-
సూన సుందరమునకు శుభమంగళం హారే ॥ జా ॥

చరణములు

ఫాలమునకునీదుక-పోలమునకు మంగళం-
నీలవర్ణ నీపలు వ-జ్రాలమునకు మంగళం ॥ జా ॥
యౌవనమునకు చిరు-నవ్వునకు మంగళం-
దువ్విన యలకలమీాది-పువ్వులకు మంగళం ॥ జా ॥
మాటలకు రత్నాలకి-రీటమునకు మంగళం-
నాటకసూత్రధారనీ-తేటకండ్లకుమంగళం ॥ జా ॥
బాణమునకు కుసుమ-బాణజనక మంగళం-
జాణతనమునకు లోక త్రాణమునకు మంగళం ॥ జా ॥
ఉంగరమునకు నీ దష్టాంగమునకు మంగళం-
పొంగుచు పదముల నుండె గంగకును మంగళం ॥ జా ॥

నీగుణజాలమునకు-నిత్యశుభ మంగళం-
నాగశయన పాలిత-త్యాగరాజ మంగళం ॥ జా ॥

23. కేదారగౌళ—ఆది

పల్లవి

మా రామచంద్రునికి జయమంగళం ॥ మా ॥

అనుపల్లవి

ఘోరభవ వరనిధి తారకునికి మంగళం ॥ మా ॥

చరణములు

మారుని గన్న రాజ కు-మారునికి మంగళం-
మారులేని హరికి ము-మ్మారు జయమంగళం ॥ మా ॥
బాహులేయాప్తునికి సు-బాహు వైరికి మంగళం-
బాహుజా శూరుని రాజా రు-బాహునికి మంగళం ॥ మా ॥
బృందావన స్థిరవాసి-బృందావనునికి మంగళం-
బృందాలోలునికి పాలిత-బృందారకునికి మంగళం ॥ మా ॥
రాజవేషునికి రాజ-రాజార్చితునికి మంగళం-
రాజధరుడగు త్యాగ-రాజ నుతునికి మంగళం ॥ మా ॥

నాల్గవభాగము—ఉత్సవసాంప్రదాయ కీర్తనలు

సమాప్తము.

శ్రీగురుభ్యోనమః

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ త్యాగరాజస్వామి ప్రబంధములు

అయిదవభాగము—ప్రహ్లాద భక్తవిజయము

ప్రథమాంకము

క॥ శ్రీజానకీమనోహర-రాజీవభవాదివంద్య రఘుకులతిలకా।
రాజీవనయనమునిజన-పూజితపద రామచంద్రపుణ్యచరిత్రా॥
క॥ ధ్యానించెదమదివిష్వ-క్సేనుని శ్రీవిష్ణుచరణసేవానిరతున్।
నానావిఘ్ననివారణు-సేనాధిపున ప్రమేయు శ్రితజనపోషున్॥
క॥ వాణీనినువేడెదనుబు-రాణీనారసన యందురంజిల్లవె క।
ల్యాణీ వీణాపుస్తక-పాణీ మాధుర్యవాణి పద్మజురాణీ॥
క॥ నారాయణపుణ్యకథా-సారముగ్రోలుచును సర్వసమతబరగుశ్రీ।
నారదగురుపదయుగములు-సారెకుమదిలోననుంచి సన్నుతిసేతున్॥
క॥ తులసీకాననమందున-విలసితముగ హరినిజూచి విస్మయయుతుడై।
పులకీకృతతనుడగునా-తులసీదాసవరుసన్నుతులు సేతుమదిన్॥
క॥ దురితవ్రాతములెల్లను-బరిమార్చెడిహరిగుణముల బాడుచునెపుడున్।
బరవశుడై వెలయుపురం-దరదాసునిమహిమములనుదల చెదమదిలోన్॥
క॥ కలియుగమున వరభద్రా-చలమున నెలకొన్న రామచంద్రునిపదభ।
క్తుల కెల్లవరుడనందగి-వెలసిన శ్రీరామదాసువినుతింతుమదిన్॥

వ॥ ఇష్టదేవతాభివందనంబును సద్గురు ధ్యానంబును సల్పి పూర్వభక్తవ్రాతంబును గొనియాడి మరియు బాండురంగ నామదేవ జ్ఞానదేవ సహదేవ జయదేవ తుకారామ శ్రీనారాయణతీర్థాది భగవద్దాసులనెల్లం బ్రణమిల్లి నాయొనర్పం బూనిన ప్రహ్లాదభక్త విజయంబను

ప్రబంధంబునకు కృతినాయకుండగు శ్రీరామచంద్రుని సంబోధనవాక్యం
బునం జేరి విన్నవించునదె ట్లనిన॥

క॥ శ్రీకల్యాణపరంపర-సాకేతపురాధివాస సామజవరదా।
నీ కారుణ్యముచే నే-నీకావ్య మొనర్చినాఁడ నింపుగ వినుమా॥

క॥ శ్రీమత్పంచనదంబను-భూమినివిలసిల్లునట్టి పురవరమున శ్రీ।
రామస్వరూపుఁడనఁదగు-రామబ్రహ్మార్యసుతుఁడ రాగరహితుఁడన్॥

గీ॥ ఆగమాంతవిహారుఁడై యలరునీకు।
రాగతాళాదియుతగాన రసముచేత।
బాగుమీరంగ సంతోషపరుచునట్టి।
త్యాగరాజను పేరిట దనరినాఁడ॥

ద్వి॥ శ్రీచేతవిలసిల్లు-శ్రీరామచంద్ర। వాచాలకునిగని-వరమిచ్చుతండ్రి॥
నాటకంబొకటినే-నయముగానీకు। నాటగావినుపింతు-హాటకాభరణ॥
ఆనాటకంబున-నమరుమర్మముల। శ్రీనాథపలికెద-శ్రితులమ్రొక్కి॥
జ్ఞానవైరాగ్యవి-జ్ఞానసద్భక్తి। దీనిభావము లెల్ల-దివ్యమై వెలుగు॥
కనకకశిపుఁడుమున్ను-గనుచలంబునను। దనయుని సకల బాధల
బెట్టి మరియు॥
నాగపాశంబును-నడుముననగట్టి। సాగరంబున వేయ-సెలవిచ్చు మొదలు॥
ప్రహ్లాదయోగికి-ప్రబలవారిధికి। నాహ్లాదమగువాద-మందు రాజిల్లు॥
ఘనుఁడైననారదా-గమనంబు చేత। జనియింపబడీజాలి-జెందిమూర్ఛిల్ల॥
నామీఁదమాధవుం-డావిర్భవించి। సామర్థ్యముల నేచి-సలలితుండగుచు॥
మున్మూఁరు నెదురుగా-ముదముతో నిల్చి।
సొమ్మసిల్లిన వేడ్క-సొంపుగా నుండు॥
రాగతాళమృదంగ-రవళిచేమిగుల। నాగరికంబభి-నయము చే జెలగు॥
భక్తాగ్రగణ్యుఁడై-పరగుప్రహ్లాద। భక్తవిజయ-బన-బాగైనకృతిని॥
అనిశంబునిదిపుష్ప-హారంబుగాను।
గనివారధరియించు-ధరసుతారమణ॥
సగుణనిర్గుణముల-సమముగా నెంచు।
సుగుణరామబ్రహ్మ-సుతుఁడైనత్యాగ॥

రాజుపల్కినకథా-రసమెవ్వరైన । రాజిల్ల జేసిన-రమ్యమై వినిన ॥
గోరిన జదివిన-గొనియాడుకొన్న।వారికి ఫలముల-వ్వారిగానొసగి ॥
తప్పులొప్పులునున్న-దాలిమి జేసి ।
యెప్పుడు దయచేత-నేలుకోవయ్య ॥

వ॥ ఈ ప్రహ్లాదభక్తవిజయమను నాటకారంభమున సకల విఘ్న నివారణుడగు విఘ్నేశ్వరుండు వేంచేయు విధంబెట్లులనిన ॥

ద్వి॥ కరిరాజవదనుండు-కర్పూరనిభుడు ।
గిరిసుతాసుతుడు సం-గీతలోలుండు ॥
అంబుజసంభవా-ద్యమరులుగొలువ ।
జంబూఫలంబులు-చవిజూచుకొంచు ॥
దర్మాదిఫలముల-దయసేతుననుచు ।
నిర్మలహృదయుడై-నిర్వికారుండు ॥
సొక్కి-చుసొలుచు-సొగసుగా వెడలె ।
మ్రొక్కి-సేవింతాము-ముదమునరారే ॥

శ్రీగణేశులు రావడము.

* సౌరాష్ట్ర రాగము—ఆది తాళము

పల్లవి

శ్రీగణపతిని సేవింపరే-శ్రితమానవులారా ॥ శ్రీ ॥

అనుపల్లవి

వాగాధిపాది సుపూజలచేకొని-బాగ నటింపుచును వెడలిన ॥ శ్రీ ॥

చరణము

పనస నారికేళాది జంబూ-ఫలము లారగించి-
ఘనతరంబుగను మహిపై పదములు-ఘల్లుఘల్లన నుంచి-
అనయము హరిచరణయుగములను హృద-యాంబుజమున నుంచి-
వినయముననను త్యాగరాజవినుతుడు-
వివిధగతులధిత్తళంగుతకథోమని వెడలిన ॥ శ్రీ ॥

వ॥ ఇట్టి యాహ్లాదమగు ప్రహ్లాదభక్తవిజయమను నాటకోపక్రమ సమయమునందు దౌవారికుడు వచ్చే దెట్టులనిన ॥

క॥ గడగడను నడలతోడను-వడివడిగా నడుగులిడుచు వసుమతిలోతా।
నెడ లేక హరినిబొగడుచు-నడుగడుగుకు సభనుజూచియడుగను వెడలెన్॥

ద్వారికుడు రావడము

౧. కల్యాణి—ఆది

పల్లవి

వాసుదేవయని వెడలిన యీ ద్వా-వారికుని గనరే॥ వా॥

అనుపల్లవి

వాసవాది సురపూజితుడై-వారిజనయనుని మదిని దలచుచును॥ వా॥

చరణములు

నీరుకావి దోవతులను గట్టి-నిటలమునను శ్రీచూర్ణము బెట్టి-
సారివెడలి యీ సభలో జుట్టి-సారెకు బంగరు కోలను బట్టి॥ వా॥
మాటిమాటికిని మీసము దువ్వి-మన్మథరూపుడు తానని క్రొవ్వి-
దాటిదాటి పడుచును తా నివ్వి-ధంబున బలుకుచు పకపక నవ్వి॥ వా॥
బాగుమీర నటనము సేయుచును-పతితపావనుని తా వేడుచును-
రాగతాళ గతులను బాడుచును-త్యాగరాజ సన్నుతుని బొగడుచును॥

వ॥ ఇవ్విధంబున ద్వారికుండువచ్చి యీ నాటకమొనరించి సూత్రధారునింగని ఈసభయేమి ఈ దివిటీల ప్రభలేమి ఈమృదంగాది వాద్యఘోషములేమి ఈసొగసైన వేషములేమి ఈనాటకంబునకు పేరేమి దీని ఫలమేమి ఈనాటకంబాడుమని ఎవరానతిచ్చిరో యావివరంబు నెరింగింపుమనగా ఆ సూత్రధారి యెరిగించు మార్గం బెట్టులనిన॥

ద్వి॥యతులకుసురలకు-నెల్లవారలకు। సతులకుసుతులకు-సద్భక్తులకును॥
నటులకువిటులకు-నాల్గుజాతులకు। జటులకఠోరులై-చెలగుదైత్యులకు॥
విన్నానుగన్నాను-వివరంబుగాను। పన్నుగాజనులెల్ల-పఠియించినాను॥
ఇహపరంబులుగలిగి - యిలనువర్ధిల్ల।
మహికివేల్పులువచ్చి - మరిబ్రోచునట్లు॥
ఎంధులేనాపద-లెంతవచ్చినను। బంధించియబ్ధిలో-బడవైచినాను॥
మందుకైననువాని-మదివెతలేక। యందరుకీర్తించి-యాడుకొనునట్లు॥
త్యాగరాజునిచే గృ-తంబుగా వెలసి। బాగుగుప్రహ్లాద-భక్తవిజయంబు॥

నాటకంబుగ సభా-నాయకుల్ మమ్ము। నాటగావింపరే-యనియానతియ్య
చైత్రోత్సవంబున-జెలగుచు మేము। చిత్రంబుగా సేవ-సేయగోరెదము॥

వ॥ ఇవ్విధంబున బలికి సూత్రధారుండు దౌవారికునిజూచి నీవెచ్చటివాడ విచ్చోటవచ్చిన విధంబేమి యెరిగింపుమనగా దౌవారికుండు యెరిగింప జేయు మార్గంబెట్టులనిన ॥

ద్వి॥ ఈడు లేనటువంటి - ఈపురంబునను।
వైడూర్యమణులెల్ల-వసుధపై బరచి ॥
పందిళ్లుకీంఖాబు-పట్టుతో వేసి । మందీల మేల్కట్టు-మరి బాగగట్టి ॥
పనసరంభాద్రాక్ష-ఫలగుచ్ఛమమర । గనకంబుచే నలం-కారముల్ జేసి॥
వరమైన సాంబ్రాణి-వత్తులనిలిపి । సురవారసతులని-క్షోణిరప్పించి ॥
ఘననాట్యములనెల్ల-గావింపుమనుచు ।
ఘనుడావగేశుడా-జ్ఞాపించినాడు ॥
నెరయసింగారముల్ - నేనటుచేసి । యెరిగింపబోయెను-నిలవిభుకడకు ॥

వ॥ అని పలుకు దౌవారికుం గనుంగొని యిట్లు పురాలంకారంబు సేయుటకు గారణంబే మనగా దౌవారికుం డెరిగింప జేయు మార్గంబెట్టులనిన ॥

కథా ప్రా రం భ ము

సీ॥ దనుజేశ్వరునిమాట-తప్పక కింకరుల్ । శేషపాశంబుచే-జేర్చిగట్టి ।
యబ్ధిలోబడవైచి-యచలముల్ పైవేయ ।
నంబుధిప్రహ్లాదు-డని యెరింగి ।
సాధుసంగతి జేయ-సమయంబనుచు సంత ।
సంబున గంగాది-సతులతోను ।
నవరత్నమణిభూష-ణములచే వెలసిల్లు ।
యసురపుత్రుని నెత్తియాదరించి ॥
కనుల బాష్పంబు లొలుకంగ గౌగిలించి ।
లసితమౌనట్టి నగరంబలంకరించు ।
మనుచు సెలవిచ్చెదన ముఖ్యమంత్రులకును ।
సభకు వేంచేయు నివేళ సాగరుండు ॥

వ॥ ఇవ్విధంబున సముద్రమహారాజు ప్రహ్లాదస్వామి కొరకు ఘనమగు శృంగారములు సేయుటకు గారణంబే మనగా దావారికుండు పలుకుట నెట్టులనిన ॥

ద్వి॥ హరియుప్రహ్లాదుండు-నమృతంబులోలుక ।
సరిసరివాదముల్-సలుపబోయెదరు ॥
కనన బ్బెగానేడు-కనులపండువుగ । ననుచువారిధిరాజు-యానందమంది ॥
మెరుపు కోట్లనుగేరు-మేనునుదాల్చి ।
కరుకు బంగరువల్వ-కటియందు గట్టి ॥
ఆణిముత్యంబుల-హారముల్ మెరయ ।
మాణిక్యమయమగు-మకుటంబుగదల ॥
ప్రకటమారథముపై-ప్రహ్లాదునుంచి ।
సకలవాద్యములెల్ల-సన్నిధిమ్రోయ ॥
శృంగారములచేత-శోభించుసభకు । బంగారజలరాజు-భోరున వెడలె ॥

౨. యమునాకల్యాణి—రూపక

పల్లవి

సాగరుండు వెడలెనిదో-సారెకు గనరారే ॥ సా ॥

అనుపల్లవి

బాగుగ ప్రహ్లాదుని వర-యోగిని కౌగిట జేర్చ ॥ సా ॥

చరణములు

మందరధరు డానంద-కందుడు తనహృద యార-
విందంబున నెలకొన్న-సౌందర్యములను దలచుచు ॥ సా ॥
వారణములపై భేరీ-వాద్యంబులు మ్రోయగ సుర-
వారస్త్రీల నాట్యపు-వరుసల జూచుచు వేడ్కగ ॥ సా ॥
రాజిల్లిని శ్రీత్యాగ-రాజ సఖుని మనసార-
పూజించుచునుండు దనుజ-రాజ కుమార సహితుడై ॥ సా ॥

వ॥ అంతట సముద్రమహారాజు నాగపాశబద్ధుడై యున్న ప్రహ్లాదుని, నవరత్నఖచిత కనకసింహాసనముపై నునిచి నిజభక్తిసంభాషణ మందు నాసగలవాడై యట్టి నాగపాశ విమోచనము సేయుకొరకు నంజలింపుచు గరుగ ప్రార్థనచేయు టెట్టులనిన ॥

క॥ ఖగరాజ నీకు మ్రొక్కెద-గగనంబుననుండి వెడలి గ్రక్కున నుబలో।
రగబాధ లెల్ల దీర్పుము-వగ తెలియని బాలుడయ్య వరగుణ సాంద్రా॥

3. హుసేని—ఆది

పల్లవి

వినతాసుత రారా నా-వినుతి గైకొనరా ॥ వి ॥

అనుపల్లవి

ఘన నాగ పాశంబుల-ఖండించ రారా ॥ వి ॥

చరణములు

అమరేశుని గెలిచి నీ-వమృతము దెచ్చి-
విమల కీర్తివహించి-వెలసిల్లిన వీరా ॥ వి ॥
హరికి వాహనమౌమాయయ్య వేగ రారానీ-
సరిసూరాభక్తుని బ్రోవ సమయమిది రారా ॥ వి ॥
త్యాగరాజనుతుని-దాసుడౌ ధీరా-నాగాశన నిన్ను వి-నాగ లెవ్వరురా॥

వ॥ ఇవ్విధంబగు యార్ష్ణ వునిస్తోత్రములచే సువర్ణుడు సంతోషా క్రాంతుడై సువర్ణ పక్షములు మెరయ సముద్రమహారాజువద్దికి వచ్చెడు మార్గం బెట్టులనిన ॥

ద్వి॥ కనకాద్రిధరలోన-కదలినయట్లు।ఘన మైన మేనుతో-గరుడగ దేవుండు॥
నిజభక్తతాపంబు-నిర్వహింపకను।భుజబలంబుల చేత-భువి కేగు వేళ ॥
పక్షపాతము లేని-భక్తాగ్రగణ్యు।పక్షపాతము చేత-పక్షముల్ గదల ॥
ఇట్టివేడ్కనువచ్చి-యిలను బాలకుని।గట్టకనుండేటి-కాలసర్పముల ॥
ఖండించదుండించి-గాళ్ళ చేజీర । దండించజలరాజు-దలపుననుండు ॥
ఉష్ణముచల్లార-నురగాశనుండు।కృష్ణకృష్ణాయని-కీర్తిగా వెడలె ॥

४. శంకరాభరణ—రూపక

పల్లవి

విష్ణువాహనుం డిదిగో-వెడలె జూడరే ॥ వి ॥

అనుపల్లవి

కృష్ణ చరణ భక్తులలో-కీర్తిగల్గు భాగ్యశాలి ॥ వి ॥

రంగపతిని బొంగుచు హృ-ద్రంగమునను దలచి-
బంగరు సరిరంగుగల ప-తంగరాజు తాననుచును ॥ వి ॥
వరుణాలయు మొరలిడ విని-కరుణా పూరితుడై-
హరిభక్తుల పరితాపము-హరియింతుననుచు వేడ్క ॥ వి ॥
రాజిల్లు విరాజాధిపు-డీజగమున కేగి యహి-
రాజరాజభోజి త్యాగ-రాజనుతుని తా బొగడుచు ॥ వి ॥

వ॥ ఈలాగున వైనతేయుండు వేంచేసి పరమభాగవత కులాలంకారుడైన ప్రహ్లాదుని మేనియందు బద్ధమైయున్న నాగపాశములను జూచి యత్యంత కోపముతో నేమి సేయుచున్నాడనిన॥

క॥ మాయాతీతుని దనవును-బాయని నాగముల గొట్టి బాగుగ మదిలో ।
హాయిగ దలచుచు మౌని-ధ్యేయుని దాజూచి వైనతేయుడు వెడలెన్ ॥

వ॥ అంతట నాగపాశ విమోచితుడయ్యున్న అంతరంగమున శ్రీహరిచరణకమల చింతా పరాయణుండై మైమరచి యానందాంబుధిలో నోలలాడుచునుండు ప్రహ్లాదస్వామికి బాహ్యబోధకలుగుటకై సముద్రమహారాజు యత్యంతమగు ప్రేమాతిశయమున బలుకబెట్టు వలెననిన ॥

సీ॥ ప్రహ్లాద నాభక్తి-భాగ్యంబు నీవల్ల । ధరలో నసజ్జనుల్-దలచనాయ ।
సాధు సంగతి నేను-సలుపగా వచ్చితి । మాధుర్యవాక్కుచే-మాటలాడు ।
యంతరంగపు రాజ్య-మనుభవింపుట నిల్పి । భావంబు బాగుగా బయలుపరుపు ।
వర్ధిల్లుదువు నీవు-వారిజాక్షుని జూచి । దద్దిల్ల పని లేదు-ధర్మశీల ॥
వైనతేయుండు పాశముల్ వదల జేసె - మేను వెతలెల్ల దెలియక మిగుల నీవు ।
పద్మజానందజలధిలో బారవిూర । పవ్వళించుట లికజాలు బాలయిపుడు ॥

వ॥ సాగరుడు మరియును ప్రహ్లాదస్వామిని జూచి యత్యంత నైచ్యాంతరంగుడై పలుకుట నెట్లులనిన ॥

క॥ సాగరుడ నేను వచ్చితి-బాగుగ కనులార జూచి భాషింపవయా ।
భాగవతుల చెలిమినినను-రాగమునను జేయువారు రాజిల్లుదురే ॥

వ॥ ఇవ్విధంబున బలికిన సుధామాధుర్యమగు గంభీరధ్వని విని యేమహాత్ములో యేపెద్దలో యెరిగి సత్కరించక యుంటినే యను భయభక్తితో గూడినవాడై కనులు వికసింపగా తరుణార్క ప్రకాశుడైన కరుణామూర్తి యగు వరుణాలయునింగనుంగొని యత్యంత హర్షాశ్రు పులకితుండై సాష్టాంగముగా మ్రొక్కి పలుకబెట్టులనిన ॥

క॥ ఎప్పుడు కెంచేసితిరో-యప్పుడె మరియాదలేక యలసుడనైతిన్ ।
తప్పు సయింపుము సాగర-యిప్పుడు పదములకుదండ మిడెదనుసుమ్మీ॥

వ॥ ఇటువలె నమస్కరించిన ప్రహ్లాదుని గనుగొని సముద్రమహారాజు కానుక నొసగి పూజించు టెట్టులనిన ॥

క॥ వరమైన మణులచేకొను-హరియొక్కో నాకు నీవు నాలాగుసుమీ ।
హరిభక్తుల నర్పించని-నరజన్మంబిలకు మోపు నాలుగుదిసలన్ ॥

శ్లో॥ అభ్యర్చ్య యిత్వా గోవిందం తదీయాన్నార్చ్య యంతి యే ।
న తే విష్ణోః ప్రసాదస్య భాజనం డాంబికా జనాః ॥

శ్లో॥ అర్చాయామేవ తు హరేః పూజయా శ్రద్ధయేహ్యతే ।
న తద్భక్తేషు చాన్యేషు సభక్తః ప్రాకృత స్మృతః ॥

శ్లో। తులయామ లవే నాపి న స్వర్గం నా పునర్భవం ।
భగవత్సంగి సంగస్య మర్త్యానాం కిముతాశిషః ॥

శ్లో॥ అమృత స్రుతిబాష్పితాఘ్లానం నిధిసంవర్గన మైంద్రమాధిపత్యం ।
అపవర్గఫలోదయోపి పుంసాం నతులామర్హతి సత్సమాగమస్య ॥

వ॥ ఈ విధంబున మహావాక్యంబులం బలికి కానుక నొసగిన మహాప్రసాదంబని గైకొని ప్రహ్లాదుండు సముద్రమహారాజును జూచి భక్తిపారవశముచే స్తోత్రంబుచేయుం మార్గం బెట్టులనిన ॥

సీ॥ క్షితిలమోక్షభవములు-శ్రీహరి వేడ్కగా । గావించి చూచితా-గానిదీర ।
నీయందు బవళించి-నిర్మలాత్ముడయోగ । నిద్రపల్పెనుగదా-నిత్యముగను ।
నాపూర్వపుణ్యంబు-నయమునుండంగ । నీవంటిమహిమాత్ము-నిపుడుగంటి ॥
భ్రమరకీటమురీతి-బనిబూని సేయువే । హరిని సేవించుట-కాసగొంటి ।
నీకు సరిలేనుజగతిని నిర్మలాత్మ । వనధి సర్వజ్ఞ లోకజీవనుడవయ్య ।
జగముబాలించుచున్నావు సత్యముగను। దలచుకొనునట్టిభాగ్యంబుతనకుగలుగు॥

వ॥ అంతట ప్రహ్లాదుండు యాత్మార్థమై సాక్షాద్భగవంతుండగు శ్రీమన్నారాయణమూర్తి ప్రత్యక్షంబవుటకై సముద్రమహారాజును వేడుకొను మార్గం బెట్టులనిన ॥

క॥ సాగరనీయందేహరి-బాగుగ బవళించునలవు పాయముదయతో ।
వేగమె దెలుపుము నీ-వే గతియని నమ్మినాను వేమారులకున్ ॥

గీ. తోడి—చాపు.

పల్లవి

వారిధి నీకు-వందనమొనరించె ॥ వా ॥

అనుపల్లవి

సారెకు నీ హృద-యారవిందమునను-
మా రమణుఁడు గూడు-దారి దెలుపుము నాతో ॥ వా ॥

చరణములు

నాయెడ దయ యుంచి సాకుమీ యెడ-
బాయకుండను దారి దెలుపుమీ ముని-
ధ్యేయునితో మాట బలుకుమీ యే యు-
పాయమైన జేసి ప్రాణము నిల్పుమీ ॥ వా ॥
దనుజబాధలనెల్ల దలచను భోగ-ధన సంపదలకు చెయి దాచను నా-
మనసున హరిని నే మాననను నా-కనులార-నాథుని గనదెల్పుము నాతో॥
ఆజన్మమసుర బాధాయెను జల-రాజప్రాయములైదారాయెను త్యాగ-
రాజసఖుడు రాడాయెను విను-మాజానుబాహుడు యగపడ దెలుపుమీ॥

వ॥ ఇవ్విధంబున నతిదీనుండై పలికెడు ప్రహ్లాదుని జూచి యతని యంతరంగభక్తి దెలిసి సముద్రమహారాజు కొనియాడు మార్గం బెట్టులనిన ॥

ద్వి॥ ఎల్లకాలము నీవు-యేర్పడి మదిని - గొల్లగా బూజించు-కొన్నది వినుము ॥
చిత్రమౌ బంగారు-సింహాసనమున । నుత్తమోత్తము నుంచి-యూర్జితంబైన॥
ధ్యానమాపన్నిటి-ధారచే హరికి । స్నానంబు గావించి-సంతసిల్లుచును ॥
అభిమాన మను వస్త్రి-మమరంగ గట్టి । విభునిపై జనువను-వింతరత్నముల ॥
ఘనభూషణములిడి-కనికరంబుగను । నీదు పుణ్యములను-నిర్మలంబైన॥
స్వాద్యన్నములు బెట్టి-స్వానందమునను । నానందమను విడెం-బమరగా నొసగి॥
మనసార జూచుచు-దను వును మరచి । యనిశంబు నేకమై-యానందముండి॥
త్రిజగంబులను నీవు-తృణముగా నెంచి । విజయంబు చేకొన్న-వీరుడైనావు ॥
త్యాగరాజార్చితు-దశరథపుత్రు । నాగమసంచారు-నఖిలలోకేశు ॥
నగములార సేవింప-గాంక్షించినావు । వినుతులు సేయవే-విశ్వాసముగను ॥

వ॥ ఈవిధంబుల సముద్రమహారాజు ప్రహ్లాదునకు భగవద్దర్శనోపాయము బల్కు-
గమయంబున తనలోతానే సాత్త్విక భక్తిపారవశ్యముచే నానందభరితుడై శ్రీహ

న్నారాయణనామ సంకీర్తన సేయ నుపక్రమించు సమయంబున సముద్రమహారాజు సరియు సేవనుచున్నాడనిన ॥

క॥ శ్రీపతిపాదాబ్జములే-దాపనియున్నావు గనుక ధన్యుడవీవే ।
యీప్రొద్దు కోమలాంగుని-గోపాలుని జూడదెలుసు కొంటివిగాదే ॥
క॥ ధీరునిశతపంచశరా-కారుని సతతంబు పూర్ణ కాముని భక్తా ।
ధారుని దశరథరాజకు-మారుని నుతియింపవయ్య మహిజాధిపునిన్ ॥

౬. కల్యాణి—ఆది

పల్లవి

వచ్చును హరి నిన్ను జూడ-వచ్చును హరి నిన్ను జూచి-
మెచ్చును హరి నిన్ను జూచి ॥ వ ॥

అనుపల్లవి

కుచ్ఛిత విషయానల-జుచ్చురీతి యెంచి నీవు-
సొచ్చుగాను మా స్వామిని-మచ్చికతో నుతియింపు ॥ వ ॥

చరణములు

ధీరుని సీతారామావ-తారుని సకలలోకా-
ధారుని నిజభక్తమం-దారుని నుతియింపవయ్య ॥ వ ॥
ధన్యుని వేల్పులలో మూ-ర్ధన్యుని ప్రతిలేని లా-
వణ్యుని పరమకా-రుణ్యుని నుతియింపవయ్య ॥ వ ॥
ఏజపతపములకు రాము-యాజనాదులకు రాజ-
రాజిగా నుతియించు త్యాగ-రాజనుతుని నీవేళ ॥ వ ॥

ప్రథమాంకము సమాప్తము.

ద్వితీయాంకము

ప్రహ్లాదుడు శ్రీహరిని నానావిధంబుల స్తుతిసేయుటది:—

వ॥ అంతట ప్రహ్లాదుడు సముద్రమహారాజు పలికినవాక్యంబుల నాలకించి శ్రీహరి ప్రత్యక్షం బగుటకొరకు స్తోత్రంబు సేయ మార్గం బెట్టుననిన ॥

క॥ పెద్దలమాటలవల్లను-గద్దని సత్యంబుదరద కడునమ్మితి నే ।
నొద్దను రాకుండకురా-యుద్దవు నెమ్మోముజూడ నలసితిగదరా ॥

దం॥ శ్రీ భక్తహృత్తాప గాఢాంధకారా యుతార్క ప్రభాకారా దివ్యంబు నేత్రోత్సవంబవును జూపించు రామప్రభో నీవనేకాండకోట్లన్ । విధీంద్రాది దేవాసుర స్థూలసూక్ష్మంబుల న్నీవుపుట్టించి కాపాడి నష్టంబుసేయన్ । సదా మూడు రూపంబులుం దాల్చి లోకేశుడయి విష్ణువయి రుద్రుడయి చాల లీలావినోదంబులన్ । సేయుచుర్వన్ సదాషణ్మతంబైన కూపంబులోబుట్టి కామాదిషడ్వర్గ కృత్యంబులన్ । సల్పి గర్వాచలారూఢులై మూఢులై చాల దారార్భకాగార గోబంధులోకంబులం జూచుచుప్పొంగుచుం ముక్తి పూర్ణంబు సేయంగ లేకెప్పుడున్ । దుఃఖవారాశిలో మగ్నులయ్యేరు శ్రీరామ నిన్ జేరు యా రాజమార్గంబులన్ । స్వప్నమందైన సాధింపలేరయ్య నేనమ్మినానయ్య రావయ్య నాయొక్క భాగ్యంబు నీవంచు నున్నాను శ్రీత్యాగరాజార్చితాఖండలాద్యష్ట దిక్పాల సంసేవ్యమాంపాహి మాంపాహి మాంపాహి మాంపాహి ॥

క॥ వందనము దశరథాత్మజ-వందనమిదె నీకు భక్తవత్సలదేవా ।
వందనము లోకనాయక-నందకధర పరమపురుష నారదవినుతా ॥

8. శహాన—ఆది

పల్లవి

వందనము రఘు-నందనా సేతు-బంధనా భక్త-చందనా రామ ॥

అనుపల్లవి

శ్రీదమా నాతో-వాదమా నే-భేదమా యిది-మోదమా రామ ॥

చరణములు

శ్రీరమాహృ-చ్చారమా బ్రోవ-భారమా రాయ-భారమా రామ॥వం॥
వింటిని నమ్ము-కొంటిని శర-ణంటిని ర-మ్మంటిని రామ ॥ వం ॥
ఓడను భక్తి-వీడను నోరుల-వేడను నీ-వాడను రామ ॥ వం ॥

కమ్మని విడ-మిమ్మని వరము-కొమ్మని పలుక-రమ్మని-రామ ॥ వం ॥
న్యాయమా నీకా-దాయమా యింక-
హేయమా ముని-గేయమా రామ ॥ వం ॥
క్షేమము దివ్య-ధామము నిత్య-నేమము రామ-నామము రామ ॥
వేగరా కరుణా-సాగరా శ్రీ-త్యాగరాజ హృద-యాగారా రామ ॥

క॥ నా మొరవిని బ్రోతువనుచు-నేమంబున మదినిదలచి నెరనమ్మితి నే।
సామజవరదా నాయెడ-వేమరు నీకరుణరాని విధమేమోగా ॥

వ॥ ఈలాగున ననేకవిధంబుల స్తోత్రంబులు సలుపగ శ్రీహరి ప్రత్యక్షంబుగా లేదని ప్రహ్లాదస్వామి అత్యంతవ్యసనాక్రాంతుడై పలుకు మార్గం బెట్టులనిన ॥

ద్వి॥ ముజ్జగంబులకాది-మూలమై పరగు। సజ్జనహృత్పద్మ-సదనునిగృపను ॥
సకల సంపద్భోగ-సామ్రాజ్యములను। ప్రకటముగాబొంది-ప్రఖ్యాతిగల్గు ॥
ఏకకశ్యపుడై తద్య-కడుపునబుట్టి। దినదినమున బుద్ధి-దెలిసిననాడు ॥
వాజిగజాదుల-వైభవుల్ గలిగి। రాజభోగములను-రమియించుజనుల ॥
కనుగొనిహరిపాద-కమలయుగ్మమును। ననరునధ్యానించి-నేజూచుచుంటి ॥
శుభశోభనములచే-శోభిల్లిమరియు। విభవంబుచే జను-లెవ్వడలంగజూచి ॥
ఆవేళహరిమయం-బనుచునామదిని। భావనసేయుచు-బలుమారుయుంటి ॥
నామదిశోధింప-నాతండ్రినాకు - బాములగరిపించి-భద్రదేధములను ॥
మేనునగ్రుమ్మించి-మిగుల గోపమున। దానవుల్ చిచ్చున-దగిలించునట్టి ॥
పరిపరివిధముల-బాధలనెల్ల। హరిలీలలనుచు నే-నపుడెంచుచుంటి ॥
ఇంతకు శ్రీహరి-హృదయంబుకరిగి - చెంతకురాడాయె-జెలువొంద నేడు ॥

వ॥ మరియు నతిచింతాక్రాంతుడై చింతించు టెట్టులనిన ॥

ఉ॥ నామది శోకమెల్లరఘు-నాథుడు చిత్తము నేలనెంచడో।
నే మొరబెట్టగాను విని-నేర్పునముం గల నేలనిల్వడో।
రాముని జాడ నామనసు-రాయిడి జెంది కరంగునట్లుగా।
దామరచూలినానుదుట-దప్పక వ్రాసెనొ క్రూరవ్రాత గా ॥

క॥ వరులకు సాధ్యంబగునట-యరిషడ్వర్గముల దగిలి యాసించితి నే।
దరుఫలమందని చందము-హరియిచ్చట నేను నేడ ననిచింతించెన ॥

౮. ఘంటా—చాపు

పల్లవి

ఎట్లా కనుగొందునో-శ్రీహరిని నే ॥ న ॥

అనుపల్లవి

చుట్లరగడియ దోవకు నామదిలోని-
జోలి దెలిపి విభునితో దెల్పువార ॥ లె ॥

చరణములు

ధరలోగలుగుసంప-దలరోసితనువును-
మరచిహరినిగూడె-మహారాజులకుగాక ॥ న ॥
మలయనిమదమున-దెలియకుంటినిగాని-
యలనాడేసదయుని-ననుసరించగ పోతి ॥ న ॥
చిన్నప్రాయమునాడె-శ్రీహరిపై వాస-
గొన్న జీవుడగాను-కోదండపాణి నే ॥ న ॥
ఈజన్మమిాభాగ్య-మిాసామ్మి లెల్లప్ర-
యోజనమాత్యాగ-రాజవినుతుని నే ॥ న ॥

వ॥ ఈలాగుననత్యంత ప్రేమావేశముగలవాడై యతిదీనుడగు ప్రహ్లాదస్వామి తిరుగా సేమనుచున్నాడనిన ॥

సీ॥ తల్లిగర్భములోన-దగిలి నేనుండగా । నిలహాని నిజమర్మ-మేలరులిపె ।
నున్నతంబుననుండి-యుర్విని బడవేయ । నీ భూమిదేవి-వన్నెలబట్టె ।
హరిని గానవిదేహ-మని యబ్ధిలో వేయ । నీ సాగరుడు గట్టు-కీలదెచ్చె ।
గోముఖవ్యాఘ్రఘథం-గులుగాను గొనియాడి।యీలాగునను నిల్పి-రేలనిచట ॥
నెందుకీలాగు మరులైతి నిపుడు హరికి । నెవరితో దెల్పుదీ వేళ నేమిసేతు ।
జీవుడీ మేనుకాశించిచిక్కుకొనెను । నీకు గనలేని జన్మంబు యిలకు మోపు ॥

౯. పున్నాగవరాళి—చాపు.

పల్లవి

ఇందుకా యీ తనువునుసాకిన దిం ॥

అనుపల్లవి

ఇందుముఖుడు రాక-హృదయము పగలగ-
నందరిలో జాలి-జెందసేయని యంద ॥ రి ॥

పాములకేమేను-బలుగట్టిగానుండ-
నేమోకారణమని-యెంచుచునుంటి నే ॥ నిం ॥
మనకేల నీపమని-మన్నించిరో లేక-
తనువు జెల్లముగాదు-తాళదు దైవము ॥ నిం ॥
నాజయము జూచి-నమ్మరె దేవుని-
రాజిల్లు శ్రీత్యాగ-రాజ వరదడు తా ॥ నిం ॥

వ॥ ఇచ్చట నీలాగున ప్రహ్లాదస్వామి మొరలిడుచున్న సమయంబున సనకసనందనాదుల యొద్దకు శ్రీనారదగురుస్వామి వేంచేసి యర్ఘ్యపాద్యాదులు గైకొని అత్యంత హర్షముతో ప్రహ్లాదుని వృత్తాంతంబు పలుకబెట్టెననిన ॥

ద్వి॥ సనకాదిమునులార-సౌఖ్యాత్ములార । మనవాలకించరె-మధువైరియందు ॥
జ్ఞానవైరాగ్య శృం-గారసద్భక్తి । మానకవిజ్ఞాన-మర్మంబు దెలియ ॥
జ్ఞానవంతుడని-ఘనముగా వెలయ । మానవు నెచ్చోట-మానీశ మేము ॥
కానలేమని మీరు-కడగి పలికితిరె । కానబల్కుదునిదె-కలతీరవినుడు ॥
భువిని ప్రహ్లాదుండు-బుద్ధిమంతుడు । అవివేకముల నెల్ల-నడచమోగ్యుండు ॥
హరిని గానకను దా-నారడి జెంది । మరిమరి జింతింప-మాధవుండెరిగి ॥
హితమువు భక్తుని-వెతలన్ని దీర్చి । మహిమలన్నియు జూపి-మన్నన సేయ ॥
మహికేగుననిదోచె-మదిహర్షమునను । సహితమై పోదాము-సానందముగను ॥
ననుచు నారదమౌని-యటవారి జూచి । వినయంబుతో బల్కి-వేంచేసె సభకు ॥

వ॥ అంతట నారదమౌని హరిగుణమహిమానంద జలధిలో వల్లకీమును దెప్పనుబట్టి యూగుచు శ్రీమన్నారాయణ స్మరణజేయుచు శ్రీహరిసభకు బోవువేళ నిచ్చట ప్రహ్లాదస్వామి యేమనుచున్నాడనిన ॥

క॥ కోరినదేవుని గానక-యేరీతో జపము తపము లేమోయనుచున్ ।
నారామమందు బొరలగ-దూరపు నాదంబు జెవుల దురమున వినియెన్ ॥

వ॥ ఇవ్విధంబున ప్రహ్లాదుండు నారదవీణానాదమును విని యేమనుచున్నాడనిన॥

సీ॥ ఈవేళ దనకోస-మీదేశమును గోరి । యేలవత్తురు పెద్ద-లిపుమీర ।
నామీద దయయుంచి-నన్నాదరించెదు । వారున్న నిందిరా-వరుడు రాడె ।
తనవారలందా మొ-ధన జనతరుణులు । సుఖహీనుడని పైన-నూయగాక ।
రామునిభక్తులై-రక్షింపవచ్చిన । జపముదెల్పుననింత-జాలమేల ॥
సార్వకాలంబు నేసత్య సంధుడైన । వేల్పులెవరైన నన్ బ్రోవ వెడలియున్న ।
నాదమీ వేళ సమ్ముఖంబు నందురాని । పరమకల్యాణవైకుంఠ వాసవరదా ॥

౧౦. భైరవి—చాపు

పల్లవి

నిజమైతే ముందర నిలువ నీవేళ ॥ ని ॥

అనుపల్లవి

అజుడైన హరి హయుడైన నా భక్తియు ॥ ని ॥

చరణములు

గాసిజెందుచు నేను-గర్భములోనుండ-దేశికవరుడుప-దేశించినదెల్ల ॥
ఉన్నతముననుండి పడద్రోసినవేళ-నుర్విదేవి నన్నెత్తి బ్రోచినదెల్ల ॥
నాగనాగములు-నను బాధించగ-త్యాగరాజనుతుడు-తన్ను గాచినదెల్ల ॥

వ॥ ఇవ్విధంబున ననేక విధంబులం బల్కు శపథంబులను విని నారదమౌని ప్రహ్లాదునొద్దకు నతిత్వరితముగా వేంచేయునది యెట్లులనిన ॥

క॥ తెల్లని దేహముతో గర-పల్లవమున వీణె మెరయ బరమాత్ముని దా।
నుల్లమున దలచి పొగడుచు-నుల్లాసముతోడ మౌని సరగున వెడలెన్ ॥

౧౧. పంతువరాళి—చాపు

పల్లవి

నారదముని వెడలిన సుగు-ణాతిశయము వినరే ॥ నా ॥

అనుపల్లవి

సారెకు శ్రీహరి పద-సారసముల ధ్యానించుచు-
నారాయణ నామములను-బారాయణ మొనరించుచు ॥ నా ॥

చరణములు

భేదాభేద రహితమగు-వేదాంతరస భరితుడా-
హ్లాదము మీరగను ప్ర-హ్లాదునకు శుభము దెలుపను ॥ నా ॥
కడుతెల్ల దేహమున బ-సిడి వీణె మెరయగ దా-
నెడబాయని ప్రేమతో-నడుగడుగుకు వాయించుచు ॥ నా ॥
రాజిల్లిన శ్రీత్యాగ-రాజ సఖుని మర్మములను-
ఈజగతిని విన్నవారి-కే జయము జయము జయమని ॥ నా ॥

వ॥ ఈలాగున ప్రత్యక్షమైన శ్రీమన్నారదగురుమూర్తిని జూచి ప్రహ్లాదుండు అత్యంతభక్తివిశ్వాసముతో సాష్టాంగముగా నమస్కరించి నుతిజేయుమార్గం బెట్టులనిన ॥

సీ॥ అష్టాంగయోగీశ-యమరేశసన్నుత । సాష్టాంగముగా మ్రొక్కి-సన్నుతింతు ।
గష్టముల్ దొలగను-గన్నప్పుడే మిమ్ము । నిష్టముల్ చేకూర-నిపుడు తనకు ।
దుష్టులిమ్మజూచి-దూరమౌనరుగదా । తుష్టుడైతివి బ్రహ్మ-నిష్ఠసుగుణ ।
సృష్ట్యాదికర్తయౌ-శ్రీవల్లభుని గూడి । నిష్ఠతో వెలసెడు-నిర్మలాత్మ ॥
గోష్ఠివినవయ్య నాలోనికోర్కెలెల్ల । బుష్ఠియువు నట్టు సేయు వేపూజనీయ ।
యిష్టుడౌ సర్వజగదీశుని పుడు చూడ । శ్రేష్టుడౌ నిన్ను నేనమ్మి చెప్పుకొంటి ॥

ఉ॥ నారద నీదు వందనము-నా కుపదేశము చేత ధన్యుడన్ ।
వారము విష్ణుకీర్తనువు-వంచన లేక నునొప్పగించుచున్ ।
గోరితి గన్నులారగన-గోముల దేహుడు చెంత రాక నే ।
నారడి జెందినాను దన-మూర్తిని దీర్పవిరించి వందనా ॥

వ॥ ఈలాగున తన మనోరథంబు దెలిపిన విని ప్రహ్లాదుని జూచి నారదగురుస్వామి యత్యంతహర్షముతో స్తోత్రము చేయువది యెట్టులనిన ॥

ద్వి॥ వినవోయి ప్రహ్లాద-వివరంబుగాను । దవప్రాయములు నెన్న-దరము గాదిపుడు ॥
తగ నింద్రపట్టముల్-ధాతపట్టములు । అగచాపు ప్రళయంబు-లటు జూచినాను ॥
కర్మేంద్రియములను-గాల కింకరుల । మర్మముల్ దెలిసియు-మహి కిందవడచి ॥
అనయము హృదయంబు-హరికొప్పగించి । కనులపండువగాను-గనగోరి ఘనుని ॥
గాఢంబు గామది-గాగిట జేర్చి । గూఢము నొకటిగా-గూడ నెంచేటి ॥
నీవంటి భక్తుని-నిఖిలలోకముల । నేవంక నే గాన-నీ ప్రదేశమున ॥
బాలక నినుగంటి-బాగమీరంగ । జాలివిడువుము వచ్చు-శౌరి యీవేళ ॥

వ॥ అని పలికి నారదమౌని శ్రీవైకుంఠ ప్రభావంబును బలుకు టెట్టులనిన ॥

చూ॥ జయజయా । సకలనిగమాగమకుశల కిన్నర-కింపురుష సిద్ధవిద్యాధర గీయమాన ॥ బహుజగదుదయరక్షణలయ హేతుభూత-చతురానన హరిహర ప్రభృతి చింత్యమాన మణిద్వీపే । జితసాధుహృత్తాపే । సకల సురముని నికర-నిజభక్తజననిచయ హృదయకామిత సంతాన సౌభాగ్యధనకనకవాహనాద్యష్టైశ్వర్యదాయక నింతామణిమయ మహావైకుంఠ నగరే-నేత్రానందకరే । చండమార్తాండమండలవిలసత్సప్త హేమ ప్రాకారాంతరశోభాయమాన భాస్కరకోటి సమాన-వజ్రస్తంభాయుత సహితము [illegible] మంటపాంతరే । [illegible] । నవరత్నఖచిత కనకమయహంస తూలికాతల్పే । శరచ్చంద్రకోటిసన్నిభ శేషతల్పే । సుర నాయకాద్యష్టదిక్పాల-మకుటమణిగణ నీరాజితపదారవిందః । జగదానందః । అనంత గరుడ విష్వక్సేనాదినిత్యసూరిజనసమేత మహాప్రభావసంపన్నః । అఖిలభక్తజనప్రసన్నః । ఉభయపార్శ్వోజ్జ్వలత కర్ణ

కుండలః । సేవితమునిమండలః । భక్తత్రాణపరాయణః । శ్రీమన్నారాయణః ।
లక్ష్మీసమేతో మహాభగవాన్ ॥

వ॥ ఈప్రకారము శ్రీవైకుంఠ ప్రభావంబు నభివర్ణించి మరియు నచ్చటజరిగిన వృత్తాంతంబు ప్రహ్లాదస్వామికి నారదమౌని యతిసంబరముగా బలుకుటెట్టులనిన ॥

ఉ॥ పారకవీణెమీటుచును-సన్నుతిజేయుచు నేనుండగా ।
గూరిమితోగరంగుచు వైకుంఠపురంబున నాదిలక్ష్మితో ।
నీరజనేత్రుడాడినసు-నిశ్చయవార్తలువిన్నయంత నే ।
సారము నీకుదెల్పెద-సంశయమెల్ల నుదీర్పవచ్చితిన్ ॥

వ॥ ఈలాగున నారదుడుపలికిన శుభవార్తలువిని ప్రహ్లాదుండు మితిలేనిసంతోషంబున బాష్పపూరితలోచనుండై గద్గదస్వరంబున బరవశుడై పలుకునదియెట్టులనిన ॥

ద్వి॥ ననుసడ్డజేసితా-నళినాక్షితోను । వనరుహాక్షుడు నాదు-వార్తలుపలుక ॥
నామాటలకుదల్లి-యడ్డమాడకను । నామీదదయయుంచి-నాప్రాణవిభుని ॥
గూరిమిబల్కె నా-గురుతిరంబుగను । నారదఋషివర్య-నగరాజధైర్య ॥
ఇరువురు నామాట-లెత్తిరామరియు - గరుణనుదలచిరా-కడుప్రేమమీర ॥
ఈశుభవార్తకు-నిదిసరిగాదు । వాసుదేవుండు నా-వద్దనున్నట్లు ॥
కమ్మనిముద్దిచ్చి-కౌగిటజేర్చి । నవ్వికిలిచ్చుచు-నను బ్రోచినట్లు ॥
నేడు నామనసుకు-నిండారుసుఖము । గూడినయట్లాయె గురురాయశరణు ॥

క॥ మదనజనకుడగు శ్రీహరి-మదిలోనను నెలచితలచిమన్ననలోడన్ ।
సదయాళుడగుచులక్ష్మి-వదనము నీక్షించిపలుకువాక్యము వింటిన్ ॥

వ॥ ఇవ్విధంబగు సౌభాగ్యంబేమి దెలుపుదునని ప్రహ్లాదుండు పరమోత్సాహంబున నారదగురువునుజూచి మరియేమనుచున్నాడనిన ॥

౧౨. ఆరభి—చాపు

పల్లవి

ఇపుడైన నను దలచినారా స్వామి ॥ ఇ ॥

అనుపల్లవి

కృపకు పాత్రుడనని-కీర్తించినారా ॥ ఇ ॥

చరణములు

దయజేసి నామాటలెల్ల నా-తల్లితో బలికిన కొల్ల-
నయముగ వింటి నీవల్ల గదు-నా మనసున సంతోష మెల్లనాయె ॥ ఇ ॥

ఉన్నత దయకాసగొంటి నేను-బన్నములకు బాలై యుంటి-
కన్నులార మిముగంటి నేడు-కర్ణామృతపు మాటవింటి స్వామి ॥ ఇ ॥
పలురూపములు తానుబూని నన్ను-బాధించి వేడ్క-జూచీని-
పలుమారు నన్ను నేచీని పుణ్య-పాపము హరిచెంతగాని యేమందు ॥
భూమిని బుట్టగ లేను భూమియో-భూమియో హరిని నమ్మినాను-
తామసమును దాళలేను వర-త్యాగరాజప్రుషు మదిలోను ॥ ఇ ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదుండాత్మసంతోషముగలవాడై నారదగురుస్వామిని జూచి మరియు సేవనుచున్నాడనిన ॥

క॥ దేశిక పలుగురిలో బర-దేశని యెంచక నన్ను దేవుడు సతితో ।
వాశను వార్తలు వింటే-యాశువ దెలియుంగ బలుకు మమ రేశను తా ॥

వ॥ ఈలాగున శ్రీవైకుంఠమున నంగ జరిగిన లక్ష్మీహరిసంవాదంబు వివరంబుగా దెల్పు మను ప్రహ్లాదుని నారదగురువు తెరిగింపజేయు మార్గం బెట్టులనిన ॥

లక్ష్మీప్రతి శ్రీమన్నారాయణః :—

చ॥ కలశసముద్రరాజవర-కన్యక చిత్రము నాలకించు ధూ ।
తలను వనిశ్చలుండొకడు-దానవపుత్రుడు వానిభక్తిచే ।
వెలబడిపోతి నామనసు-వేరొకటెంచదు యేమి సేయు నీ
వలెనను బాయలేదుకని-వచ్చెదనంచును బైలుదేరగ ॥

వ॥ అంతట తన్నెడబాయనాలోచించు భగవంతుని హృదయంబెరింగి తన చెలికత్తె నీక్షించి యతిచింతాక్రాంతయై పలుకు బెట్టులనిన ॥

ద్వి॥ ఈశ్వరియై : ట్టి-యీకర్మ మెల్ల । శాశ్వతమాయెగా-సకియరో వినుము ॥
నిన్నటిరాతిరి-నిండారు గాను । విన్నైనసౌమ్ములు-మేనెల్ల నించి ॥
సొగసువసేగాంచి-సౌఖ్యమునుండ । నగధరుడా వేళ-నను జూచి శిరము ॥
ఊచుచుబాగైన-యురగతల్పమున । చూచనాక్రాంతుడై-యుండిదిగ్గనను ॥
లేచి నే వెంచేతు-లేమరో యనుచు । నేచుచుమాటాడె-నేమందునమ్మ ॥
పడతిరో సొగసెల్ల-బానుపుపాలు । జడజేసెదవ కోర్వ-వశమా నెచెలియ ॥
అనుచును నీవార్త-యాదివర లక్ష్మి । ఘనుని దా జూచుచు గ్రక్కున బలికె ॥

వ॥ మరిన్ని శ్రీహరిని జూచి లక్ష్మీదేవి యొకవాక్యము పలుకుటయున్న శ్రీహరి యొకవాక్యము ప్రత్యుత్తరమిచ్చు టెట్టులనిన ॥

లక్ష్మి॥ సీ॥ తెలవారప్రొద్దుగూ-పలుమారు నిజదాస । వెజ్జియేలనొకన ల్-వేరలేద ।
హరి॥ సీ॥ అటువంటిచరభక్తు-డరుదాయె గానిని । నీమాటలందు నే-రెంచతలదు ।

లక్ష్మి॥సీ॥మాటిమాటికినీరు-మహికి నేగుటవల్ల । ముదితల్లడిల్లి ని-మ్మదవజాక్ష ।
హరి సీ॥ఎన్నాళ్లకైనన్ను-నెవరికోసము నేను । నినుబాసిచనితినో-నీరజాక్షి ॥
లక్ష్మి॥గీ॥ధృతము నా నాడు చనలేద ధ్రువునికొరకు
హరి॥గీ॥ఒకడు కోటానుకోట్లలో నుత్తముండు ।
యంతకే నేను నినుబాసి యార్తిబడితి ।
నింతమాత్సర్య మెందుకే యిందువదన ॥

వ॥ ఈలాగున తనమాటలకన్ని ప్రత్యుత్తరము పలుకు శ్రీహరిహృదయం బెరింగి మరిన్ని లక్ష్మీదేవి యేమనుచున్నదనిన ॥

లక్ష్మి॥క॥త్రోవ నెరింగిన బాలుడు-భావంబున బట్టుకొన్న బలుకు ననెటులన్ ।
హరి॥క॥నావైనంబుల నేచును-దాపంబె కల్ల సేయ దలతు నెరుగుమ్మీ ॥

వ॥ఇటుల తెలిపిన నమ్మిక బలికి ప్రహ్లాదు నొద్దకు బోవుటకుద్యుక్తుడైన శ్రీమన్నారాయణుని జూచి లక్ష్మీదేవి మరియేమనుచున్నదనిన ॥

క॥ ఏదారినైన వానికి-వాదాడి వరంబొసంగి వచ్చెదననిగా ।
మీదాన బెట్టిచనుటిక-నాదాహము దెలుసుకొమ్ము నళినదళాక్షా ॥

వ॥ ఈలాగున శ్రీవైకుంఠమునందు జరిగినవని ప్రహ్లాదునికి నారదగురుస్వామి పలుకు టెట్టులనిన ॥

క॥ సాకేతపురిని నిన్నను-శ్రీ కాంతుడు కాంతతోను చింతించెను దా ।
సాకరుణార వార్తను-ప్రాకటముగ నీకు నేను బల్కితినుమ్మీ ॥
క॥ ఈలాగునడుచు వార్తలు-బాలక నీభాగ్యమెల్ల బండాయెనురా ।
నీలోదగిలెను శ్రీహరి-యాలోచన సేయనేల నభయంబిదిగో ॥

ద్వితీయాంకము సమాప్తము.

తృతీయాంకము.

వ॥ ఈలాగున ప్రహ్లాదస్వామి శ్రీమన్నారదగురువు పలికిన శ్రీవైకుంఠవృత్తాంత మంతయు వినగానే పరవశమున సర్వమున్న శ్రీహరిమయమై లోచియుండగ బాలురు దక్కులుగ అయ్యనిత్యంబె యుంకా శ్రీహరి ప్రత్యక్షముగా లేదని యత్యంతవ్యసనాక్రాంతుడై ప్రలాపించుమార్గం బెట్టులనిన ॥

ఆదిదెలిసినమాట-లాడనిదెల్పగ । నాగినపరితాప-మధికమాయె ।
విషనాగ్ని చేజాల వేసుచుండగ మాని । వార్తలెల్లజ్వ్రప-వాహమాయె ।
హరిని గానవివహ్ని-నార్చలేమండగ । మానిపల్కులుపవ-మానమాయె । పై
దత్తరమందుచు-దనువుస్రుక్కి-చునుండు । మునిపల్కు మోహాబ్ధి-మునుగనాయె ।
గనులు దెరిచినగూర్చినకంతుజనకు । చాకచక్యంబు చెలగంగ పారసాతు ।
వెళ్లితలకెక్కి-నామముల్ వివిధాల । దానుదలపోసిపలికెను దాళలేక ॥

౧౩. నీలాంబరి—ఆది

పల్లవి

ఎన్నగ మనసుకు రాని-పన్నగశాయి సొగసు-
వన్నుగ గనుగొనని-కన్నులేలే-కన్నులేలే-కంటి మిన్నలేలే ॥ ఎ ॥

చరణములు

మోహముతో నీలవారి-వాహకాంతిని గేరిన-
శ్రీహరిని గట్టుకొనని-దేహమేలే-దేహమేలే-యీ-గేహమేలే ॥ ఎ ॥
సరసిజ మల్లె తులసి-విరువాజి పారిజాతపు-
విరులచే బూజించని-కరములేలే-కరములేలే-యీ కా-పురములేలే ॥
మానిమిని త్యాగరాజు-నేలిన రామ మూర్తిని-
లాలించి పొగడని-నాలికేలే-నాలికేలే-సూత్ర-మాలికేలే ॥ ఎ ॥

వ॥ ఇవ్విధంబున ప్రహ్లాదస్వామి తిరుగ జింతించుచునదియెట్లనిన ॥

ఉ॥ శ్రీవసుధాధినాథసుర-సేవిత దివ్యపదారవిందమో ।
దేవభవత్పదాంబుజము-దిక్కని నామదిలోననమ్మి నీ ।
సేవకుడో సిలోగ్గిమది-చింతయొనర్చిన వాడగానా ।
భావ మెరింగినీదు ముఖ-పంకజమందుగ జూపవేహరీ ॥

ఉ॥ శ్రీధరరామచంద్రముని-చింతిత పాదసరోజ శ్రీహరీ ।
మాధవమారకోటినిభ-మంగళదాయకమంజభాషణా ।
యోధనవీరవీరవర-యోగిహృదాలయనన్నుబ్రోవవే ।
నాథమరోత్తమాకృతిని-నారదసన్నుతవేగజూపవే ॥

వ॥ ఈలాగున నతిచింతాక్రాంతుడై కరగుచు బలుకుటెట్లనిన ॥

౧౮. వరాళి—చాపు

పల్లవి

ఏటి జన్మమిదిహా-ఓ రామ ॥ ఏ ॥

అనుపల్లవి

ఏటి జన్మమిది యెందుకు గలిగెను-ఎంతని సైరింతు హా ఓ రామ ॥

చరణములు

సాటిలేనిమార-కోటిలావణ్యుని-మాటిమాటికి జూచి-మాటలాడని తన ॥
సారెకు ముత్యాల-హార యురము పాలు-
గారు మోమును గన్నులార జూడని తన ॥ ఏ ॥
ఇంగిత మెరిగిన-సంగీత లోలుని-పొంగుచు దనివార-గౌగిలించని తన ॥
సాగరశయనుని-త్యాగరాజనుతుని-వేగమె చూడక-వేగిని హృదయము ॥

వ॥ ఈలాగున ననేకవిధంబుల మొరబెట్టిన్ని శ్రీహరిదరిశనము లేదని యతిచింతాక్రాంతుడై పలుకునది యెట్లనిన ॥

క॥ కరివరదుని గనగోరుచు-గరగుచు గన్నీరునించి కలడో లేడో ।
హరిహరు బ్రహ్మాదులకును-హరియాగ బడువాడు గాడు యనిమూర్ఛిల్లెన్ ॥

వ॥ ఇవ్విధంబున ప్రహ్లాదుండు ప్రపంచమంతయు మరచి మూర్ఛనొందియుండు సమయంబున ॥

ద్వి॥ అణురేణువులయందు-నచలంబులందు । నణగి చెలగుచునుండు నాదిదేవుండు ॥
ఆద్యంతరహితుండు-నమలుండు వేద । వేద్యుండు నిజభక్త-వెసనంబు దెలిసి ॥
పొంగారుజలధిలో-బొందుగా నడుము - బంగారుచవికెలో-బాగుగానుండు ॥
శృంగారిలక్ష్మిని-శ్రీహరి మరచి । రంగైనవస్త్రంబు-రాపాడగాను ॥
మాణిక్యమణిమకు-మకుటంబు గదల । నాణిముత్యపుసరు-లసియాడమిగుల ॥
చిన్న మోమునజెమ-చెమటలూరంగ । బన్నీరుగంధంబు-పరిమళింపంగ ॥
వసుధపై బరలించి-వాడియున్నట్టి । యసురపుత్రుని చెంత-కౌతుకంబునను ॥
అత్యంతప్రేమతో-నంకమందుంచ । సత్యవంతుని జూడ-శౌరి దా వెడలెన్ ॥

వ॥ ఈలాగున నఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండు శ్రీమన్నారాయణుండు అత్యంత కృపాళుండై శ్రీవైకుంఠమునుండి వెంచేయు వైభవ మెట్లనిన ॥

ఉ॥ శ్రీవనితామనఃపనువ-సీత (మండలి) మోహనమూర్తుడై
పావనమూర్తి తానసుర-బాలునిభావ మరింగి వేగమే ।

భావజకోటికోట్లనిజ-భాసుర మెల్లను గోటజూపుచున్ ।
వీతసుధాతలంబునను-నీశ్వరు జేసు విధంబుజూడకే ॥

క॥ శ్రీమదనేకాండములను-ప్రేమను గాపాడుహరిని ప్రీతియుతోడన్ ।
నామామృత పానంబుల-నేమముతో జేసుకొంచు నేర్పునగనకే ॥

౧౫. సౌరాష్ట్రి—చాపు

పల్లవి

ఎంతనుచు వర్ణింతునే యీ-యిందిరారమణుని నే ॥ నే ॥

అనుపల్లవి

సంతతము నమ్మి-సజ్జనుల మా-సంతసీర్చు న-నంత సుగుణాకరు ॥

చరణములు

మెరుగు బంగరుచేల-మెరుపొందమరియు నూ-
పురములు ఘల్లనగ భక్తులగని-
కరుణామృతము చల్లగ-రోగులద-హారములు ఝల్లనగ వేంచేసిన ॥
తిలకము మెలగగ-జలజాక్షు డిలనుగ-తలు కీవి వినిపింపగ-తుంబురునార-
దులు గని నుతియింపగ సు-రలు సుమ-ములవాన గురియింపగ వేంచేసిన ॥
ఘననీలమును గేరు-తనువుపై బునుగు చం-
దనము పరిమళింపగ బాగుయుర-
మున ముక్తామణులాడగ త్యాగరాజు-గని చేలాగియ్యగ వేంచేసిన ॥

వ॥ ఈలాగున శ్రీహరి యత్యంతదయతో వేంచేయు సమయంబున ప్రహ్లాదునిజూచి పలికినది యెట్లనిన ॥

క॥ పుడమిచెలిమగడు తాళక-కడువడిగా నడిచివచ్చి కరుణాయుతుడై ।
జడియకుమని ప్రహ్లాదుని-నుడుపతిముఖుడప్రమేయు డురములజేర్చెన్ ॥

వ॥ ఇవ్విధంబున వడలిబడలి హరిగుణములబాడివాడి మేను జిక్కి సొక్కి సోలి యున్న ప్రహ్లాదస్వామి నిస్సంగుడైన శ్రీరంగనాథుని శుభాంగసంగముచేత మూర్ఛ దెలిసి తనయంతరంగమున యోచించునది యెట్లనిన ॥

సీ॥ శ్రీలక్ష్మికై నను-జిక్కనియంకంబు । హరియుభక్తునకిచ్చి-యాదరించె ।
నాసుఖంబులచేత-నార్తులెల్ల యుడిగె । నేడుభాగ్యంబని-నెంచుకొనుచు ।
గడుదీర్ఘ బాహుని-కమలాయతాక్షుని । గమనీయవదనుని-గనుగొనంగ ।
నాశ్చర్యమొకవంక-హర్షంబునొకవంక । గడుభయంబొకవంక-గల్గగాను ॥

నింతసౌఖ్యంబులెటుగల్గె నిపుడుతనకు। జింతచేగుందిమూర్ఛిల్లు చిత్తభ్రమమొ।
స్వాంతమందానకొన్నట్టి స్వప్న మేమొ।యనుచుప్రహ్లాదుడీరీతి నాడుకొనెను॥

వ॥ ఇటువలె బలికి ప్రహ్లాదుండు యేలనిట్టి భ్రమలజెందినానని సాక్షాత్కరించిన శ్రీహరిని నేత్రానందముగ సేవించి నిశ్చయించున దెట్టులనిన ॥

క॥ ఇదుగో శ్రీహరివారిధి-యిదుగో భూమ్యంతరిక్ష మిదుగో రిక్కల్ ।
ఇదుగో స్వప్నముగాదిది-యిదుగో నను గౌగిలించెనిదె ధన్యుండన్ ॥

వ॥ ఇవ్విధంబున నిశ్చయించి తనమనంబున గోరుచున్న మహాభాగ్యంబు గాన సాగెననుచు బ్రహ్మానందజలధిలో నోలలాడుచు బరవశుండైయున్న వివర మెట్టులనిన॥

సీ॥ హరియంకకరసౌఖ్య-మనుభవించుట చేత । బూర్ణుడై యీబాహ్య-బోధలేక ।
విస్మయంబులవలన-వికసింపగన్నులు । హర్షంబుపట్టక-యట్టెహూర్చి ।
యానందమూర్ఛచే-నంతయింతనిలేక । యాద్యంతరహితుని-హరినిజూడ ।
చిత్తమడ్చరణంబు-శ్రీమాధవముఖాబ్జ । మాధుర్యములచేత-మలయుచుండ ॥
దనువు సర్వోన్నతంబైన దశనుగూడ । దొరకరానట్టి భాగ్యంబు నొరికెననగ ।
బుద్ధియానంద పరవశంబు ననుదగల । నసుర పుత్రుండు యపరాధమనుచు
ప్రమొక్కెన్ ॥

వ॥ అంతట ప్రహ్లాదుండు దిగ్గునలేచి జగన్మోహనాకారుని జగద్గురుని శంఖచక్రశార్ఙ్గ నందకగదాపంచాయుధధరుని శరణాగతసులభుని పుండరీకాయతాక్షుని పురాణ పురుషుని నవరత్నఖచితకుండల దీపితసుందరగండస్థలుని నారాయణుని సకల దిక్పాల మకుటనీరాజిత పదారవిందుని సార్వభౌముని శ్రీవత్సాంకితవక్షస్థలుని సీతా మోహన విగ్రహుని నాజానుచతుర్బాహుని ననంతగరుడవిష్వక్సేనాది సపరివారుని నాద్యంతరహితుని నక్ష్యపీతాంబరధారిని నతజనార్తిహరుని నవ్యాజకృపాసాగరుని నచ్యుతుని ననిర్వాచ్యచరిత్రుని నఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు శ్రీమన్నారాయణమూర్తిని సేవించిస్తోత్రంబుసేయు మార్గం బెట్టులనిన ॥

సీ॥ సర్వలోకాధార-శాశ్వతాగమసార । ధరసుతారమణవం-దనమునీకు ।
సర్వోపనిషదర్థ-సారసదళనేత్ర । తరణికోట్యాభవం-దనమునీకు ।
నెవ్వరిభాగ్యమో-యొందడగుంటివో-యొందు గౌగిలిజేర్తు-నేమిసేతు ।
నింతముద్దింతకీ-వింతధీరతనంబు । నల్పచిత్తులకెల్ల-నరుదుగాన ॥
గొంటితొల్లింటిపుణ్యంబుగన్నులార।నిదియెభాగ్యబు భాగ్యంబుయిపుడుతనకు
ననుచునానందజలధిలోనట్టెమునిగి । పదరిహరిపాదకమలముల్ పట్టుకొనెను॥

వ॥ ఈలాగున శ్రీహరిపదములబట్టుకొని ప్రహ్లాదుండు పలుకునది యెట్టులనిన ॥

౧౬. భైరవి—ఆది

పల్లవి

ఏనాటి నోము ఫలమో-ఏదాన బలమో ॥ ఏ ॥

అనుపల్లవి

శ్రీనాథ బ్రహ్మకైనను నీదు-సేవ దొరుకునా తనకుగలుగుట ॥ కే ॥

చరణములు

నేను కోరిన కోర్కెలెల్లను-నేడు తనకు నెరవేరెను-
భానువంశతిలక నాపాలి-భాగ్యమా సజ్జన యోగ్యమా తన ॥ కే ॥
నీదు దాపు నీదు ప్రాపు దొరికెను-నిజముగా నే నీ సొమ్మైతిని-
ఆదిదేవ ప్రాణనాథ నా-దంకనుందునుంచి పూజించ ॥ నే ॥
సుందరేశ సుగుణబృంద దశరథ-నందనారవింద నయన పావన-
అందగాడ త్యాగరాజనుత సుఖ-మనుభవింప దొరికెగానదనకిక ॥ నే ॥

వ॥ ఈలాగున బలికి ప్రహ్లాదుండు తిరుగా స్మరణ దరిశనానందజలధినీదుచు బలుకు వదియెట్టులనిన ॥

క॥ తిరుగానందాంబుధిలో-బరమాత్ముని వన్నెరచి పారవశముచే ।
హరిహరి హరియనుచుండగ-వరగుణ తాకారము బట్టి వార్తలు పలికెన్ ॥

తృతీయాంకము సమాప్తము.

చతుర్థాంకము.

వ॥ అంతట బ్రహ్మానందజలధిలో నోలలాడుచున్న ప్రహ్లాదుని జూచి యతని చిత్తశుద్ధి లోకులకు దెలియజేయుటకై తలచి నిజభక్తజన సంభాషణమందు నాసగలవాడై శ్రీమన్నారాయణమూర్తి పలుకువదియెట్టులనిన ॥

శ్లో॥ అరసికసంభాషణతో । రసికజనేషు వాక్యాలహం ప్రేయః ॥

క॥ తలపున మోదుడగుచును-వెలపటికొద్ధిగలిగి వేడుకగానే ।
దెలియనులోకుల కెల్లను-జెలరేగుచు వాదలాడ జక్రియుదల చెన్ ॥

వ॥ శ్రీహరి ప్రహ్లాదుని జూచి పలుకు వాక్యంబెట్టులనిన ॥

ఉ॥ ఎప్పుడు పూర్ణకామి సుమీ-హెచ్చుగ కల్పలకాదిమూలమై ।
చెప్పతరంబుగాదు తన-చేతను జన్మము లేమ తజ్ఞులో ।

గొప్పతపంబొనర్చుచు గోర్కులనిమ్మనసంతసిల్లుచున్ ।
దప్పకనిత్తుసంపదలు-దానవపుత్రవరంబులందుకో ।

వ॥ ఈలాగున శ్రీమన్నారాయణుండు ప్రహ్లాదునిజూచి కారుణ్యతరము లంటఁ గొన్న నిన వార్తలువిని సహింపక యెదురుబలుకవని యెట్టులనిన ॥

క॥ ఆనాటిదాహ మెల్లను-నేనార్పగనిన్నుజూచి నేర్పవమదిలో ।
దానవకుల పుల్లరీతిని-హీనంబగు వార్తబలుక నిదిసమయంబా ॥

క॥ సదయామరతనువుచుగని-ముదమునబొల్లడుగబోవు మూఢుడుగలడా ।
మొదలైనకల్ప తెరుగని-పదములగనివిడఁ వజాల బదిమారులకున్ ॥

వ॥ ఇవ్విధంబున బలికి తిరుగ శ్రీహరినిజూచి పలుకు టెట్టులనిన ॥

క॥ స్వల్పములడుగను జూచుట-కల్పాంతర మైనతృప్తి గాదయమదిలో ।
గల్పవచాలుబిలేశయ-తల్పామరవినుత బ్రోవు తాళను నేనున్ ॥

౧౭. శంకరాభరణ—త్రిపుట

పల్లవి

నను బ్రోవకను-విడవను రా-రామ ॥ న ॥

అనుపల్లవి

కాసును వెతుకగ-గన్న రత్నమురీతి-
దోసము తొలగింప-దొరికితివిగాని ॥ న ॥

చరణములు

అంబలి దిను వేళ-నమృత మబ్బినరీతి-తుంబురు సన్నుత-దొరికితివిగాని ॥
చెయ్యలసిన వేళ-చెప్పదొరుకురీతి-సయ్యా నాపాలిటి-కమరితివిగాని ॥
ఆడబోయిన తీర్థ-మెదురైనరీతి-సీడుజోడు లేని-యిష్టుడవైతివి ॥ న ॥
సిగ్గుబోవు వేళ-చీరలబ్బినరీతి-నొగ్గి మాయింటికి-వచ్చితివిగాని ॥ న ॥
ఆగమనిగమచ-యార్థముసేవని-త్యాగరాజనుత-తలచి యున్నాను ॥

వ॥ ఈలాగున బలికిన ప్రహ్లాదునిజూచి దృఢభక్తిగల మనస్సును శోధించుటకై శ్రీహరి పలుకు టెట్టులనిన ॥

ఉ॥ నాయెడ నాసగానిమది-నాలుగులోకములెల్ల సత్యమే ।
నీయెడ ప్రేమగొంటినిది-నిశ్చయమే ననుజూచి లబ్ధమే ।
మాయెడ నేదిమేదనగ-మర్త్యులు లేదని నీవు నవ్వరా ।
బాయకు కీర్తిగాన-మనసారగనిత్తు వరంబులందుకో ॥

వ॥ ఇవ్విధంబున ప్రహ్లాదుని మోహింపజేయుటకై శ్రీహరి తిరుగ బలుకుచున్నది యెట్టులనిన ॥

క॥ ఎడలేని ప్రేమగొంటివి-కడుభక్తియునీకుగలదుకలదనితానే ।
యడియాసజూపిభవమున-వడిగామోహింపజేయు వార్తలుపలికెన్ ॥

౧౮. ఆరభి—చాపు

పల్లవి

అడుగు వరముల నిచ్చెను ॥ అ ॥

అనుపల్లవి

అడుగడుగుకు నిన్నే దలచుచున్నాను-
అద్భుతమైన భక్తికి సాక్షినాను ॥ అ ॥

చరణములు

ధనకనకములు యెన్నైన నీకు-దారపుత్రులు సొగసైన యిండ్ల-
చనువున నొసగుదు-సంశయమేల-తనువు చిక్కగనేల దానవబాల ॥
అక్రమదనుజుల గొట్టి నీ-యాపదలను దలమెట్టి-
విక్రమమున బహు విఖ్యాతిగా విధి-శక్రాదుల బట్టముల నొసగేను ॥
వాజిగజాందోళికములు నీకు-వరమైన మణిభూషణములు-
రాజిగ నొసగెద రవతాళలేను వరత్యాగ-రాజాప్తుడ నేను ॥ అ ॥

సనకాదయః ॥ మాయా మోహకరీ ॥

వ॥ ఇటువలె వంచనగాబలికిన ప్రపంచనాథునిపలుకులువిని సైరింపక ప్రహ్లాద స్వామి పలుకుచున్నదియెట్టులనిన ॥

క॥ పామరులనుబలుకుముమురి-సామర్థ్యము లెల్ల నీవు సాగరశయనా ।
క్షేమకువనుజరణంబులు-నామనసుకుసాద్యునీవు నలినదళాక్షా ॥

వ॥ ఇటువలె బలికి తిరుగ శ్రీహరినిజూచి పలుకుచున్నదియెట్టులనిన ॥

౧౯. కేదారగౌళ—ఆది

పల్లవి

వారిజనయన నీవాడను నేను-వారిజానన బ్రోవు ॥ వా ॥

అనుపల్లవి

సారెకు మాయా సాగరమందు-సేరకమునిగే నేమము లేదు ॥ వా ॥

చరణములు

ధనకనకములను-దారపుత్రులగై-కొని మనువను రవి-తనయుడగాను ॥
వాజిరథములను-వారముగై కొని-రాజులడచు పార్థ-రాజు నేగాను॥ వా ॥
నీజపములు నవ-నిధులా త్యాగ-రాజవినుత యీను-రాసల దగలను ॥

క॥ ఏపాటిభవసుఖంబులు-నీపాదసరోజభక్తి నిజముగనిమ్మా ।
కాపాడునీవు భక్తుల-వ్యాపారము సేయలేక వేసారితినా ॥

వ॥ ఇవ్విధంబున సకలమైన యైహికభోగాదులయందు నిస్పృహభావంబునబలికి మరియు నాత్మజ్ఞానానందమయుండగు ప్రహ్లాదుండు శ్రీహరినిజూచి పలుకు చెట్టులనిన॥

క॥ తోపికచేతను వెలిగడి-యీపంచాత్మకపు మేను నీలోకంబున ।
ప్రాపను కొనదేమదినీ-కాపట్యము లెల్ల దెలుసు గదలను సుమ్మీ ॥

౨౦. దేవగాంధారి—ఆది

పల్లవి

తనలోనే ధ్యానించి-తన్మయమే కావలెరా ॥ త ॥

అనుపల్లవి

తనగుహాలో దానుండే-తాపును దెలియగవలెరా ॥ త ॥

చరణములు

నీమర్మ మాక్షణమే-నిశ్చయమై తెలుసునురా ॥ త ॥
ఏననుమాయా వేళ-నేవంకో తెలియదురా ॥ త ॥
తొలికర్మమే బలము-తోయకూడదు విధికి ॥ త ॥
ప్రకృతిస్వభావములు-ప్రజ్వలించుచునుండు ॥ త ॥
లక్ష్యము జేయరు మదిలో-లక్షాంతరములకైనా ॥ త ॥
మ్రింగినకల్లరు రుచుల-మేలుగ నేవారెవరు ॥ త ॥
భూతములైదును నీవు-పొరల జేయుచున్నావు ॥ త ॥
నిరవధిశయ్యపై నీవు-నిత్యానందము నున్నావు ॥ త ॥
శ్రీత్యాగరాజుని-చేబట్టి రక్షించేవు ॥ త ॥

వ॥ ఇవ్విధంబున బ్రహ్మజ్ఞాననిష్ఠుడై పలికిన ప్రహ్లాదునిజూచి పర బ్రహ్మమైన శ్రీమన్నారాయణమూర్తి పలుకువదిమెట్టులనిన ॥

సీ॥ మాయలదేహాభి-మానంబులజయించి । వర్ధిల్లువట్టినీ-వంటివాని ।
గనియభీష్టములిచ్చి-కరుణతో భువిచక్ర । వర్తిగా జేసి నే-వరములిత్తు ।

స్వల్పమై నట్టియా-స్వర్గభోగములకై । భువిలోన జపతపం-బుల నొనర్చు ।
కామ్యార్థులకు నేను-గలనైన గాను । దృఢను పామరులకే-పాటి వినుము ॥
బాలకతకంబు నీరాజ్యపాలనంబు । సల్పగాజూచితే గానిశమనగాదు ।
కొమ్మనీహృద్గతంబైన కోర్కెలెల్ల । స్వస్థచిత్తుండవై యుండు స్వపురమందు ॥

వ॥ జగదీశ్వరుండు తిరుగా బలుకునదియెట్టులనిన ॥

ద్వి॥ భవసుఖంబులు కోస-వడచు నీధరలోన । వనజపధ్యానపూ-జాదికర్మముల ॥
నొనరించుచు నుదగ్ని-నొకకాల నిలచి । ఘన వేషముల దాల్చి-గానందు జనుల ॥
గన నాసగొనదయ్య-కడు ధూర్తమైన । తనపు వారికియుంచి-తనము యెన్నటికి ॥
నిర్మలచిత్తులై-నిఖిలజ్ఞులైన । ధర్మకర్మ్యాముల-దప్పిలయించి ॥
దేహోశ వీడిని-దేహులైనట్టి । సోహంబనుచు మది-సొంపుమీరంగ ॥
ప్రబలు తానీవంటి బ్రహ్మనిష్ఠులకు । దెబగుబలుగగడి-దేరదుర్కొనుచు ॥
వలనీయెల్లని వరము-వరుసగానొసగి । యిలనుదైత్యేనుబట్టి-యిపుడు నేదునిమి ॥
యెల్లకాలము భూమి-నేలగాజేతు । గొల్లగావరము జే-కొనుము ప్రహ్లాద ॥

వ॥ ఈలాగున తనదయకు పాత్రుడని యెంచక నిర్దయునివలెనే పలికిన శ్రీహరిని జూచి ప్రహ్లాదుడు యత్యంతదీనుడై యానందబాష్పధారాసిక్తకపోలుండై పలుకునది యెట్టులనిన ॥

క॥ దీనార్తి భంజనుండని-యీనాడే కీర్తి నీకు నబ్బెనుగదవే ।
నీనోము నేయువాడని-శ్రీనాయక నాపైని జింతయు లేదే ॥

వ॥ ప్రహ్లాదస్వామి తిరుగా బలుకున దెట్టులనిన ॥

క॥ కద్దని నమ్మిన భక్తుల-బద్దునగని నీదు మనసు పాకంబగునే ।
సద్దయుడవై తివైనను సద్దన్నపు మీదివెన్న చందురుపునే ॥

క॥ వంచన సేయుకు నాయెడ-గొంచతనంబదియు నీకు గోదండధరా ।
మంచిదినీనడతలు వ-ర్ణించెదవినునిర్మలాత్మ నీరజనయనా ॥

వ॥ ఈలాగున శ్రీహరిగుణానుభవంబులను ప్రహ్లాదుండు వర్ణించునది యెట్టులనిన ॥

౨౧. నాగగాంధారి—చాపు

పల్లవి

ఓరామరామ సర్వోన్నత నీ కిపు-డోరవచన యేలరా ఘృణాకర ॥

అనుపల్లవి

వేద శిరములెల్ల-నాదరణతో నీ-వే దైవమని నమ్మితిమే నమ్మితి ॥

చ ర ణ ము లు

పెద్దలైనవారి-యొద్దనే సత్యము-కద్దని నమ్మితిని సమ్మతిని ॥ ఓ ॥

బంధురత్నమా దయా-సింధు నీవని సత్య-
సంధుడ వనుకొంటిని రమ్మంటిని ॥ ఓ ॥

భరతుచర్య సహా-చరునితో నిండారు-గరగుచు బలికితివే-కాచితివే ॥
సతిమాటలు సదా-గపిజు చేవిని స-మ్మతిని గాగిలించిన శుభానన ॥
మునుభక్తకోటులు-గొనియాడ నీపు-వారల బ్రోచినది లేదా మరియాద॥
ఈజగతిని త్యాగ-రాజుని బ్రోచుట-కీజాల మికతాళను నీవేళను ॥ ఓ ॥

వ॥ ఇవ్విధంబున గనులుకలంగగ నంతరంగముకరంగగ బలికిన ప్రహ్లాదునిజూచి కపటప్రి చిరునవ్వలయ శ్రీహరి పలుకునదెట్టు లనిన ॥

చ॥ కపటపునవ్వుగాను జర-కాలములిం ద్రియనిగ్రహంబుచే ।
దప మొనరించువారలకు-దప్పక భోగములింద్రసౌఖ్యముల్ ।
అపరిమితాపదల్ మదిని-నార్చుచు ధైర్యము సేయునీదుపై ।
గృపగలవాడనైతి బహు-కీర్తిగ సంపదలీకదీరు నే ॥

వ॥ తిరుగ శ్రీహరి కపటవాక్యములు పలుకుదెట్టులనిన ॥

క॥ నీకోకమర్మము దెల్పెద-లోకులకరుదైన నిధుల లోకువనేతుఁగా ।
చేకొనుమూచ నెదదూరము-గాకోర్కెలు నాదు పనులు నానావిధముల్ ॥

వ॥ ఈలాగున నెడబాయదలచి పలికిన శ్రీహరివాక్యములనువినగానే ప్రహ్లాదుం
డతి వ్యసనాక్రాంతుండై పలుకున దెట్టులనిన ॥

క॥ ననవలెననువార్తలువిని-కనులను బాష్పములురాల గడుదుఃఖముతో ।
వనరుహనయనునిజూచుచు-దనుజార్భకుడలరుకొన్న తెరియెట్లన్నన్ ॥

ద్వి॥ ఏయాలిసుతులకై-యెవరిపైకములకు । నాయాసమున తపం-బమరజేసితిని ॥
ఏశత్రువర్గాల-కే రాజ్యములగోరి । యాసించి జేతపం-బమరజేసితిని ॥
ఏదేవతలగోరి-యేజలంబులలోన । ప్రాదేశపుక్షీయై-ప్రార్థించుకొంటి ॥
ఏయాపదలను నే-నెరిగి తాళితిని । మాయావిలాసనా-మది నెరుగ లేవ ॥
వినుసుఖదుఃఖముల్-విశ్వమంతయును । నినువినాయెవ్వరే-నిఖిలభావజ్ఞ ॥
న్యాయమా నీకును-న్యాపదేశముగ । బాయనెంచుమమాట-బల్కితివిపుడు ॥
తాళదుయీమాట-తాళదేమనకు । వేళగాదిది వేద-వేద్యప్రముఖ్యదను ॥

క॥ ఎడబాయుదలచినాపిక-విడువను నాతండ్రి నిన్ను వేపురుమదిలో ।
జడియక నీపదయుగములు-దడసేయక కట్టివేతు దాగను నేనుగా ॥

౨౨. మధ్యమావతి—ఆది

పల్లవి

శ్రీరామ జయరామ-శృంగార రామ ॥ శ్రీ ॥

చరణములు

గారవమున బ్రోవు-కరుణాసముద్ర ॥ శ్రీ ॥
నాలోని జాలి నీ-కేల తోచదురా ॥ శ్రీ ॥
మనసిచ్చి నాతోను-మాటాడే దెపుడు ॥ శ్రీ ॥
తాళ నీవేళ నిక-తాళమా రామ ॥ శ్రీ ॥
బలిమిని వలచితే-చలమా ఓరామ ॥ శ్రీ ॥
ఈసౌఖ్య మీభాగ్య-మెందైన గలదా ॥ శ్రీ ॥
జపమేమొ తపమేమొ-యపరాధమేమో ॥ శ్రీ ॥
పంకజనయన నా-కుంకుమ నీవే ॥ శ్రీ ॥
అవనిజాధిప నా సొగ-సెవరిదె రామ ॥ శ్రీ ॥
నీవు నిమిషము లేని-భావుక మేలే ॥ శ్రీ ॥
తోషింప కెన్నాళ్లు-తోచునే రామ ॥ శ్రీ ॥
ఎల్ల సౌఖ్యములు మన-సొల్లదే రామ ॥ శ్రీ ॥
పాయగా మేను సగ-మాయెనో రామ ॥ శ్రీ ॥
ఈయంద మీచంద-మెందైన గలదా ॥ శ్రీ ॥
కూర్చి వెతలార్చి కడ-తేర్చవే రామ ॥ శ్రీ ॥
మిక్కిలి మ్రొక్కి చే-జిక్కితి రామ ॥ శ్రీ ॥
రాజిల్లు శ్రీత్యాగ-రాజాధి వినుత ॥ శ్రీ ॥

వ॥ అంతట ప్రహ్లాదస్వామి తనలోతానే స్వరూపమెఱింగి యపరోక్షసాక్షాత్కారమైనందున నజ్ఞానజనితమైనజాలి నికజెందనేలనని ధైర్యావలంబజలధిలో నీదుచు బలుకుచ నిట్లనియె ॥

క॥ ఇంతటిభాగ్యముగల్గగ-జింతలచేజిక్కనేల శ్రీహరియనుచున్
అంతఃకరణంబునజగ-మంతయుహరిమయమనెంచి యమరగబలికెన్ ॥

సీ॥ వెన్నయుండగనేతి-వెసనంబువడనేల । వన్నముండగజొన్న-యంబలేల
తల్లుండగనుతునక-దాదివెసనంబేల । దివ్యదాదలిసిన తత్వమేల ।

వ్యాధిహీనులకరి-వైద్యుని చెలిమేల । స్వధనంబులుండబం-గారంగ మేల ।
పన్నినీవనువాని-కమరభేదంబేల । ధీరులకై రిటి-దిగులుకేల ॥
నాదుభావంబు నీకించినన్ను బ్రోవు । మన్ననిమాంపలేనికయుత్రమేమి ।
నీవు నాయొద్దనుండు కంటే నిండుసుఖము । త్యాగరాజాధిపనీకటాక్షంబెచాలు ॥

౨౩. బిలహరి—చాపు

పల్లవి

సరసీరుహనయన నీకటాక్షమే-చాలు సజ్జనజీవన ॥ స ॥

అనుపల్లవి

మీనమర్కకులకా-మించి కన్నట్లు-దానవిమాలలకను-దయజూచినట్లు ॥

చరణములు

సాధుసంగతి నేను-సలిపినయట్లు-మాధుర్య భోజన-మటు జేసినట్లు ॥ స ॥
ధనకనకములెల్ల-దగిలినయట్లు-దినమును రాసుఖ-దీరినయట్లు ॥ స ॥
సింహాసనమున-జెలగిన యట్లు-బ్రహ్మేంద్ర పట్టాను-భవమందినట్లు ॥ స ॥
నాల్గొక్క పవి భువ-నము లేలినట్లు-కల్గు కులములెల్ల-గడతేరినట్లు ॥ స ॥
రాజీవ భవనుత-రమణీయ చరిత-రాజిల్లు శ్రీత్యాగ-రాజాది వినుత ॥

వ॥ ఇవ్విధంబున నతిధైర్యశక్తిగల పలుకులపలికిన ప్రహ్లాదునిజూచి అత్యంత దయతో నతనినిజభక్తిమార్గంబు లోపలకల్ల దెలియుటకై శ్రీహరి పలుకనదొట్టులనిన॥

క॥ నీవద్దను నేనుండగ-నీవలనను చేయు లేమినిర్మలచిత్తా ।
భావము నాతో దెల్పుము-కావలసినకోర్కెలొసగి కాపాడెదను ॥

వ॥ ఇటువలె సాదరుండై పలికిన శ్రీమన్నారాయణమూర్తిని జూచి అత్యంత సంతోషంబున నానందాశ్రుపరిపూరితలోచనుండై గద్గదకంఠుండగుచు ప్రహ్లాదమూర్తి పలుకదొట్టులనిన ॥

క॥ ఎన్నిన నాకోర్కెలువిను-బన్నగశేసామ్ము జెట్టి పరిమళములచే ।
మిన్నైన నేనువలదు చు-కన్నుల నీజూచిచూచి కొలముగడుతును ॥

౨౪. వరాళి—చాపు

పల్లవి

వద్దనుండేదే బహుమేలు-వారిజాక్ష ॥ వ ॥

అనుపల్లవి

అద్దంపు మోముగల రంగ-అనుపమ మోహనాంగ ॥ వ ॥

చ ర ణ ము లు

బంగారు పూల బూజింతు-బాగుగ నిన్ను సేవింతు-
శృంగారించి కౌగిలింతు-చేరి నే నిన్నారాధింతు ॥ వ ॥
ముంగల నే నటియింతు-ముద్దుమాటల దేలింతు-
సంగీతము వినుపింతు-సారెకు నే సంతోషింతు ॥ వ ॥
సత్తమాత్రమా నీయందు-చిత్తముగాని పోదెందు-
తత్తరము దీర్చుకొందు-త్యాగరాజ సులభుడందు ॥ వ ॥

వ॥ ఇవ్విధంబున బలికిన పలుకులు విని శ్రీహరి ప్రహ్లాదుని నిజభక్తి గలహృదయాభిప్రాయంబు దెలియ బలుకు చుండెనట్టులనిన ॥

క॥ అంక మొసంగితి నాసుర-శంకల నధిగమింతు నంటి సంపదలోసగే।
యింకొకొ నాదను మెట్లా-సంకేతము దెల్పు రాత్రి చరవరతనయా ॥

వ॥ ఈలాగున బలికిన శ్రీహరిని గనుంగొని ప్రహ్లాదస్వామి తనహృదయగతమగు సంకేత మెరింగించు మార్గంబెట్టులనిన ॥

క॥ తీరదలంకరించక-తీరగ నుతియింపలేక దివ్యాన్నంబుల్ ।
తీరగ తినిపింపక నే-తీరదు నీకిక ప్రహ్లాదనాధారా ॥

౨౫. సావేరి—ఝంప

ప ల్ల వి

తీరునా-నాలోని దాహ ॥ దీ ॥

అ ను ప ల్ల వి

సారమౌ నీ పాద-సారసము నాదుహృద-
యారవిందమున బెట్టి-కట్టుకోక ॥ దీ ॥

చ ర ణ ము లు

కమ్మవిల్తుని గన్న-కాంతిగలిగిన హారే-
ముమ్మారు పా లన్న-ము భుజింప బెట్టి-
కమ్మనివిడెంబొసగి-కడురత్నములు మెరయు-
తమ్మపుటికను బట్టి-తానిపుడునిలువకను ॥ దీ ॥
అనుదినము నీదు పా-దాబ్జములనొత్తుచును-
కనకమయమౌ సురటి-కరమునిడి విసరి-

ఘనమైనఫణితల్ప-మునను౦చిపాడుచును-
గనులార సేవించి-కాలములగడపకను ॥ ది ॥

రాజాధిరాజ సుర-రాజవందిత పాద-శ్రీజానకీరమణ-శృంగార జలధి-
రాజధరుడగుత్యాగ-రాజపూజితుడనుచు-
రాజిల్లునీకీర్తి-రాజిగాబాగడకను ॥ దీ ॥

వ॥ ఇవ్విధంబున ప్రహ్లాదుండు తననిజహృదయమర్మంబుదెలిపి మరిన్ని శ్రీహరిని జూచి పలుకువదియెట్టులనిన ॥

ఉ॥ పున్నమనాటిచందురుని-బోలుముఖంబునజూచిచూచియో ।
తన్నగణాయియోదినుజ-భంజన నన్నెడబాయకంచుదా ।
బన్నగ వేడుకొంచునిజ-భక్తినినిమ్మనిజాలిజెందుచున్ ।
గన్నుల నీరుతోనసుర-కాంతజుడావారి సేవసేయగన్ ॥

వ॥ ఇటువలెబలికి యూరకున్న ప్రహ్లాదునిజూచి శ్రీహరి పలుకువదెట్టులనిన ॥

క॥ ముందటిభక్తుడునీవని-ముందర నేఖ్యాతి గాను మోదముతోడన్ ।
అందరుపల్కగజేసితి-నిందునినీకన్నభక్తు లెవ్వరుగలరే ॥

వ॥ ఇవ్విధంబున బల్కిన శ్రీమన్నారాయణునిజూచి యిదిమహామహిమచు దెలిసి పలుకువదెట్టులనిన ॥

క॥ స్వర్ణమయాంబరగిరివర-వర్ణాభయహస్తమత్త వారణశరణా ।
కర్ణింపుము నామనవిసు--వర్ణునివలెభక్తినిమ్ము వదిమారులకున్ ॥

వ॥ ఇటువలె వైనతేయునివలె బరిచారకభక్తినివ్వమనిన ప్రహ్లాదునిజూచి శ్రీమన్నారాయణుండు పలుకువదెట్టులనిన ॥

క॥ అజశక్రాదులెఱుంగని-నిజభజనపథంబుదెలిసి నిశ్చయమనుచున్ ।
గజవరదుడుతాచించిస-హజమునప్రహ్లాదుజూచి యమరగబలికెన్ ॥

సీ॥ పరిపమానమునిన్ను-సల్పంగబూనితే । బరిచారకము సేయ-బ్రతుకుదేల ।
నేర్పైనదృఢభక్తి-నేనిరుంగగలేక । యున్నగానీనిజం-బెందు లేదు ।
వలువయింద్రునికైన-నాదివ్యరూపంబు । గనదూరమైయుండు-గానిధరను ।
నీస్నేహరజ్జుచే-నిండారుతగిలినే । నీకువశ్యుడనైతి-నిర్మలాత్మ ॥
సత్యగుణభక్తిపుడు నేసాక్షిగాద । నీవుపలుమారువడుగంగ నీతిగాదు ।
యాశ్యమైనట్టి యధికారమడుగవయ్య । ఖ్యాతిమీరంగ నొసగెద బ్రీతితోను ॥

సనకాదయః ॥ రాజన్ పతి గురురయం ॥

వ॥ ఈలాగున బలికిన శ్రీమన్నారాయణునిజూచి ప్రహ్లాదుండు పలుకునదెట్లనిన॥

క॥ ధర్మార్థకామమోక్షము-ధర్మాంబరతనకుగలుగు భక్తియునలెనే ।
కర్మంబులెల్ల దొరుకును-నిర్మలముగుభక్తినిమ్ము నిన్నేగోరుదున్ ॥

శ్లో॥ నాస్థాధర్మే నవసు నిచయే నైవ కామోపభోగే ।
యద్యద్భవ్యం భవతు భగవన్ పూర్వకర్మానురూపం ।
ఏతత్ప్రార్థ్యం మమ బహుమతం జన్మజన్మాంతరేపి ।
త్వత్పాదాంభోరుహయుగగతా నిశ్చలాభక్తిరస్తు ॥

వ॥ తిరుగ ప్రహ్లాదస్వామి పలుకునదెట్లనిన ॥

క॥ తెగనాడుమాటలెందుకు-నగధరసరివారిలోన నగుబాటుగదా ।
నగలెల్ల జూపినాయెడ-బగసేయుటకేమిఫలము భక్తాదీనా ॥

క॥ నాలోనిజాలిదెలిసియు-నీలాగుబరీక్ష సేయ నేలా మేలా
చాలాధర్మముగాదిక-బాలించరవేగనన్ను భావజజనకా ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదుండు అత్యంతజాలిచే శ్రీహరినిజూచి మరియు బలుకున దెట్లనిన ॥

౨౬. సావేరి—ఝంప

పల్లవి

రామాభిరామ రఘురామ ఓరామ ॥ రా ॥

అనుపల్లవి

తామసము యేల సీ-తామనోరమణ ॥ రా॥

చరణములు

కుగసేయుటెల్ల నా పాలా నీదు-వగలేని విడజాలవు గజేంద్ర పాలా ॥
నీసొమ్ము నే నడుగలేదు నిందు-మానసమా ప్రపంచమందాసలేదు ॥
ఆస నీయెడ దనకుబోదు నిజ-దాసరక్షక నినువినా గతియులేదు ॥ రా॥
నీసరి సమాన మెవరిలలో రామ-నీరజదళాక్ష చిక్కితిరా నీవలలో ॥
శ్రీపతె నను మరువతగునా యిది-పాపమేగాని యెడబాయ మనసగునా॥
ఆజానుబాహుకరమీరా శ్రీత్యాగ-రాజునిభవాబ్ధి దాటించి పరమీరా॥

వ॥ ఇవ్విధంబున బలికిన ప్రహ్లాదునియొక్క యంతరభక్తిమార్గమును దెలియుటకై శ్రీహరి పలుకునదియెట్లనిన ॥

క॥ గౌరవమనిలాఘవమని-పారకు నెంచేటివడత సమ్మతిగానే ।
వారము సమమైనడిచే-వారిని నే నెరుగజాల వసుధాస్థలిలోన ॥

క॥ ఆభారతీశుకై వస-దా భేదబుద్ధినెల్ల దత్త్వానుభవం ।
భేదభక్తిచిత్తయుతమౌ-యాభక్తికి గట్టుబడుచు నతడే నేడున్ ॥

వ॥ ఇవ్విధంబున బలికిన శ్రీహరినిజూచి ప్రహ్లాదుండు తన యంతరానుభవంబు దెలియజేయునదెట్టులనిన ॥

క॥ అందరిలో పలనీపై-నందార్చితనాదు మనసు నళినదళాక్షా ।
ముందు నెరుంగగ లేదా-సుందరలోకోపకార సుద్గుణ గాకన్ ॥

౨౭. మోహన—ఆది

పల్లవి

దయరాని దయరాని-దాశరథి రామ ॥ ద ॥

చరణములు

వివరింప దరమా రఘు-వీరానందమున రామ ॥ ద ॥
తలచితే మేనెల్ల-బులకరించీని రామ ॥ ద ॥
కనుగొన నానందమై-కన్నీరు నిండీని రామ ॥ ద ॥
చరణ కౌగిలి వేళ-జెలగి మైమరచీని రామ ॥ ద ॥
చెంతనుండగ నాదు-చింతలు తొలగీని రామ ॥ ద ॥
ఆసించు వేళ జగ-మంత తృణమయ్యీని రామ ॥ ద ॥
శ్రీత్యాగరాజుని-చెలికాడు నీవే రామ ॥ ద ॥

సనకాదయః ॥ పథిపథికమ ॥

వ॥ ఈలాగున స్వానుభవంబు దెలిపిన ప్రహ్లాదునిజూచి యంతరాంతర మర్మములు దెలియవలయుటకై శ్రీహరి పలుకువ దెట్టులనిన ॥

ద్వి॥ పంతముసాధింప-బలికేవుగాని । యంతకు నేపాత్రు-డని యెంచవలదు ॥
నిన్నువంటిమనసు-నిశ్చాత్మకుండు । అన్న నీవెరుగవా-యసురేశతనయ ॥
అబ్బబ్బ నీయొక్క-యంతరంగమును । గొబ్బున దెలియంగ-గూడలేకను ॥
బాలకనిలోని-భావమిట్లనుచు । నీలోకులకు నీవు-నెరిగింపుమిపుడు ॥

వ॥ ఈలాగున శ్రీమన్నారాయణుండవగా విని యిక దీరదని ప్రహ్లాదుండు తన మనోభావంబు నెరిగింపజేయు మార్గం బెట్టులనిన ॥

ద్వి॥ పారపారకు నా-మనోరథంబులను । నీరజలోచన-నిజముగా వినుము
పంకజములకెల్ల-భానుచందమున । నింకనుగలవల-కిందు చందమున ॥

మానియామగువకు-మగని చందమున । దీనజనావన-దేవదేవేశ ॥
తనకు నీవటు గాద-ధరను తారమణ । మనసిజలావణ్య-మంజుళవదన ॥
వలచుచు నేనొక్క-వరమడిగెదయ్య । సలలితగుణబృంద-సాధుహృత్సదన ॥
పరమపావన నామ । పాపౌఘశమన-శరణనుదయజేసి-కావవే కృష్ణా ॥

౨౫. యదుకులకాంభోజి—ఆది

పల్లవి

దయ సేయవయ్యా స-దయ రామచంద్ర ॥ ద ॥

అనుపల్లవి

దయను కొంచెమైన నాడు-వలచుచున్న సీతా సుఖము ॥ ద ॥

చరణములు

క్షితినాథులరాకయు స-మ్మతి లేక శ్రీసాకేత-
పతి రాడే యనవచ్చునంటే-సతికి గల్గినానందము ॥ ద ॥

చెలియరో నావలె నాథునకు-గలరేమో రాలేదని జాలి-
దెలిసి మ్రొక్కు-కోబ్రోవు వేళ-బలిమిని నెదురైన సుఖము ॥ ద ॥

కొంచెమా రూపమా విల్లు-వంచనూడక పోనోయని-
ఎంచి జాలి జెంద ఘును-బెంచి కనిపించినట్లు ॥ ద ॥

ఎట్టివారికైన దొరక-నట్టి జనకజను బొట్టు-
గట్టి కరము బట్టు వేళ-కాంతకున్న సుఖము తనకు ॥ ద ॥

కోరినవారలను నే-నీరీతి బ్రోతునని సభ-
వారలకు దెలియ జేయు-దారి త్యాగరాజునకు ॥ ద ॥

వ॥ ఈలాగున సీతాభక్తి నిత్యమనుచు ప్రహ్లాదుండు శ్రీహరిని జూచి తనమదిలో నీశ్వరుండు మానాభిమానంబులేని పరవస్తువని తెలిసి శపథంబు చేయుచున్నదియెట్టులనిన॥

క॥ వేడెద మ్రొక్కెదనను దెగ-నాడక శపథంబు వినుము నారదగురు వా ।
నాడుపదేశించినదే-పోడిమిగా సత్యమైతె బోరాడకురా ॥

వ॥ ఈలాగున బలుకుచు దిరుగా ప్రహ్లాదుండు ॥

క॥ తల్లిని గను పుత్రుని వలె-నుల్లము నానందమంది యోహోయనుచున్ ।
ఝల్లున తనలో హరిపద-పల్లవముల ప్రాణహరియు బాహుల బట్టెన్ ॥

సనకాదయః । భవాబ్ధియంతి ॥

వ॥ ఇవ్విధంబున బాధాక్రాంతుఁడైన పరమభాగవతాగ్రేసరుండును భక్తవారిధి చంద్రుండును బరవశుండునగు ప్రహ్లాదునిఁ జూచి శ్రీమన్నారాయణమూర్తి యేమి సేయుచున్నాఁడనిన ॥

క॥ పంకజనేత్రుఁడు భక్తవ-శంకరుఁ డాద్యంతరహిత శాంతాకారుం ।
డంకమునను౦చి ప్రేమను-గంకణములు ఘల్లనంగ గాఁగిటఁ జేర్చెన్ ॥

స న కా ద యః ॥

శ్లో॥ యది హాస్య ప్రీతాఖ్యాతః న కుర్మి సదృశం ప్రియం ।
ఏష సర్వస్వ భూతస్తు పరిష్వంగో హనూమతః ॥

వ॥ అంతట శ్రీహరి ప్రహ్లాదునుపలక్షించి పలుకునదెట్టులనిన ॥

క॥ జ్ఞానము వైరాగ్యము వి-జ్ఞానము సద్భక్తి సమము గానుభవునిసే ।
గానముల్లోకములో-మాన్యునినినుగంటినీస మానంబెవరే ॥

ద్వి॥ వినవోయి ప్రహ్లాద-విమలాంతరంగ । వినగోరి నీపల్కు-వివరంబుగాను ॥
చలమున వాదంబు-సల్పితి నిపుడు । సలలితమతుడైతి-సంతోషినైతి ॥
నీకోర్కు-లెల్లను-నిజముగ గల్గు । నేగోరుచును శెల్ల-నెర వేరనిపుడు ॥
సుఖమున వర్ధిల్లు-సుర వైరితనయ । అఖిలాండముల నేలు-మాచంద్రసూర్య ॥
స్థాయిగా విలసిల్లు-సానందముగను । హాయిగానుండు నీ-వారోగ్యమునను ॥

వ॥ ఇటువలె తనస్వాభీష్టములనొసంగిన భక్తపరాధీనుని బరమపురుషుని జరాచరరూపుని శంఖచక్రాంకితాజానుచతుర్బాహుని పుండరీకాయతాక్షుని పురాణపురుషుని శరణాగతవత్సలుని జగన్మోహనాకారుని దివ్యతేజోమయుని దివ్యపీతాంబరవనమాలాధారుని ఆదిమధ్యాంతరహితుని అఖలజగత్పూజ్యుని ఆత్మారాముఁడగు శ్రీమన్నారాయణమూర్తిని ప్రహ్లాదుండు షోడశోపచారములచే బూజించుచు బ్రహ్మానంద పరవశుఁడై పలుకునది యెట్టులనిన ॥

రా. భైరవి—ఆది

పల్లవి

ఆనందమానందమాయెను-బ్రహ్మానంద-నిత్యానంద-సదానంద-వర ॥

అనుపల్లవి

ఆనందమానందమానందమానందమాయెను ॥ ఆ ॥

చరణములు

శ్రీరామ నే ధన్యుడనైతిని ఆనంద-నీరధిలోన నీదనైతిని రామ-
సారెకు నీవాడని-పేరు గలుగనైతి ॥ ఆ ॥

ఆనాటిమొదలు నిన్ను వేడితి-దుష్టమానవుల చెలిమి వీడితి నా-
మానమే నీకు భార-మనుచును దలచితి ॥ ఆ ॥

పాపములకు భయమందితి హృ-త్తాపములెల్ల చల్ల జేసితి రామ-
నీపాద మురమున-నుంచి ధ్యానించగ బ్ర॥ హ్మా ॥

కలికి యాసలు గోసినారము యీ-కలికి బ్రతుకు నామసారము యిట్లు-
పలికి పల్కి తొలగి-బాయ విచారము ॥ ఆ ॥

ఇలలో సుఖము లేమాయెను యింకే-
కలగన్న భాగ్యచందమాయెను నిన్ను-
కొలిచి ధ్యానించి తెలుసు-కొంటి నీమాయను ॥ ఆ ॥

నీ యందమును గని సొక్కితి నెర-శాయని ప్రేమచేత జిక్కితి నా-
ప్రాయములెల్ల నీ-పాలు జేసి మ్రొక్కితి ॥ ఆ ॥

నలువకైనను నింద్రునకైనను జంద్ర-కలను ధరించువానికైనను రామ-
దలచినదెల్ల జెప్పతరమా-నోటికిరాదు ॥ ఆ ॥

అన్యముగా జూడదోచెనా గనుక-ధన్యోహమని పల్కరోచనా మూ-
ర్ధన్యులైన భక్తాను-ధ్యాంత విరోచనా ॥ ఆ ॥

రాజస గుణములను మానితి రామ-నిజపనులను మది బూనితి త్యాగ-
రాజు చేసిన పుణ్య-రాశి యని యెంచితి ॥ ఆ ॥

వ॥ ఈలాగున బరవశుండై పాడుచు మంగళము బాడునదెట్లులనిన ॥

మంగళము.

30. ఘంటా—ఝంప.

పల్లవి

జయమంగళం నిత్య శుభమంగళం ॥ జ ॥

అనుపల్లవి

కరుణారసాలయాయ-కామారివినుతాయ-తరుణారుణాభ-సుందరపదాయ-
నిరుపమశరీరాయ-నిఖిలాగమచరాయ - సురవినుత చరితాయ - సుంద
రాయ ॥ జ ॥

చరణము ౪

కుందసుమరదనాయ-కుంభజసుగేయాయ-
మందరాగధరాయ-మాధవాయ-
కందర్పజనకాయ-కామితసుఫలదాయ-బృందారకారాతి భీకరాయ ॥
సర్వలోకహితాయ-సాకేతసదనాయ-నిర్వికారాయ మా-నితగుణాయ-
సార్వభౌమాయ పో-షితత్యాగరాజాయ-
నిర్వాణఫలదాయ-నిర్మలాయ ॥ జ ॥

చతుర్థాంకము సమాప్తము.

పంచమాంకము.

వ॥ ఈలాగున ప్రహ్లాదస్వామి శ్రీహరిని సేవించుచు ప్రపంచ మంతయు తృణముగా నెంచి స్తోత్రోత్సవానందమందుచుండగ శ్రీమన్నారాయణమూర్తి ఆతనిమనసు శోధింప బలుకుమార్గం బెట్టులనిన ॥

సీ॥ పాలసాగరమందు-బవ్వళించుటకన్న । భక్తునిహృదయంబు బాగయుండు ।
నలవికుంఠమునందు-నాటలక్ష్మియు కన్న । భక్తునిహృదయంబు-బాగయుండు ।
చంద్రసూర్యులయందు-సతతముండుటకన్న । భక్తునిహృదయంబు-బాగయుండు ।
రాజయోగులయంత-రంగరమ్యముకన్న । భక్తునిహృదయంబు-బాగయుండు ॥
అట్టినీచిత్తవేదిలోననిశముండు । నిన్నమాకాంతపైనావనిల్పినాను
వచ్చిప్రొద్దామొమరల నేవత్తుగాని । జాలిబడవద్దనను గావజాలలేక ॥

వ॥ ఇవ్విధంబున శ్రీమన్నారాయణమూర్తి తన్ను నెడబాయుటకై పలికినపలుకులు విని యాశ్చర్యభయశోకంబులచే ప్రహ్లాదుండు పలుకునదెట్టులనిన ॥

క॥ ఆనందాంబుధినీదగ-దానవమదగర్వహరుడు దాటుచబలికెన్ ।
వీనులజారుక్క నంగా-దీనతదనమదికిదోచి దిగ్గనలేచెన్ ॥

క॥ ఏమింటిమాటను వింటిని-యేమో నేజేయుకర్మ మెట్లో యనుచున్ ।
రాముని ముఖమును జూచుచు-నేమంబున నసురసుతుడు నేర్పున బలికెన్ ॥

వ॥ తిరుగా ప్రహ్లాదస్వామి పలుకునదెట్టులనిన ॥

క॥ నినుబాసినిమిషమోర్వను-దనువునుదలిదండ్రులన్న దమ్ములనొల్లన్ ।
గనుగొనుకలిమే చాలును-విన తానుతగమనవినుము విశ్వాధారా ॥

౩౧. రీతిగౌళ—చాపు

పల్లవి

నన్ను విడచి కదలకురా-రామయ్య వదలకురా ॥ న ॥

అనుపల్లవి

నిన్ను బాసి యర-నిమిష మోర్వనురా ॥ న ॥

చరణములు

అబ్ధిలో మునిగి శ్వాసమునను బట్టి-
యాణిముత్యము గన్నట్లాయె శ్రీరమణ ॥ న ॥
తరముగాని యెండవేళ గల్ప-తరునీడ దొరకినట్లాయె నీవేళ ॥ న ॥
వసుధను ఖననము జేసి ధన-భాండ మబ్బినరీతి గనుగొంటి డాసి ॥ న ॥
బాగుగ నన్నేలుకొమ్ము యల్ల-త్యాగరాజనుత తనువు నీ సొమ్ము ॥

సనకాదయః ॥

శ్లో॥ న చ సీతా త్వయా హీనా న చాహ మపి రాఘవ ।
ముహూర్త మపి జీవావో జలా న్మత్స్యావివోద్ధృతా ॥
శ్లో॥ న హి తాతం న శత్రుఘ్నం న సుమిత్రాం పరంతప ।
ద్రష్టుమిచ్ఛేయమద్యాహం స్వర్గం వాపి త్వయా వినా ॥

వ॥ ఈలాగున స్వామిని నరనిమిషమైన నెడబాయ దరముగాదని ప్రహ్లాదస్వామి
ని గనుంగొని శ్రీహరి తత్త్వబోధన చేయున దెట్టులనిన ॥

చ॥ తలచినధర్మముల్ వినుము-త్వాదృశ భక్త జనాంతరమ్మునన్ ।
వెలుగుచు నుందు నాకృతిని-మేల్మిగ బల్కుచు గోర్కలిచ్చుచున్ ।
జెలగుచరాచరంబులను-జేరితిలీలను నీజగాననీ ।
వలకొరకంగలేదుకని వచ్చెదవారిధిరాజకన్యకన్ ॥

వ॥ శ్రీహరి తిరుగ బలుకుచు వేంచేయున దెట్టులనిన ॥

క॥ రెండొకదినములపై నం-దుండక నే వత్తునను చు దురమునగనితా ।
నిండారుశాంతపరచుచు-నెండగురూపము నజూడ మెల్లన లేచెన్ ॥

వ॥ ఈలాగున నుపాయముగ బల్కుచు నాకలికి వేంచేయు శ్రీహరి హృదయంబె
రింగి ప్రహ్లాదస్వామి అత్యంత వేసనాక్రాంతుండై పలుకున దెట్టులనిన ।

క॥ వడిగా జనగాలాహల-ముడుగదుగ కుదిరి చూచు చాపలికగ్ ।
యుడుపతివదను ప్రహ్లా-దుడు తత్తరమందిచూచి దురమునబలికెన్ ॥

37. పంతువరాళి—త్రిపుట

పల్లవి

అందుండకనే వేగ-వచ్చేనని నాపై-నానబెట్టిపోరా ॥ అం ॥

అనుపల్లవి

మందరధర నీ-వాప్తులతో గూడి-మురచితేమి సేతునే ఓ రాఘవ ॥

చరణములు

కనవలెనను వేళ లేకుంటే కన్నీరు-కాలువగా బారునే-
ఇనకులాధిప నీవు రాను తాను సమ్మతే-నిల్లు వాకిలియగానే ఓ రాఘవ ॥
నిరుపమానద శయ్యపై లేకుంటె-నిమిషము యుగమౌనే-
పరమాత్మ నీవు గానక భ్రమసిన వేళ బరులునవ్వుటకౌనే ఓ రాఘవ ॥
పరమభక్తియు నా ప్రాయములెల్ల దనుజుల-పాలుగా బోనౌనే-
వరద శ్రీత్యాగరాజార్చిత పదయుగ-వారిధి ముందరనే ఓ రాఘవ ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదుండు ఆనబెట్టిపొమ్మన్న వార్తనువిని భక్తపరాధీనుండు గనుక నత్యంతహితవచనములుగా శ్రీహరి పలుకున దెట్లనిన ॥

క॥ ఆలాగుగాని వచ్చెద-బాలక చింతింపవద్దు భావమునిపై ।
లీలకుదనువందిందని-చాలానల్లాడునను చు సరగున వెడలెన్ ॥

వ॥ ఈలాగున బలుకుచు వేంచేసిన శ్రీహరిని దలచి అత్యంతదుఃఖసాగరమున నీదుచు కన్నీరులొల్కగ మైమరచి ప్రహ్లాదుండు పలుకుచెట్లనిన ॥

క॥ జరిగిన నాథునిగనియే-మరిదిక్కుల జూచి చూచి మాధవయనుచున్ ।
బరితాపమొంది మనసున-గరుణాకరు దలచితలచి కరగుచు బలికెన్ ॥

సీ॥ తల్లి చెంతనులేని-తనయునిచందంబు । హరిని గానక యుండ-నబ్బెదనటు ।
బతిని గానని సాధ్వి-పరితాపరీతిని । హరిని గానకయుండ-నబ్బెదనటు ।
భానుగానని చక్ర-వాకంబుచందంబు । హరిని గానకయుండ-నబ్బెదనటు ।
నింపుదాహప్రగోవు-నీరుగానని రీతి । హరిని గానకయుండ-నబ్బెదనటు ॥
సన్నిధివఫాలమున వ్రాసెనబ్జభవుడు । యెట్లు కాలంబు వేగింతు నేమి సేతు ।
హరిని జేరుట ధరలోన నాటలౌనె । కృష్ణ మేలాగు జూతునో శ్రీవిభుడు ॥

33. హుసేని—ఆది

పల్లవి

ఏమని వేగింతునే-శ్రీరామరామ ॥ ఏ ॥

అనుపల్లవి

ఏమని వేగింతు నెంతని సైరింతు-
నాముద్దు దేవుడు-నను బాసెనయ్యయ్యో ॥ ఏ ॥

చరణములు

పాలించి లాలించి పలుమారు కౌగిలించి-
తేలించినసుపర-దేశి సేయదో చెనే ॥ ఏ ॥

ఆడినముచ్చటనాదంతరంగమునిండ-
నీడు లేదనియుంటి-నిందాకసరివారిలో ॥ ఏ ॥

ఎడబాయక త్యాగరాజు నేలు శ్రీహరి తొల్లి-
బడలికలార్చినావై-బట్టినదితలచుచు ॥ ఏ ॥

సీ॥ ధనవంతుడై వెన్క-దారిద్రపరుడైతె । వంతుకన్నను దుఃఖ-మెందు లేదు
పరమ సాధ్వికి బతి-పరసతీప్రియుడైతె । వంతుకన్నను దుఃఖ-మెందు లేదు ।
జ్ఞానచిత్తవరువ-జ్ఞానశిష్యుడు గల్గు । టంతకన్నను దుఃఖ-మెందు లేదు ।
హరిని జూచినకన్ను-లన్యరూపము జూచు । టంతుకన్నను దుఃఖ-మెందు లేదు॥
యిన్ని కధికంబు హరిలేనియాశ్రీవంబు । నెట్లు సైరింతు హరిహరి యేమి సేతు ।
నన్ను నెడబాసియుండుట న్యాయమా నీ। యాదివిభులో నుతివరింపవచటలేరా ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదస్వామి అత్యంత వెసనాక్రాంతుండై మరియు బలుకున
దెట్టులనిన ॥

34. గౌళిపంతు—చాపు

పల్లవి

ఎంత పాపినైతి-నేమిసేయుదు హా-యేలాగు దాళుదు నే-ఓరామ ॥

అనుపల్లవి

అంతదుఃఖములను దీర్చు హరిని జూచి-
యెంతవారైనను బాయసహింతురే ॥ ఎం ॥

చరణములు

మచ్చికతో దాను-ముచ్చటాడి మోస-బుచ్చియేచమది-వచ్చెనే కటకటా॥
ఆసమించి యా-యాసబడను విధి-వ్రాసెనా నా ముద్దు-వేసుని గానమే ॥

సేవజేయుటే-జీవనమనియుంటి దైవమా నాపాలి భాగ్యమిట్లాయెనె ॥
రాజిల్లు శ్రీత్యాగ-రాజు తా బొంగుచు-
బూజించు శ్రీరఘు-రాజెందు లేనందు ॥ సే ॥

వ॥ ఇవ్విధంబున బాహ్యరాని ఖేదంబున బలువిధంబుల మొరలనిడియు శ్రీహరిని గానక అఖండ సచ్చిదానంద స్వరూపుండైన శ్రీమన్నారాయణమూర్తి సతతంబు నివాసంబు జేయుతావును యోచించునది యెట్టులనిన ॥

శ్లో॥ నాహం వసామి వైకుంఠే న యోగి హృదయే రవౌ ।
మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద ॥

సీ॥ కరములనర్చించి-కనులార సేవించు । వరధీరులందు శ్రీ-వరదుఁడుండు ।
నెరియశృంగారించి-నెయిపాలు త్రావించు । నిర్మలాత్ములయందు-నిలిచియుండు ।
కమ్మనివిడెమిచ్చి-కౌగిలించుకొనెడు - భక్తులంకమునందు-బండియుండు ।
సగుణరూపంబెత్తి-సార్థకంబిడయించు । చెలియపెద్దలనొద్ద-దేవుఁడుండు ॥
అనుచు ప్రహ్లాదుఁ డీమర్మమన్ని దెలిసి । కనులబాష్పంబు ప్రవాలంగ గరగికరగి ।
తన్ను నెఱబాసినదిచూచి తాళలేక । హరిని వెదకుచు వెసలసేయార్తినొందు ॥

వ॥ అంతట ప్రహ్లాదుండు పరమభాగవతోత్తములయందు శ్రీహరి నిత్యనివాసంబై సత్యంబుగానుండునని తత్తరంబున శ్రీహరిగుణములను గట్టిగా మొరలిడుమార్గం బెట్టులనిన ॥

38. కేదారగౌళ—ఆది

పల్లవి

ఓజగన్నాథాయని నే బిలచితే-నోయని రారాదా ॥ ఓ ॥

అనుపల్లవి

రాజీవ నయన-రాకేందు వదన-రాజిల్లు సీతా-రమణి హృత్సదన ॥

చరణములు

ఇదివేళ గాదు-యికతాళ బోదు-మదిని నీవేగాని-మరి గతిలేదు ॥ ఓ ॥
ఇరవొందరాక-యింకపరాకా-దొరనీవేయని-లోపికగాక ॥ ఓ ॥
లాలించురాజా-రవికోటితేజా-లీలావతార పా-లితత్యాగరాజ ॥ ఓ ॥

వ॥ ఈలాగున ననేకవిధంబుల మొరలిడగా శ్రీహరికనబడలేదని యాభక్తజనుల జూచి ప్రహ్లాదుండు అత్యంతదీనుండై వివరముగా నడిగె నెట్టులనిన ॥

క॥ ఆగమానుసారిని గానక-వేసార్గతమంగమునిగి వెతఁజెందుచుఁదా ।
తన లేక బాష్పమొల్కగ-ననురార్భకుఁడల్లవారి నడుగను వెడలెన్ ॥

3౬. యదుకులకాంభోజి—ఆది

పల్లవి

చెలిమిని జలజాక్షుగంటే-జెప్పరయ్యా మీకు ॥ చె ॥

అనుపల్లవి

పలుమారు మ్రొక్కెదను దయతో-బలుకరయ్యా ఎంతో ॥ చె ॥

చరణములు

శరచాపము గరమున నిడి-మెరయునయ్యా యెంతో-
కరుణారసము నిండిన-కన్నులయ్యా ॥ చె ॥
చూడజూడ మనసు కరగె-సుముఖుడయ్యా భక్తుల-
జాడదెలిసి మాటలాడే-జాణుడయ్యా ॥ చె ॥
శృంగారుని బాసి మేను-చిక్కెనయ్యా హరి-
చెంగటమున్నే నామది-జిక్కెనయ్యా హరి ॥ చె ॥
నాలోని జాలిని బల్క-జాలనయ్యా హరి-
మీతో మీరే తెలిసి మర్మ-మీయరయ్యా హరి ॥ చె ॥
త్యాగరాజ సఖుడని-దలతునయ్యా మీరు-
బాగుగ నా యంగలార్పు-బాపరయ్యా ॥ చె ॥

వ॥ ఈలాగున బలువిధంబులదలచి మొరలిడి కరగుచున్న ప్రహ్లాదుని ప్రేమదుఃఖంబు సైరించలేక దేవతాసార్వభౌముడౌ శ్రీమన్నారాయణమూర్తి లక్ష్మీసమేతుండై సాత్వికభక్తాగ్రేసరుకడకు వేంచేయున దెట్టులనిన ॥

ద్వి॥ చిత్స్వరూపుడు భక్త-చిత్తానుసారి। యుత్సవపురుషుండు-యురగేంద్రశాయి॥
అన్నిటి తలిదండ్రి-యానెరదాత। మన్నించిదయసేయు-మావల్లభుండు॥
అజరుద్రకోట్లకు-నాదిదేవుండు। నిజదాసవెసనంబు-నిర్వహింపకను॥
తనయునిగనవచ్చు-దల్లిచందమున। వనజాక్షిలక్ష్మితో-వరదుడాక్షణము॥
మెరుపుకోట్లను గేరు-మేనునుదాల్చి। కరుణతో బ్రహ్లాదు-కడకు వేంచేసె॥

క॥ మెరుపునుకనకశలాకను-మరుకాంతినిధిక్కరించు మేనువదయతో।
సరగున వేంచేసినరఘు-మురవైరియుదూరదూర మునగనుపించె॥

వ॥ అంతట నతిదూరమునగనుబడిన సత్తామాత్రుని నిత్యశుద్ధబుద్ధుని నిర్వికారుని ఆదిమధ్యాంతరహితుని సచ్చిదానందుడగు సీతాసమేతుడైన శ్రీరామచంద్రస్వరూపుని శ్రీమన్నారాయణదేవుని దూరమున సేవించి ప్రహ్లాదుండు నిశ్చయముజేయున దెట్టులనిన ॥

౩౮. కాపి—ఆది

పల్లవి

పాహి కల్యాణరాం పావనగుణరాం ॥ పా॥

చరణములు

నా జీవాధారము-నా శుభాకారము ॥ పా॥
నానోము ఫలము-నామేను బలము ॥ పా॥
నావంశ ధనము-నాదైవతనము ॥ పా॥
నా చిత్తానందము-నాసుఖ కందము ॥ పా॥
నాదు సంతోషము-నాముద్దు వేసము ॥ పా॥
నా మనోహరము-నాదు శృంగారము ॥ పా॥
నాపాలి భాగ్యము-నాదు వైరాగ్యము ॥ పా॥
నాదు జీవనము-నాదు యౌవనము ॥ పా॥
ఆగమ సారము-యసుర దూరము ॥ పా॥
ముల్లోకాధారము-ముత్యాల హారము ॥ పా॥
దేవాది దైవము-దుర్జనా భావము ॥ పా॥
పరమైన బ్రహ్మము-పాపేభ సింహము ॥ పా॥
ఇది నిర్వికల్పము-యీశ్వర జన్మము ॥ పా॥
ఇది సర్వోన్నతము-యిది మాయాతీతము ॥ పా॥
సాగర గుప్తము-త్యాగరాజాప్తము ॥ పా॥

క॥ ఇతడే జీవాధారుడు-యితడే నానోముఫలముయింద్రాదినుతుఁడా ।
డితడే మునునను బ్రోచిన-యితడే సర్వేశ్వరుండు నితడేయితడే ॥

వ॥ ఈలాగున తనమది బ్రాంతి జెంద నేల శ్రీమన్నారాయణుండితడే యని నిశ్చయించి శ్రీస్వామిని సేవించి సాష్టాంగ మొనరించుచు నెట్టులనిన ॥

ఉ॥ తల్లి నిజాంకుబిడ్డనల-దామరవైరికి కవ్వచందమే ।
తల్లడపాటిజారునల-భానుడు లేవగ విప్రురీతిదా ।
ఉల్లము నాస జెంది-నిఖిలోత్తమ దేవునిగన్నయంత నే ।
ఝల్లనిబాష్పముల్ వ-దలసాగను బాదములందు వ్రేంక్రుగా ॥

వ॥ అంతట శ్రీహరి అత్యంత దయతో ప్రహ్లాదుని గౌగిలించు నెట్టులనిన॥

ద్వి॥ హరిపాదపద్మముల బట్టి-యంకమందుంచి । కరముకరమునబట్టి-కౌగిట జేర్చి
సామజవరదుండు-జగమెల్ల మెచ్చ । మోముమోమున జేర్చి-మోదంబుమీర ॥
ప్రాపు నీకైతిని-ప్రహ్లాదయనుచు । జాపుజాపొకటి గా-జాచిరిద్దరును ॥
అతడితడని లేక-యాకారయుగము । సతతము నొకటి గా-సంతోషులైరి ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదుండు అత్యంతాత్మహర్షంబు గలవాడై శ్రీహరిని జూచి పిలుచున దెట్టులనిన ॥

౩౮. అసావేరి—దేశాది

పల్లవి

రారా మా యింటిదాక రఘు-వీరా సుకు-మారా మ్రొక్కే-రా ॥

అనుపల్లవి

రారా దశరథకు-మారా నన్నేలు-కోరా తాళలేరా ॥ రా ॥

చరణములు

కోరిన కోర్కెలు-కొనసాగక నే-నీరజనయన నీ-దారిని గని వే-
సారితిగాని-సాధుజనావన-సారవెడలి-సామి నేడైన ॥ రా ॥
ప్రొద్దున లేచి-పుణ్యము తోటి-బుద్ధులు జెప్పి-బ్రోతువుగాని-
ముద్దుగారు నీ-మోమును జూచుచు-వద్దసలిచి-వారను పూజించె ॥
దిక్కు నేననుచు-దెలిసి నన్ను బ్రోవ-గ్రక్కున రావు-కరుణను నీచే-
జిక్కియున్న దెల్ల మరతురా యిక-శ్రీత్యాగరాజుని భాగ్యమా ॥ రా ॥

వ॥ అంతట ప్రహ్లాదస్వామి శ్రీహరిని జేరి అత్యంత సంతోషాలంబున నున్న వార్త విని యిట్టి వేడుకను జూచుటకై సత్యలోకంబుననుండి బ్రహ్మదేవుండు యేతెంచు మార్గం బెట్టులనిన ॥

క॥ హంసతురంగరూఢుడు-హంసార్చితుడాదిదేవు డానందములో ।
గంసారిదర్శనారము-సంసారములోను బ్రహ్మ సరగున వెడలెన్ ॥

౩౯. కల్యాణి—చాపు

పల్లవి

కమలభవుడు వెడలె-గనుగొనరే ॥ క ॥

అనుపల్లవి

విమలహృదయమున-విష్ణుని దలచుచు ॥ క ॥

చరణములు

దండముబట్టి క-మండలమును బూని-
కొండాడుచును గో-దండపాణిని జూడ ॥ క ॥

సారెకు హరినామ-సారము గ్రోలుచు-ధీరుడు నీరధి-తీరమునకు నేడు ॥
ఆజానుబాహుడు-యమరేంద్ర వినుతుడు-
రాజీవాక్షుని త్యాగ-రాజనుతుని జూడ ॥ క ॥

వ॥ ఇటువంటి వైభవములను విని స్వర్గలోకమునుండి దేవేంద్రుండు వచ్చువదెట్టులనిన॥

క॥ నిరవధిసుఖదాయకుడగు-పరమాత్ముని జూడ జిత్త పారవశముచే ।
మరిమరి శృంగారించుక-సురపతి వెంచేయునట్టి సొగసును గనరే ॥

౪౦. తోడి—రూపక

పల్లవి

దొరకునాయని సురల-దొర వెడలెను గనరే ॥ దొ ॥

అనుపల్లవి

కరుగుబంగరు వల్వ-గట్టిసొమ్ములు బెట్టి-
హరిసేవగనులార-నంతరంగమునను గన ॥ దొ ॥

చరణములు

ఘనమైనహరినామము-గానమొనరించుచు-
జనువుననుహరిసేవ-సల్పనెవ్వరికైన ॥ దొ ॥
నేడుతననోముఫల-మీడేరెననిహరిని-
బాడుచునుమనసార-వేడుచును సేవింప ॥ దొ ॥
రాజముఖుడవనిజా-రమణితో జెలగగ-
బూజించు శ్రీత్యాగ-రాజసన్నుతునిగన ॥ దొ ॥

వ॥ ఇవ్విధంబున వెంచేసిన బ్రహ్మేంద్రాది సర్వ సుపర్వ జనంబులత్యంత బ్రహ్మానంద పరవశంబున జూచుచునుండగ ప్రహ్లాదుండు వారిజేరి శ్రీమన్నారాయణమూర్తిని షోడశోపచారంబులచే బూజించి నానావిధకుసుమంబులు చల్లువదెట్టులనిన॥

౪౧. ఆహిరి—చాపు

పల్లవి

చల్లరే రామచంద్రునిపైని పూల ॥ చ ॥

అనుపల్లవి

సొంపైన మనసుతో-నింపైన బంగారు-
గంపలతో మంచి చంపకములను ॥ చ ॥

చరణములు

పామరములుమాని-నేమముతోర-మామనోహరునిపైని-దామరపూల॥
ఈజగతిని దేవ-పూజార్హమౌ పూల-రాజిల్లు మేలైన-జాజి సుమముల॥
అమితపరాక్రమ-ద్యుమణికులార్ణవ-
విమలచంద్రునిపై హృ-త్కుముదసుమముల ॥ జ ॥
ఎన్నరాని జనన మ-రణములు లేకుండ-
మనసార త్యాగరా-జ సుతునిపైని ॥ జ ॥

మంగళము.

౪౨. సౌరాష్ట్రి—ఆది

పల్లవి

నీనామ రూపములకు-నిత్యజయ మంగళం ॥ నీ ॥

అనుపల్లవి

పవమాన సుతుడు పట్టు-పాదారవిందములకు ॥ నీ ॥

చరణములు

పంకజాక్షి నెలకొన్న-యంక యుగమునకు ॥ నీ ॥
నళినారి గేరు చిరు-నవ్వుగల మోమునకు ॥ నీ ॥
నవముక్తాహారములు-నటియించే యురమునకు ॥ నీ ॥
ప్రహ్లాద నారదాది-భక్తులు పొగడుచుండే ॥ నీ ॥
రాజీవనయన త్యాగ-రాజ వినుతమైన ॥ నీ ॥

వ॥ ఈలాగున ప్రహ్లాదస్వామి శ్రీహరిని నానావిధంబులబూజించి భజియించి మంగళముబాడుసమయంబున నిట్టివైభవముల సేవించుటకై సూర్యుండు వెంచేసెనో యన్నట్లు సూర్యోదయమయిన వేదఃకయెట్టులనిన ॥

క॥ సనకసనందనకమలా-సన నారద పాకవైరి సద్భక్తులతో ।
వనజారిబాగ మెరయగ-వనజాప్తుడు చూడనాస గొనియుదయించెన్ ॥

౪౩. ఫరజు—చాపు

పల్లవి

వరమైన నేత్రోత్స-వమును గనుగొన-దరణి వెడలె జూడరే ॥ వ ॥

అనుపల్లవి

భరను విధీంద్రులు-కరచామరముల-నిరుగడలను మెరయ-
నిరతమునను గగనమున-సురలచేతి-విరుల వానకురియ ॥ వ ॥

చ ర ణ ము లు

పరమభాగవత చయములు బాగుగ-హరినామము సేయ-
పురమున ప్రహ్లాదుని కనికరమున-హరియని తలపోయ ॥ ప ॥
వారిధి రాజు నారద సనకాదులు-సారెకు నుతియింపగ-
వారము శ్రీత్యాగరాజ వరదుడల్ల-వారల గని బ్రోవగ ॥ ప ॥

మ ం గ ళ ము.

౪౪. మోహన—ఝంప

ప ల్ల వి

జయమంగళం నిత్య శుభమంగళం ॥ జ ॥

అ ను ప ల్ల వి

మంగళం మంగళం మారామచంద్రునకు-
మంగళం మంగళం మాధవునకు ॥ జ ॥

చ ర ణ ము లు

నిజదాస పాలునకు-నిత్య స్వరూపునకు-
నజరుద్ర వినుతునకు-నగధరునకు ॥ జ ॥
నిత్యమై సత్యమై-నిర్మలంబైన యా-దిత్యకుల తిలకునకు-ధీరునకును ॥
రాజాధిరాజునకు-రవికోటి తేజునకు త్యాగ-
రాజ సుతునకు రామ-రత్నమునకు ॥ జ ॥

శ్లో॥ మంగళం జానకీశాయ మహారాజ సుతాయ చ
మాయా మానుష వేషాయ మహాత్మాయాస్తు మంగళం ॥

ఫ ల శ్రు తిః ॥

శ్లో॥ శ్రీరామ బ్రహ్మతనయ త్యాగరాజేన నిర్మితం ।
పహ్లాద భక్తవిజయ ప్రబంధ భుక్తి ముక్తిదం ॥
యేగాయంతి సదా భక్త్యా యే శృణ్వంతి చ శ్రద్ధయా ।
యే పఠంతి సదా ప్రీత్యా తేషాం సర్వాఘ నాశనం ॥

ప్రహ్లాద భక్తవిజయము పంచమాంకముతో

స మా ప్త ము.

శ్రీగురుభ్యోనమః

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ త్యాగరాజస్వామి ప్రబంధములు

ఆఱవభాగము—నౌకా చరిత్రము

క॥ శ్రీగణనాథపరాత్పర-వాగీశసురేశవంద్యవరగుణసాంద్రా ।
వేగ మెనినుగొల్చెదను-బాగుగ పాలింపవయ్య పార్వతితనయా ॥

క॥ ఏణీలోచన పల్లవ-పాణీ యలినీలవేణి పావనసుత గీ ।
ర్వాణీయనయము మ్రొక్కెద-వాణీ నాజిహ్వయందు వసియింపగదే ॥

క॥ మ్రొక్కెద దేశికవరునకు-మ్రొక్కెద ధర్మార్థ కామ మోక్షదునకు నే ।
మ్రొక్కెద పదములననిశము-మ్రొక్కెద శ్రీరామకృష్ణ మోదాఖ్యునకున్ ॥

క॥ ఇలసత్కవులకు మ్రొక్కెద-దెలియక పద్యములు కృష్ణదేవునిపై నే ।
లలితముగా రచియించితి-బలుకులు తప్పొప్పులున్న బాలింపరయా ॥

క॥ కాకర్లాంబుధి చంద్రుడు-శ్రీకరుడగు త్యాగరాజ చిత్తనివేశా ।
నాకాచరిత మొనర్చెద-శ్రీకాంతా చిత్తగింపు శ్రీరఘురామా ॥

క॥ ధరలో హరికృతనౌకా-చరితంబును విన్నవారు సన్మార్గము చే ।
చిరజీవులై చెలంగుచు-వరసుత ధనములను బడసి వర్ధిల్లుదురే ॥

శా॥ లోకానుగ్రహకారియై మురమా-లోలుండు నందాత్మజుం ।
డా కాంతామణులన్ రమింపమదిలో-నాహ్లాదసంయుక్తుడై ।
పాకారిప్రముఖుల్మునీంద్రగణముల్-బ్రహ్మేశ్వరుల్మెచ్చగా ।
నౌకాక్రీడనొనర్చె గోపికలతో-నారాయణుడత్తఱిన్ ॥

శా। చిత్రం బేమని విన్నవింతు వినరే-చిన్మాత్రుడౌ కృష్ణు చా ।
రిత్రంబెల్ల వినంగనిండు సుఖము-ర్వీపల్లెలో దోచగా ।
పత్రాహారముచేత నిర్మమతులై-బ్రహ్మజ్ఞులేరీతిగా ।
పుత్రాగారధనంబులన్మరచిరే-పుణ్యాత్మలే గోపికల్ ॥

వ॥ ఆసమయంబున పరమాత్ముండైన కృష్ణదేవుండు గోపికలయందు ప్రేమగల
వాడై వేణుగానము సేయ మార్గం బెట్టులనిన ॥

క॥ సురహరుఁడానందముతో-మురళినిఁగొని సకలజనుల మోహింపఁగదా ।
సరిగమపధనిసయను మను-గరుణను కరజముల చేత గానము సల్పెన్ ॥

వ॥ అంతట గోపికామణులు వేణుగానంబు విని యేమొనరించిరనిన॥

క॥ వీనుల వేణురవామృత-పానంబుం జేసి చేసి బలువిరహముచే ।
శ్రీనాథుని వెదకుచు గజ-యానలు పురివీథివీథి కరగిరి మమతన్ ॥

వ॥ ఆసమయంబున పరమాత్ముండైన కృష్ణదేవుండు పండుకొను వ్యాజమున గర
ముల ముత్యములు నిడుకొని వచ్చిరప్పుడు ॥

క॥ ముంగిట గ్రమ్మిన మేఘపు-సంఘము వెడఁగాసినట్టి చందురుఁబగనే ।
ముంగురులంతో లగింపఁజే-లంగెడి శ్రీకృష్ణు మోములలవలు వేడ్కన్ ॥

వ॥ కనుంగొని యంతట గోపికామణులేమి సేయుచున్నారనిన ॥

శా॥ శ్రీరమ్యంబగు గోకులంబున చెలు-ల్చెల్వొందశృంగారులై ।
చాగాచారునిజాడజాడమదిలో-సంతోషముల్మీరగా ।
రారాగాగిటికంచు వేడుచుమదిన్-రంజిల్లు శ్రీకృష్ణుతో ।
నారీరత్నములెల్ల గూడిచనిరా-నందాంబుధిం దేలుచున్ ॥

వ॥ అంతట గోపికామణులు కృష్ణదేవునితోఁ గూడుకొని ఆటపాటలతో వేంచేయు
మార్గం బెట్టులనిన ॥

౧. సురటి రాగము—ఆది తాళము

పల్లవి

శృంగారించుకొని వెడలిరి శ్రీకృష్ణునితోను ॥ శృం ॥

అనుపల్లవి

అంగరంగ వైభోగముతో గో-పాంగనామణులెంతో సొగసుగ ॥

చరణములు

నవ్వుచుకులుకుచునొకతె కొప్పున-బువ్వులుముడుచుచునొకతె-
దువ్వుచుకురులనునొకతె కృష్ణుని-రవ్వజేయుచునొకతె వేడ్కగ ॥
మగడువీడనుచునొకతె రవికె-బిగువునజేర్చుచునొకతె-
తగునలతనకనుచునొకతె పాద-యుగములనొత్తుచునొకతె వేడ్కగ ॥

సొక్కుచుసోలుచునొకతె కృష్ణుని-గ్రక్కునముద్దిడునొకతె-
పక్కునరమ్మనుచొకతె మరుపుల-నక్కరనొసగుచునొకతె వేడ్కగ ॥
పరిమళములుందుచునొకతె శ్రీహరి-హరియనుచునునొకతె-
యురమున జేర్చుచునొకతె పయ్యెద-జారిపి వేడుకొనునొకతె వేడ్కగ॥
సారసాక్షయనునొకతె కను-సైగనుబిలుచుచునొకతె-
రారాయనుచునునొకతె-త్యాగరాజసఖుడనుచునొకతె వేడ్కగ॥శృం॥

వ॥ అంతట గోపికామణులు కృష్ణబ్రహ్మానందావేశంబుగలవారలై యథేచ్ఛగా యమునాతీరమునకు వేంచేయు ముచ్చట యెట్టులనిన ॥

శా॥ వాలాయంబుగ నాటలాడుచు చెలు-ల్వర్ణింపుచుంబోవుచున్ ।
ఆలోలంబగు పుష్పవృక్షములతో-హంసీసమూహంబుతో ।
గీలాలంబున భృంగనాదయుతమా-కందమ్మిబృందంబుతో ।
గాలాంబోధరదీప్తితో డజెలగున్-గాళిందినింగాంచుచున్ ॥

వ॥ అంతట గోపికామణులు అత్యంతకుతూహలంబుచే నొకరొకరు యమునాదేవిని వర్ణించేమార్గంబెట్టులనిన ॥

౨. పంతువరాళి—చాపు

పల్లవి

చూడరేచెలులార యమునాదేవి-సొగసెల్ల సంతోషమున ॥ చూ ॥

అనుపల్లవి

యెజ్జనిపంకేరుహములె అందుయింపైనభృంగనాదములె ॥ చూ ॥

చరణములు

ఇసుకదిన్నెలెంత తెలుపే మేను-యింద్రనీలమువంటినలుపె ॥ చూ ॥
మేటికలువ వ్రజంపుళిలలె అందు-కుటిలమైన చిన్నయలలె ॥ చూ ॥
హంసల రవళిచేజాల దేవి-యదిగో చెలంగెనీవేళ ॥ చూ ॥
పొలతులారపొదరిండ్లే తేనె-లొలుకు ఖర్జూరపుపండ్లే ॥ చూ ॥
ఫలము చే ద్రాక్షలతలే అందు-పచ్చనిచిలుకలజతలె ॥ చూ ॥
వింతవింతవిరులవానే మది-కెంతెంతో మరులయ్యెనె ॥ చూ ॥
కోకిలములుమ్రోసీనే మరుడు-కుసుమశరంబులేసీనే ॥ చూ ॥
చల్లనిమలయమారుతమె కృష్ణ-స్వామినికూడేదిసతమె ॥ చూ ॥
రాజవదనలారకనరే త్యాగ-రాజసఖునిపాటవినరే ॥ చూ ॥

వ॥ అంతట గోపికామణులు ఆనందంబున యమునాదర్శనంబు సేయ సమయంబున నవరత్నఖచిత మయమాట ఓడనుజూచి యిట్లనిరి ॥

క॥ నల్లనియమునానదిలో-దెల్లనిరంగైనయోడ దేలుచు మెరయన్ ।
బల్లవపాణులుపాడగని-సల్లాపముతోడ గ్రీడ సల్పుదలచుచున్ ॥

వ॥ఒకరితోనొకరు కృష్ణునింగూడి పల్లవక్రీడసల్పనాలోచన చేయుమార్గ బెట్టుచు నిన ॥

క॥ బాలుండిదిగాకమహీ-పాలునితనయుండు మేన బంగరుసొమ్ముల్ ।
చాలధరించినవాడే-యేలాగోతలదటంచు నెంచిరితమలోన్ ॥

3. యదుకులకాంభోజి—చాపు

పల్లవి

ఆడవారమెల్ల గూడి మన-మాడుదాము హరిని వేడి ॥ ఆ ॥

అనుపల్లవి

కృష్ణుడుజూడగ మనము జల-క్రీడ సల్ప మంచిది దినము ॥ ఆ ॥

చరణములు

కమలనేత్రునిబాసి సుఖమా ఓడ-గట్టుజేర్ప మనతరమా ॥ ఆ ॥
రాజకుమారుడు వీడు నవ-రత్నసొమ్ములు బెట్టినాడు ॥ ఆ ॥
పసిబిడ్డగాదటవమ్మా వీడు-భయపడునో తెలియదమ్మా ॥ ఆ ॥
తల్లితో చాడి బలుకుదురే మన-తలలువంచ దూరుదురే ॥ ఆ ॥
మాటకుజోడానుగాని మన-యాటలు దెలియకపోని ॥ ఆ ॥
యువతులార మీలోనే మీరు-యోచింప బ్రొద్దుబోయ్యాని ॥ ఆ ॥
చాలుచాలిటు రారమ్మ ఓడ-సలిలమందు దోయరమ్మ ॥ ఆ ॥
త్యాగరాజాప్తుడు వీడు వని-తలమాటలు వినలేడు ॥ ఆ ॥

వ॥ అనినంతట గోపికామణులు హృదయంబెరింగి శ్రీకృష్ణదేవుండు బల్కె నచ్చట యెట్టులనిన ॥

ద్వి॥ పురుషుండు లేక నే-వూబోణులార । తరుణులకెవుడైన-తగదు సాహసము ॥
భామలుసంతోష-పడియుండు లేక । కామకుడచ్చోట-కారాదుకృష్ణ ।
బలిమినిసరసంబు-బాగుగాదు సుమి । కలసైన సౌఖ్యంబు-గల్గదన్నటికి ॥
పరకాంతలనుజూచి-భయమింతలేక । పెరపుమాటాడేవు-పెద్దగా కృష్ణ ॥
మీకు సేతుంబిపుడు-మిక్కిలిగల్గ । ప్రాకటంబుగ సేను-బల్కితినుడిన్ ॥

పసిబాలుడవు నీవు-భారమా చెప్ప । శశిముఖి జరిపింప-శక్తియుండదే ॥
నినుబినాత్మణామైన-నడుచు నాయతుచు। మును వేదశాస్త్రముల్-మొర బెట్టవిన రే॥
జీవుల పాలించు-శ్రీహరి రీతి । గోవులు పెట్టైన-గొల్ల నేనొకడు ॥
పాలన సేతును-బాగు గాము నవి । యాలకింపుడు విగ-లలి వేణులార ॥

వ॥ అనినవిని గోపికామణులు బలికేమార్గంబెట్టులనిన ॥

క॥ లోకములో నిను శిశువని-చేకొనరాదనెడి యది ప్రసిద్ధముగాదే ।
రాకాశశిముఖ వేడ్కగ శ్రీకరసరివారు నవ్వ జేతు వెయనగన్ ॥

వ॥ ఇవ్విధంబు నందనరొడ నమ్మిక లేక పల్కిన గోపికామణులు జూచి యేమను చున్నాడనిన ॥

శా॥ స్వతంబాదవమాట శెల్ల జల-సంచారుండ నేలేక నే ।
ప్రత్యేకంబుగ చెప్పలాడనదిలో-పథ్యంబుగా చెప్పెదన్ ।
నిత్యంబాయుపకీలి మీరబలలే-నిర్వాహమా స్త్రీలకీ ।
కృత్యంబెవ్వరి బాధనోపలదనెం-గృష్ణుండు పూబోండ్రలోన్ ॥

వ॥ అనినవిని గోపికామణులు కృష్ణదేవునియందు తప్పులు బల్కు చెట్టులనిన ॥

౮. సౌరాష్ట్ర—చాపు

పల్లవి

ఏమని నెరనమ్ము కొందుము కృష్ణా-ఎందుకింత వాదు ॥

అనుపల్లవి

బలకమాడు వేళ వలువలు దాచి మ-మ్మలయింపగ లేదా ॥ ఏ ॥

చరణములు

ముదితలరమ్మని తిలకములిడి పంట-మోవి నొక్క లేదా ॥ ఏ ॥
మును నీవు వెన్నారగించి తరుణుల-మోమున బూయలేదా ॥ ఏ ॥
వదినెగారి చందమున వచ్చి పావడ-వదలించి పోలేదా ॥ ఏ ॥
దొంగికితివని చాడిచెప్పబోతె దల్లి-యురమున నుండ లేదా ॥ ఏ ॥
కామించి యజ్ఞపత్నులు వేగరా-వేణుగాన మొనర్ప లేదా ॥ ఏ ॥
ఆనాడు పొంగలి నీకిడికొన్నాళ్లు-వాననుండ లేదా ॥ ఏ ॥
ధరను త్యాగరాజ వినుతుని పలుకులు-తప్పిపోదన లేదా ॥ ఏ ॥

వ॥ అని గోపికామణులు తప్పులు బెట్టిన పల్కులు విని శ్రీకృష్ణదేవుండు తన హృదర్ధ్యంబు తెలియ నిట్లనియె ॥

క॥ ఈనదియు కాదుఁ జలనిధి-కానని భవవార్ధి నిపుడు కడు వేగమున వన్ ।
మానినులార సురాసుర-మానవుల దరింపజేతు మాధవుడనుచున్॥

వ॥ అని మరియు నిట్లనియె ॥

౫. సౌరాష్ట్ర—చాపు

పల్లవి

ఏమేమొ తెలియక బలికేరు చెలులార-నామీద దయలేక ॥ ఏ ॥

అనుపల్లవి

మును మందరగిరి మునుగ కూర్మమై నే-పునదాల్చగ లేనా ॥ ఏ ॥

చరణములు

కరిరాజు మకరిచే గాసి చెందగ నేను-కరుణజూడ లేదా ॥ ఏ ॥
వెరువక నీటజొచ్చిన సోమకుని గొట్టి-వేదము తేలేదా ॥ ఏ ॥
కాళిందిలోని కాళియుని మదంబును-గాలనణచ లేదా ॥ ఏ ॥
మకరము గొంపోయిన గురుపుత్రుని-మరిదెచ్చి యొసగలేదా ॥ ఏ ॥
త్యాగరాజునకు సఖుడైన నాదు-ప్రతాపము వినలేదా ॥ ఏ ॥

వ॥ అని కృష్ణుండు పలికిన పల్కులువిని గోపికామణులు అత్యంత ధైర్యంబుగల వారలై యిట్లనిరి ॥

క॥ భావజజనకుని పల్కులు-భావంబున సత్యమనుచు భయవిరహితలై ।
భావమున నుంచి కృష్ణుని-పావడలను బిగియగట్టి భామలు చనగన్॥

౬. సారంగ—ఆది

పల్లవి

ఓడను జరిపేముచ్చట గనరే-వనితలార నేడు ॥ ఓ ॥

అనుపల్లవి

ఆడువారయమున కాడ కృష్ణుని గూడి-
యాడుచు బాడుచు నందరు జూడగ ॥ ఓ ॥

చరణములు

కొందరు హరికీర్తనములు బాడ-కొందరానందమున ముద్దులాడ-
కొందరు యమునాదేవిని వేడ-కొందరి ముత్యపుసరులసియాడ ॥ ఓ ॥
కొందరు తడబడ పాలిండ్లు కదల-కొందరు బంగరువల్వలు వదల-
కొందర కుటిలాలకములు మెదల-కొందరు బల్కుచు కృష్ణుని కథల ॥ ఓ ॥

కొందరు త్యాగరాజసఖుడేయనగ-కొందరి కస్తురిబొట్టుకరగగ-
కొందరు కొప్పుల విరులు జారగ-కొందరి కంకణములు ఘల్లనగ ॥ ఓ ॥

వ॥ అంతట తరుణీరత్నములెల్ల జలక్రీడసేయుసమయంబున శృంగారించుకొనె డెట్టులనిన ॥

సీ॥ పన్నీరుగంధము-లన్ణకులందరుమేన । బాగుగా నలదిరి-భావుకమున ।
మల్లెలు మొల్లలు-మరువంపుజాజులు । హారముల్దరియించి-రబలలపుడు।
వరమైనపాంబ్రాణి-వత్తులునిలిపిరి । దివ్యమౌ కస్తూరి-దిద్దుకొనిరి ।
అనులవక్కలు తెల్ల-నాకులు జాపత్రి - జాజికాయలజేర్చి-జాణలెల్ల ॥
విడియములుజేసి వలసిరి వేడ్కమీర।స్వర్గభోగంబువివియంచు స్వాంతమునను।
బరగయానందమునపాట పాడుకొనుచు।నోడనలి ప్రేమజరిపిరి యువిదలపుడు॥

వ॥ అంతట గోపికామణులు కృష్ణబ్రహ్మానందావేశంబుగలవారలై ॥

౭. భైరవి—చాపు

పల్లవి

తనయందే ప్రేమయనుచు విరిబోణులు-తలతెలియక నాడేరు ॥ త ॥

అనుపల్లవి

అనయము మోహముమీరగ కృష్ణుడు-
నందరి కన్నిరూపములెత్తి యాడగ ॥ త ॥

చరణములు

కొందరి బంగారుకొంగులుబట్ట-కొందరిపదములు బాగుగనొట్ట-
కొందరి సొగసును కనులారజూడ-కొందరి మనసుదెలసి మాటలాడ ॥
కొందరియంకమునను పవ్వళింప-కొందరి పెదవుల బలుకెంపులుంచ-
కొందరి తనవుల కరలీలసేయ-కొందరివెనక నిలిచి జడవేయ ॥ త ॥
కొందరి నుదుట కస్తూరిబొట్టుబెట్ట-కొందరి తళుకు చెక్కులముద్దుబెట్ట-
కొందరి పాలిండ్ల పన్నీరు జిల్క-కొందరితో త్యాగరాజనుతుడుబల్క ॥

వ॥ ఆ సమయంబున బ్రహ్మేంద్రాదిసురలెల్ల యేమిసేయుచున్నారనిన ॥

క॥ వనితలహృదయము కనుగొని-ఘనసరసక్రీడసల్పు కరుణానిధిపై ।
కనకకుసుమవర్షములుగ-ఘనవానలు గురియజేసి గాంచిరి ప్రేమన్ ॥

వ॥ ఆ సమయంబున మత్తకామినులు యౌవన మదాంధకారులై యేమిసేయుచున్నారనిన ॥

చ॥ కుచములపై జెలంగెడిదు-కూలములం బిగియించి పుష్పముల్ ।
కచములలో ధరించుచును-కాంతలు కోలలు బట్టి కృష్ణుతో ।
వచనములాడుచున్నయది-వారము వీరగర్వశైలమె ।
కుచ్చుముసుకుబాణలీలలను-గూరిమిబాడుచు నోడదోయగన్ ॥

ఓ డ పా ట

రా. పున్నాగవరాళి—రూపక.

ప ల్ల వి

ఏనోము నోచితిమో చెలుల-మేదాన మొసగితిమో ॥ నే ॥

అ ను ప ల్ల వి

శ్రీనాథు గొలువమరే చెలుల-చెక్కిళ్లు నొత్తుచును-
మానకమోవానుచు చం-ద్రానను హృదయాననుంచ॥ ఏ ॥

చ ర ణ ము లు

శ్రీరత్నములు మనము చెలులు-శ్రీమించు యౌవనము-
వారిజలోచనుడు చెలుల పాలాయెగదవమ్మ-
కోరికలీడేరెను యదు-వీరుని కనులార జూడ ॥ నే ॥
బంగారు సొమ్ములను చెలులు-బాగుగా బెట్టుకొని-
శృంగారాంబరములను చెలులు-చెలువొందగట్టుకొని-
సంగతిగానంగములు శు-భాంగునికి నొసంగగ మన ॥ మే ॥
పొంగారు నీనదిలో చెలులు-పొందుగా గుమిగూడి-
మంగళాకారునితో చెలులు-మనసారగూడితిమి-
రంగపతి యుప్పొంగుచు మన-చెంగటను జెలంగగ మన ॥ మే ॥
వాగీశాద్యమరులకు చెలుల-వర్ణింప తరమానె-
త్యాగరాజాప్తునితో చెలులు-భోగము లందుచును-
బాగుగ దమిరేగగ మనయం-రాగము లీలాగు జూడ ॥ నే ॥

వ॥ అంతట గోపికామణుల హృదయంబెరుంగుటకై కృష్ణదేవుం డిట్లనియె ॥

చ॥ కుసుమపువాసనల్విసరి-కోకిల నాదములిందు మ్రోయగా ।
గ్గొసరుచు నిమ్ము వేడుచును-గోర్కులు దీర్పను నాసగెవ్వరే ।
యసదృశమైన నీసొగసు-లబ్జభవాదులకైన గల్గునే ।
పసలక చిల్క కోలలను-మాటికి పల్కెదు దిక్కు నుంపరే ॥

వ॥ అంతట అలలనామణులు కృష్ణునివచనంబులు కపటంబుగా నెంచుకొని బలుకుట యెట్టులనిన ॥

క॥ సొగసేగానికనినన-మ్మగరాదపకీర్తి గాదె మహిలోపలనీ ।
వగలెల్లగట్టిపెట్టుము-నగధరమాకద్దనిఁక నవనవసుమ్మా ॥

౯. సావేరి—రూపక

పల్లవి

చాలుచాలు నీయుక్తులు నడువదు-సారసాక్ష శ్రీకృష్ణా ॥ చా ॥

అనుపల్లవి

శూలధరాదులకరుదైన మముగూడి-సుఖములనుభవింపవే శ్రీకృష్ణా॥

చరణములు

అధర రదనములగని సొక్కుచు మే-మాశించి వచ్చితిమి-
బుధరక్షకశల్యసారథ్యమొనరించి-బొంకు టెరుగ మైతిమి శ్రీకృష్ణా ॥
కండచక్కెరవంటి పలుకులువిని మేము-కామించి వచ్చితిమి-
ఉండియుండి బాలునిగిల్లిమరితొల్లి-యూచే దెరుగమైతిమి శ్రీకృష్ణా॥
త్యాగరాజనుతుడని యతిప్రేమచే-తరుణులువచ్చితిమి-
భోగిశయనమామాటలుమీరకు-బుద్ధిశాలివౌనుసుమీ శ్రీకృష్ణా॥ చా॥

వ॥ అయ్యెడ ॥

క॥ అంజలుసురపతిసభలో-గుంజరదనుజారిసభను గుతుకముగదురర ।
కంజజాసభలో వేడ్కగ-మంజులముఖులాడకొనిరి మాధవుజూడర॥

వ॥ అని యిట్లు పొగడుచు నొకరితో నొకరిట్టులనిరి ॥

౧౦. కాపి—చాపు

పల్లవి

చూతాము రారే యీ వేడ్కను-సుదతులార నేడు ॥ చూ ॥

అనుపల్లవి

పురుహూతాదుల కరుదైనయోడలో-
యువిదలెల్ల వారిని గూడియాడేరు ॥ చూ ॥

చరణములు

ఒకరికొకరు గంధమునలదేరు-ఒకరికొకరు తిలకముదిద్దేరు-
ఒకరికొకరు వీడెములొసగేరు-ఒకరికొకరు హారము వేసేరు ॥ చూ ॥

ఒకరికొకరు వలువలుగట్టేరు-ఒకరికొకరు రవికలుదొడిగేరు-
ఒకరికొకరు కౌగిటగూర్చేరు-ఒకరికొకరు తమలోసొక్కేరు ॥ జూ ॥
ఒకరికొకరు పాటలుపాడేరు-ఒకరికొకరు సరసములాడేరు-
ఒకరికొకరు హరియనిచూచేరు-ఒకరికొకరు కానక భ్రమిసేరు ॥ జూ ॥

వ॥ అని యిట్లు పల్కుచునచ్చరలెల్ల నచ్చటికివచ్చిన యుత్సవంబుగనుంగొనుచుండ గోపికామణు లత్యంతసౌందర్యగర్వంబున నిట్టులనిరి ॥

క॥ హరిహరకమలభవాదులు-నరసురకింపురుషులెల్ల నమ్రులుగాగ ।
స్వరుమనకుచకచవదనా-ధరములగని తప్పువారు ధరలోననుచున్ ॥

వ॥ మరియు నిట్టులనిరి ॥

౧౧. దేవగాంధారి—ఆది

పల్లవి

ఎవరు మనకు సమాన మిలలో-నింతులార నేడు ॥ ఎ ॥

అనుపల్లవి

అవని హరిహర బ్రహ్మాదిసుర-లాసచే మోసపోయిరి గనుకను ॥

చరణము

నలువతనయపై మోహముజెంది-నాడు తగిలిపోయె-
ముద్దులొలుకు శ్రీహరివలచుచు-బృందా లోలుడై పోయె-
చిలువభూషణుడు దారుకావనపు-చెలులపాలాయె గో-
కులమునత్యాగరాజసుతుడు మన-వలల దగిలిపోయె గనుకను ॥ ఎ ॥

వ॥ అంతట గోపికామణులు అత్యంతలావణ్యగర్వముచే మైమరచి యిట్టులనిరి ॥

సీ॥ బొంకులాడుచుతెస్స-భోగింప నేర్చునే । యోడనుజరిపింప నెవరులేదు ।
వనితల జూచిన-వలపింప నేర్చునే । యోడనుజరిపింప నెవరులేదు ।
మనరూపములజూచి-మనవెంటదిరుగునే । యోడనుజరిపింప నెవరులేదు ।
సొగసునమనముల-సొక్కింప నేర్చునే । యోడను జరిపింప నెవరులేదు ।
టనుచుభావింపమాధవుడదిరెరింగి । గొబ్బునడిగాలిబలుమేఘఘోషణముల ।
౧ గూడవర్షముగురియింపనోడలోన । ద్వారముటుకల్గినీరురాదొడరెనపుడు ॥

వ॥ గోపికలమదగర్వంబులణచుటకై యోచించిన శ్రీమత్కృష్ణమూర్తిహృదయంబెరింగి యింద్రాదిసురలేమి సేయుచున్నారనిన ॥

శా॥ పాకారిప్రముఖుల్ వినోదములుస-ల్పన్నాజ్ఞ గావింపగా ।
నాకాశంబుననుండివానవడిగం-డ్లా వేళ ప్రాలెన్ధరిన్ ।
నాకారంధ్రములోజలంబుచొరగా-నత్యంతవ్యాసంగులై ।
శ్రీకారుణ్యనిధేహరేయని చెలు-ల్చింతించిరవ్వాడలోన్ ॥

వ॥ ఆసమయంబున గోపికామణు లత్యంతభయాక్రాంతలై యేమనుచున్నారనిన॥

౧౨. ఘంటా—చాపు

పల్లవి

ఉన్న తావుననుండనియ్యదు వాన-యురుములయితే వెనకతియ్యదు ॥

అనుపల్లవి

సుడిగాలి తోడజుట్టి వడి-వడిగా వానలలై తెగొట్టి ॥ ఉ ॥

చరణములు

ఓడలో రంధ్రముగలిగె యీ-వసితల కెవ్వరుసలిగె ॥ ఉ ॥
కనుల కెందుగానరాదు-గతి కాళింది మనకికమీదు ॥ ఉ ॥
మతిపోవుదారిజనిరమ్మా అపుడె-మదమింప వలదంటినమ్మా ॥ ఉ ॥
మన మొక్కచో గూడరాదు ప్రళయ-మననిదిగా వేరేలేదు ॥ ఉ ॥
రాజవదనలు రారమ్మా త్యాగ-రాజ సఖుని జూడరమ్మా ॥ ఉ ॥

వ॥ ఇవ్విధంబున జాలిం జెందుచు కృష్ణదేవునిజుట్టుకొని గోపికామణులేమనుచున్నారనిన ॥

శా॥ ఈరాజాననునాడికొన్న ఫలమో-యేమానినీశాపమో ।
యీరామామణులేగు వేళగుణమో-యే వేల్పుదుష్కృత్యమో ।
వేకేదారికతోచదేయనిమది-న్వేమారుజింతింపుచన్ ।
నారీరత్నలెల్ల జాలిపడుచు-న్నానావిలాపంబులన్ ॥

వ॥ ఇవ్విధంబున గోపికామణులు వెసనాక్రాంతలయి కృష్ణదేవునికి క్షేమంబు గలుగుకొరకు యమునాదేవిని యిట్లని ప్రార్థించిరి ॥

౧౩. సౌరాష్ట్ర—ఆది

పల్లవి

అల్లకల్లోలమాయెనమ్మ-
యమునాదేవి మా-యార్తులెల్ల దీర్పుమాయమా ॥ ఆ ॥

అనుపల్లవి

మొల్లలచే బూజించి-మ్రొక్కేము బ్రోవుమమ్మా ॥ అ ॥

చ ర ణ ము లు

మాకు బారికి తాళలేక యీ రాజకు-మారుని దెచ్చితిమిం దాక
తారుమారాయె బ్రతుకు-తత్తళించే దెందాక ॥ అ ॥
గాలివానలు నిండా రాయె మా పనులెల్ల-గేలి సేయుట కెడమాయె-
మాకిమితో మమ్మేలు-మగని యెడబాయనాయె ॥ అ ॥
సొమ్ములెల్ల నీకొసగేమమ్మ-యమునాదేవియీ-
సుముఖుని గట్టు జేర్పుమమ్మ-
యెమ్మెకాని బలిమిని-యేల దెచ్చితి నమ్మ ॥ అ ॥
నళినభవుడు వ్రాసిన వ్రాలు యెట్లయినగాని-నాథుడు బ్రతికియుంటే చాలు-
ప్రళయములయ్యాని యే-పని జేసిన భామలు ॥ అ ॥
దేహములెల్ల నొసగేమమ్మా ఓ దేవి కృష్ణ-దేవుని గట్టు జేర్పుమమ్మ-
మోహనాంగుని మేము-మోసపుచ్చితిమమ్మా ॥ అ ॥
మే మొక్కటెంచబోతిమమ్మా మా పాలిదేవు-
డే మేమో యెంచుకొన్నాడమ్మ-
రామరో శ్రీత్యాగ-రాజాప్తుని బాయమమ్మా ॥ అ ॥

వ॥ అని యిట్లు వేడుచున్న సమయంబున విష్ణుపదధ్యానము సేయుచు బ్రహ్మేంద్రాది సురలెల్ల నిట్టులనిరి ॥

క॥ పారము గాననియా భవ-వారిధి నిదరింప జేయు వరదుని కొరకై ।
మూరెడు యమునానదిలో-సారెకు వరిధిల్ల వేడు చందముగ వరే ॥

వ॥ అంతట గోపికామణులు యమునాదేవివలన సౌఖ్యంబు లేమి వెసనాక్రాంతలయి సెంజలి నిట్టులనిరి ॥

సీ॥ బాలభావములోడ-పణతులపాలిండ్ల । పైవవ్రాలించెడి-పద్మనాభు ।
నింటింట జోరబడి-యిల్లాండ్ర బట్టుచు । వేడ్కగా దిరిగెడి-విమలహృదయు ।
ముద్దుగారగ నూరి-ముదితల నేలుచు । నీడను శోభిల్లు నిర్మలాత్ము ।
స్త్రీబుద్ధివల్లను-జెరుచుకొంటిమి గాక । యేల దెచ్చితిమమ్మ-యేలవిభుని ।
తల్లడిల్లెడి కాళిందిదాటితల్లి । చెంతకృష్ణుని నేవేళ జేర్తుమమ్మ ।
ఘనుచు దారుణ్యవతులెల్ల నలరుచుండ । జాలిమదిలోన నగుచుండె సుముఖుడపుడు ॥

వ॥ అట్టి సమయంబున శ్రీకృష్ణదేవుండు గోపికామణుల కేచుటకై జాలిలెందిన వానిరీతి నిట్టులనియె ॥

ద్వి॥ భామలమెచ్చుదురేగు-పండ్లకై నేను । కామించిముత్యముల్-కరములనిండ ॥
నునుచుక నేరాగ-నుప్పొంగివారు । కనులద్రిప్పుచు నెత్తి-కొనివేడ్క-తోడ ॥
మంజుళముఖులార-మదవతులార । కొంజకననుదేగ-గొబ్బున నిటకు ॥
వపుడు నేరానని-యాడుకోలేక । యిపుడుశోకించుట-హీనముగాద ॥
ఇంతకువచ్చుట-యెరుగలేనైతి । యింతులనమ్మరా-దెంతవారికిని ॥

వ॥ వైద్యుడు వెసనపడుచందంబున కృష్ణదేవుండనినవిని గోపికలు మిక్కిలి వెసన పడుచు నిట్లులనిరి ॥

క॥ మానుపజెట్టు తేనియను-మానక తెచ్చుచుదిన్పిమానినీ ।
తానుభుజింపలేక వసు-ధాస్థలి నొల్కగబోసుకొన్నచం ।
దానపురంబునన్వెలయు-దానవవైరినిగూడలేక నే ।
మానము పోవనాయెనన-మందరుబాపము పోసుకొంటిమే ॥

వ॥ అనుచు నంతట గోపికామణులు జన్మాంతరకృతపూజాఫలములు దలచి యే మను చున్నారనిన ॥

౧౪. ఘంటా—ఆది.

పల్లవి

పెరుగు పాలు భుజియించి తనువుల-బెంచినదెల్ల నిందుకా ॥ పె ॥

అనుపల్లవి

నిరవధిసుఖదాయక మావయసు-నీటనుగలసేటందుకా ॥ పె ॥

చరణములు

అత్తమామలకోసకై మేనెందు-రాడినదెల్ల యిందుకా-
సత్తగలిగియుకనైన యుందుమని-సంతసిల్లినదిందుకా ॥ పె ॥
ఆసదీర నీసేవ వలయునని-అరసినదెల్ల నిందుకా-
పాసియుండక సేరక పెద్దలచే-బాముల జెందిన దిందుకా ॥ పె ॥
స్నానపానములు జేయువేళ నిను-ధ్యానము జేసినదిందుకా-
మేను నీసొమ్ములు జేయుటకై-మేనుల్లాడిన దిందుకా ॥ పె ॥
తలిరుబోణులై యమునానదిలో-తల్లడిల్లెటందుకా-
వలచుచు కోలిజన్మను రామునిచే-వరములుబడసిన దిందుకా ॥ పై ॥
కోటిజన్మములు తపములుచేసి-కోరినదెల్ల నిందుకా-
సాటిలేని నీలీలలు మనసున-సైరించియున్న దిందుకా ॥ పె ॥

ఆగమనిగమపురాణచారుడని-యనుసరించినదిందుకా-
త్యాగరాజనుత తారకనామని-తత్వముదెలిసినదిందుకా ॥ పై ॥

వ॥ ఈవిధంబున వెసనాక్రాంతలై కలవరించే గోపికాసుందరులం జూచి, శ్రీకృష్ణ దేవుండు బ్రతుకనుపాయము బల్కె నెట్టులనిన ॥

ఉత్సాహ॥ అంగలార్పరాదెయో భు-జంగవేణులార యీ ।
యంగజారికైన కర్మ-మంతరావలంబు సా ।
రంగనేత్రలారపంచ-రంగుకంచుకంబులన్ ।
బొంగివచ్చునీటికట్టి-పొందుగాగనుంపరే ॥

వ॥ అపత్కాలోపాయమైనవార్తలువిని గోపికామణులేమిసేయుచున్నారనిన ॥

క॥ ఆమనవిని విని సుదతులు-క్షేమముకోరకైనదామశీఘ్రముగానే ।
యేమరకకంచుకమ్ములు-నేమముతోనునుపదాననిల్వకపోయెన్ ॥

వ॥ నవరత్నఖచిత కనకమయమైన కంచుకమ్ములు నౌకారంధ్రములోనుంపనందు నిల్వకనిమిషమున నీటబోజూచి గోపికామణులిట్టులనిరి ॥

౧౫. పున్నాగవరాళి—చాపు.

పల్లవి

కృష్ణా మాకేమి దోవ బల్కు-కీర్తిగల్గును దేవదేవ బాల ॥ కృ ॥

అనుపల్లవి

సరిగరవికెలెల్ల బోయె-వెఱ్ఱిచలికి మేనోర్వదాయె శ్రీ॥ కృ ॥

చరణములు

సరివారిలో సిగ్గుబోయె-నీరుజానులపై దాకనాయె శ్రీ ॥ కృ ॥
సర్వము నేనను కొన్న నీకు-సామర్థ్యముజూపుచిన్న శ్రీ ॥ కృ ॥
పాయలేనిమమ్ము నీవు యేయు-పాయమైన దెల్పిబ్రోవు శ్రీ ॥ కృ ॥
మాతో జేరగయింతబాధ గల్గె-మరతుమాయిక ప్రాణనాథ శ్రీ ॥ కృ ॥
ఇందుకనుచు తల్లి సాకెనో లేక-యేపాపులకండ్లుతాకెనో శ్రీ॥ కృ ॥
రాకేందుముఖ దయరాదా త్యాగ-రాజార్చిత బ్రోవరాదా శ్రీ ॥ కృ ॥

వ॥ ఇవ్విధంబున నత్యంతవెసనంబుచే గన్నీరొల్కగా గలవరించే గోపికాసుందరులం జూచి కృష్ణదేవుండిట్లనియె ॥

క॥ శోకింపవేళగాదిది-రాకాశశివదనలారరజతమునుంచా ।
నౌకారంధ్రములోపల-శోకలుపదలించి మీరుగొబ్బునవిడరే ॥

వ॥ అనినంతట గోపికామణులు లజ్జాక్రాంతులై యిట్టులనిరి ॥

క॥ రాజముఖుండాడగవిని-రాజీవదళాక్షులంతరంగములోనం ।
శోచముతో వెతజెందుచు-స్త్రీజన్మంబేలగల్గె భీభీయనుచున్ ॥

౧౬. వరాళి—చాపు

పల్లవి

ఇందుకేమి సేతుమమ్మ కృష్ణు-డింతో మాటలాడెనమ్మ ॥ ఇం ॥

అనుపల్లవి

మగువలంటె యింత వాదా-మాకు మానమే ప్రాణముగాదా ॥

చరణములు

గుసగుసలందేమివచ్చు చెలువారు-ఉసురంటేవ్వారుబోవచ్చు ॥ ఇం ॥
వనితలగని యెవరికైన కృష్ణా-వంచనగా బల్కదగునా ॥ ఇం ॥
హాటము సేయ వేళగాదు ఆత్మ-హత్యగాని వేరె లేదు ॥ ఇం ॥
నగ్నముగా నిల్వవశమా కృష్ణా-నలుగురిలో నీకు యశమా ॥ ఇం ॥
నామాటలు విని మీరు వేగ-నను గట్టుజేర్చ బోనీరు ॥ ఇం ॥
లలనల పాపము లేమో యీ-లాగు వ్రాతలుండెనేమో ॥ ఇం ॥
వెలకు దీసిన వలపు రాదు-వెలదుల యుక్తి నమ్మరాదు ॥ ఇం ॥
రాజన్య యిటు యెంచవలదు త్యాగ-రాజవినుత ప్రేమగలదు ॥ ఇం ॥

వ॥ అంతట గోపికామణులు కృష్ణదేవుని నమ్మవచ్చునని యొకరితో నొకరు ఆలోచన చేసి యిట్టులనిరి ॥

క॥ అగణితలోకాధారుడు-నిగమాగమ సంచారుండు నిర్మలహృదయుం ।
డగధరుడనయము బ్రోచును-తగ నాపదు వనితలార వరటుండనుచున్ ॥

౧౭. మోహన—చాపు

పల్లవి

వేదవాక్యమని యెంచిరి యీ-వెలదులెల్ల సమ్మతించిరి ॥ వే ॥

చరణములు

చీరలన్నియు వదలించిరి యెంతో-సిగ్గుచేతనందు నుంచిరి ॥ వే ॥
అందున నిలువక పోయెను మేను-లందరికి తడవనాయెను ॥ వే ॥
కనుగొందురోయని సరగున పాలిండ్ల-కరముల మూయమరుగునా ॥ వే ॥
మానములను మూసుకొందురో తమ-ప్రాణములను గాచుకొందురో ॥
చెలులనోరెండగనాయెను నీరు-చిలుచిలుమని యెక్కువాయెను ॥ వే ॥
వల్వలుగానక పోయెను సతుల-వదనములటు స్రుక్కనాయెను ॥ వే ॥
కరిగికరిగి యంగలార్చిరి చెలులు-కమలాక్షునురమున జేర్చిరి ॥ వే ॥

కనులగాటుక నీరు కారగా జూచి-కాంతుడింతో ముద్దుగారగా ॥ వే ॥
రమణుల మదమెల్ల జరిగెను త్యాగ-రాజనుతుని మదికరిగెను ॥ వే ॥

వ॥ అంతట గోపికామణులు విసనాక్రాంతలై యేమనుచున్నారనిన ॥

ఉ॥ లగ్నము దెట్టిదో వనిత-లందరువచ్చిన వేళో దేవతల్ ।
మగ్నలజేసిరో కమల-మందుజనించినవాని వ్రాతయో ।
విఘ్నము వచ్చునా యనుచు-వింటిమివార్తలు విశ్వసింపుమా ।
వగ్నలమైతిమేమిగతి నాథ దుకూలము లెందుగానమే ॥

వ॥ అని గోపికామణులు జన్మాంతరసుకృతంబుచే ప్రపంచభోగభాగ్యంబులన్ని నశ్వరమనియెంచి శ్రీకృష్ణమూర్తి పాదారవిందంబుచేరుటకై యోచించెమార్గం బెట్టులనిన ॥

చ॥ బ్రతుకనుదారిగానమిక-భారము తాళదె యోడలో ఫలమా ।
గతికనుబట్టెనీరిపుడు-గొబ్బున శ్రీహరిపాదపద్మముల్ ।
మతినిదలంచుకొంచువర-మాధవ నామమునోటబల్కరే ।
పతితుల బ్రోతువాడుమన-పాలిటగల్గి సుఖంబులిచ్చునే ॥

వ॥ అని తలంప నాసమయంబున సర్వాధారుండును నిర్వికారుండును నిరంజనుండును ఆదిమధ్యాంతరహితుండును జగన్మోహనాకారుండును గా దర్శనంబిచ్చిన శ్రీకృష్ణదేవునిం జూచి గోపికలు యిట్టులనిరి ॥

౧౮. పున్నాగవరాళి—ఆది

పల్లవి

హరిహరి నీయొక్క దివ్య పా-దారవింద మియ్యవే ॥ హ ॥

అనుపల్లవి

ధరనుగలుగు భోగభాగ్యమెల్లను-తథ్యముగాదుసుమీ శ్రీకృష్ణా ॥

చరణములు

సనక సనందన శ్రీనారద శుకా-ర్జున ఘనులెల్ల నుతించు-
వనజనయన బ్రహ్మాది-సంక్రందను లనయము సేవించు ॥ హ ॥
విను వేదపురాణాగమశాస్త్ర-విద్యలయందు చరించు-
ఘనసమనీల నిరంజన నిర్గుణ-కనికరముగ త్యాగరాజు భావించు ॥ హ ॥

వ॥ ఇవ్విధంబున నుండెడు గోపికామణులంజూచి ॥

చ॥ పరమదయాకరుండు నిజ-భక్తజనావనుడప్రమేయుడా ।
శరగణనీరదానిలుడు-శంకరమిత్రుడు కాంతరూపుడీ ।
తరుణులువొందునట్టిపరి-తాపముజూచి కరంగి వేగమై ।
కరుణయొనర్పదల్చుచును-గాంతలకిట్లనియెన్ ప్రియంబునన్ ॥

క॥ మన్నె ధ్యానము సేయుచు-గన్నీరుల నిల్పి మీరు కరములు గళమున చే ।
గన్నులు మూసి భజింపుడు-పన్నగమీ పాలి వేల్పు ఫలమిచ్చుదయన్ ॥

వ॥ అని పలికిన కృష్ణదేవుని పలుకులు విని గోపికామణులు ॥

సీ॥ వ్యాధులుగలవారు-వైద్యుని మాటలు । విశ్వాసములతోడ-వినినయటుల ।
పూర్ణగర్భిణులయిన-పొలతులెల్లను మంత । సాని చెప్పినమాట-సల్పినట్లు ।
పరిచారకాదులు-భాగ్యవంతుని మాట । దప్పక విన్నట్లు-దరుణులెల్ల ।
పరమేశ్వరుని మాట-భక్తితో విని కను । లూసి భజించిరి-వాని మెరసి ॥
యంధకారంబు వర్షంబు నణగిపోయి । నోడదరి చేరవచ్చెను పోడిమిగను ।
గనకమయ వస్త్రముల రమ్య కంచుకముల । జూచియుప్పొంగిరా వేళ సుదతులెల్ల ॥

వ॥ కోటిమన్మథాకారుండైన కువలయనేత్రుని జూచి గోపికామణులేమి సేయు
చున్నారనిన ॥

ఉ॥ కలువలరాజు చందమున-గాంతి చెలంగెడి కృష్ణుమోమునం ।
దిలకపు చాకచక్యమును-దివ్యసువర్ణపు కుండలంబులం ।
జెలగు కపోలయుగ్మమును-జేడియలందరుం జూచినంతనే ।
తొలుత విచుఃఖముల్మరచి-తోడుత పాడిరి సంతసిల్లుచున్ ॥

వ॥ మరియు గోపికామణులేమి సేయుచున్నారనిన ॥

ఉ॥ మంజుళభావరూపజిత-మన్మథు జంద్రకులప్రదీపు ।
కుంజరపోషుశోభన-కుంజగృహాంతనివాస మానిహృ ।
త్కంజవిహారు ధీవర-కాంచనచేలుని జూచినంతనె ।
కంజదళాక్షులెల్లహరి-కౌగిట జేర్చిరి సంతసిల్లుచున్ ॥

వ॥ గోపికామణులు కృష్ణమూర్తికి శృంగారించే దెట్టులనిన ॥

౧౯. పున్నాగవరాళి—ఆది.

పల్లవి

గంధము పుయ్యరుగా పన్నీరు ॥ గం ॥

అనుపల్లవి

అందమైన యదునందనుపై-కుందరదన లిరవొందగ పరిమళ॥ గం ॥

చరణములు

తి- కముదిద్దరుగా కస్తూరి-తిలకముదిద్దరుగా-
కలకలమను ముఖ కళగని సొక్కుచు-బలుకుల నమృతము లొలికే స్వామికి॥
చేలము కట్టరుగా బంగరు-చేలము కట్టరుగా-
మాలిమితో గోపాలబాలులతో-నాలమేపిన విశాలనయనునికి ॥ గం ॥
హారతులెత్తరుగా ముత్యాల-హారతులెత్తరుగా-
నారీమణులకు వారము యౌవన-వారకయొసగే వారిజాక్షునికి ॥ గం ॥

పూజలు సేయరుగా మనసార-పూజలు సేయరుగా-
జాజులు మరి విరివాజులు దవనము-రాజిత త్యాగరాజనుతునికిని॥ గం॥

వ॥ ఆ సమయంబున గోపికారత్నముల మధ్యంబున కృష్ణుండు ॥

సీ॥ ఋక్షబృందములోన-రేరాజు చందాన । పక్షివాహనుడంను-బరగుచుండె ।
దేవతాసమితిని-దేవేంద్రు చందాన । పరమాత్ముడా వేళ-బరగుచుండె ।
నవరత్నరాజిలో-నాయకమణిరీతి । పావనుడా వేళ-బరగుచుండె ।
కరిణీనిచయమున-గరిరాజు చందాన । బాగుగా కృష్ణుండు-బరగుచుండె ॥
బ్రహ్మరుద్రాదివేల్పులు పద్మనాభు । చాకచక్యంబు గనుగొని సంతసిల్లి ।
కనకసుమపూజలొనరించి కొంచిహారిని । స్వస్వభవనమ్ములకు జేగసతులుజనిరి॥

౨౭. సౌరాష్ట్రి—ఆది

పల్లవి

ఘుమఘుమ ఘుమయని వాసనతో ముద్దు-గుమ్ములు వెడలిరి చూడరె॥

చరణములు

మమతతోను సురవరులెల్ల సురతర-సుమ వానలుగురియింప వేడ్కగ ॥
నలువంకపగలువత్తులు తేజరిల్లగ-చెలగ సాంబ్రాణిపొగలుగ్రమ్మ గంధపొ-
డులు చల్లుచుపయ్యెదలదీయుచు పన్ని-
రులుచిలుకుచు యమునకులనీరునితో ॥ ఘు ॥
బంగారు చీరెలు రంగైన రవికలు-నుంగరములు వెలయంగ సొగసుగ భు-
జంగశయనుడగు రంగపతిని జూచి-పొంగుచుతనివార కౌగలించుచును ॥
వరమైనకనకనూపురములుఘల్లన-యురమున ముత్యాలసరులెల్లగదలగ-
కరమున సొగసైన విసురటులచే వి-
సరుచు త్యాగరాజ వరదుని పొగడుచు ॥ ఘు ॥

వ॥ అంతట గోపికామణులు అత్యంత కుతూహలముచే కృష్ణదేవుని దోడ్కొని విడిదిలోనుంచి మంగళము బాడెదట్టులనిన ॥

మంగళము

౨౮. సురటి—చాపు

పల్లవి

మా కులమునకిహ పరమొసగిన-నీకు మంగళం శుభ మంగళం ॥

అనుపల్లవి

మా కులబ్రోచిన మదనజనక నీకు-మంగళం శుభ మంగళం॥ మా॥

చ ర ణ ము లు

మదగజగమన మానితసద్గుణ నీకు-మంగళం శుభ మంగళం-
మదమోహరహిత మంజుళరూప మరినీకు-మంగళం శుభ మంగళం ॥
మనసిజవైరిమానస సదన నీకు- మంగళం శుభ మంగళం-
మనవిని విని మమ్మేలుకొన్న నీకు-మంగళం శుభ మంగళం ॥ మా ॥
మామనసున నెలకొన్న కృష్ణా నీకు-మంగళం శుభ మంగళం-
మామనోహర పాలిత త్యాగరాజ-మంగళం శుభ మంగళం ॥ మా ॥

ఫల శ్రుతిః ॥

శ్లో॥ త్యాగరాజకృతాం పుణ్యాం కథాం సాధుమనోహరాం ।
యే శృణ్వంతి వరా లోకే తేషాం కృష్ణం ప్రసీదతి ॥

ఇతి శ్రీత్యాగరాజ విరచిత నౌకాచరిత్రము సమాప్తము.

శ్రీత్యాగరాజగురుస్వామి సంగ్రహము.

సీ॥ ఏకశాకలితుండ-లోకోపకారియై । నౌకాచరిత్రము-న్నతిరచించె ।
వేదయాపరుడు ప్ర-హ్లాదభక్తవిజయ । మనుప్రబంధమొనర్చి-వినుతికెక్కె ।
శ్రీమహాత్ముడు రామ-నామాంకితంబగు । వివిధకృతుల్ జేసి-భువిని నిలిపె ।
సేవయశాలి గా-నానూనగానతా । నానుపమానవి-జ్ఞానియయ్యె ॥
రమణ నేగుణి వేంకటరమణభాగ । వతగృహంబువబత నిరూపితసురూపు ।
డయ్యె నాతని త్యాగరాజార్యవర్య । ధైర్యవిజితామరాహార్యు దలతు నెపుడు ॥

శ్రీత్యాగరాజస్వామి ముఖ్యశిష్యులై వాలాజానగరమందుండిన
కుప్పయ్యా వేఙ్కటరమణభాగవతులవారిచే రచియింపబడిన

1. శ్రీగురు స్తోత్రాష్టకము

శ్లో॥ శ్రీమానమ్బుజ సంభవాన్వయలస త్కాకర్లవంశాగ్రణీ ।
న్యాయవ్యాకరణ ప్రమాణగతివి ద్విద్వజ్జనారాధితః ।
సాఙ్గాధీత విలోడితశ్రుతిశిఖా దుగ్ధాబ్ధి లబ్ధామృతో ।
జ్యోతిర్మార్గవిదాంవరో విజయతే సత్త్యాగరాజో గురుః ॥

శ్లో॥ స్తుత్యః కోపి మహాత్రవఘూద్వహకథా పియూష వర్షీ ఘనో ।
రామబ్రహ్మ మహామహీధరభవ స్సత్త్యాగరాజాహ్వయః ।
బీజం ధర్మ మయూరతాణ్డవవిధే ర్వీణాధనుష్మల్లస ।
త్తన్త్రీ శిక్షణ విద్యుతాసమాకృతో గానధ్వనిర్వస్సవై ॥

శ్లో॥ వ్యాసో నైగమచర్చయా మృదుగిరా వాల్మీకజన్మా మునిః ।
వైరాగ్యే శుక ఏవ భక్తివిషయే ప్రహ్లాద ఏవ స్వయం ।
బ్రహ్మా నారద ఏవ చాప్రతిమయోః సాహిత్యసంగీతయోః ।
యో రామామృతపాననిర్జితశివస్తం త్యాగరాజం భజే ॥

శ్లో॥ యో వానిశం స్వగుణజాలగృహీతహంస । వంశోత్తమం వహతి మానసపజ్ఞరాత్రౌ।
యస్యాప్రియం ప్రియమపి స్పృశతే న చేతః ।
స్తం త్యాగరాజగురువర్యమహం నతోఽస్మి ॥

శ్లో॥ యస్య స్మృతిః కలిమలం హరతి ప్రజానాం ।
సన్దర్శనం చ తనుతే హరిభక్తియోగం ।
నిఃశ్రేయసాయ జయతే భువి యత్కటాక్షః ।
తత్త్యాగరాజగురురేవ సదా గతిర్మే ॥

శ్లో॥ సర్వాత్మనా జయతి మూర్తమమూర్తమస్య ।
క్షేమాయ యత్తదమృతం కృపయా జనేస్మిన్ ।
బ్రహ్మైవ యస్య వపుషాగత తార భూమా ।
సత్త్యాగరాజగురురేవ పరా గతిర్మే ॥

శ్లో॥ బ్రహ్మా బ్రహ్మాదిదుర్జ్ఞేయం నిజతత్త్వవివక్షయా ।
స్వేభ్యో యదాత్మనా జజ్ఞే త్యాగరాజస్స మే గతిః ॥

శ్లో॥ లోకే హి శీలవగుణాః కతివా నసన్తి । కిం తైరసత్కృతిరతైరపి గానశాస్త్రైః ।
యస్త్యాగరాజకవిరాజవచోఽమృతాని ।
పాస్యత్యహర్నిశమహో బత తస్య భాగ్యం ॥

2. శ్రీగురుస్తోత్ర పంచరత్నములు.

శా॥ శ్రీమత్పంచనదాఖ్యపట్టణనివా-సిన్ సంతతోల్లాసినిన్ ।
రామబ్రహ్మసుతున్ శ్రితావళిహితున్-రాజీవనేత్రాములో ।
ద్దామాంఘ్ర్యంబుజభృంగు రామచరిత-ధ్యానానుషంగుండునై ।
ప్రేమన్ మీరిన త్యాగరాజగురు నే-బ్రీతిన్ సదా గొల్చెదన్ ॥

మ॥ ఎడలేకన్ రఘురాముదివ్యపదముల్-యేవేళనుల్లంబులో ।
విడువంజాలని ప్రేమ నెంచుచు జగ-ద్విఖ్యాతులౌ భక్తులుం ।
బుడమిన్ భూసురరాజముఖ్యులు సదా-పూజించి సేవించగా ।
గడు వేడ్కన్ భువికీర్తిచే వెలయు శ్రీ-కాకర్లవంశాబ్ధిచం ।
ద్రుడునౌ మద్గురుత్యాగరాజును సదా-రూఢిన్ మదిం గొల్చెదన్ ॥

శా॥ కామక్రోధముఖారిషట్క విజయుం-గారుణ్య పాథోధిరా ।
ట్ప్రేమున్ భూతదయాది సద్గుణగణాఢ్యున్-నారదార్యానుగం ।
సామాధుర్య రసైకపాత్రు నిబర-బ్రహ్మాత్మ-సంధానుడై ।
భూమిన్ మీరిన త్యాగరాజగురునే-బూజింతు నశ్రాంతమున్ ॥

చ॥ నిరతము రామపాదనవ-నీరజముల్ సుహృదాబ్జపీఠిపై ।
గురుతుగ నుంచి పుష్పముల-గూర్మిని బూజ యొనర్చి భక్తితో ॥
స్మరణము చేసి మ్రొక్కు-లిడు-సాధులచే నుతుడైనయట్టిమ ।
ద్గురుడగు త్యాగరాజబుధ-కోవిదు సేవలతున్ మనంబునన్ ॥

క॥ గురువుల సేవలు ధరలో-బరతత్త్వము బోధచేసి పరఫలధనంబుల్
సరగున గైకొన శ్రీహరి-గురిజూపెడు త్యాగరాజగురుని భజింతున్ ॥

---

3. శ్రీగురు మఙ్గలాష్టకము.

శ్లో॥ శ్రీమత్కాకర్ల వంశాబ్ధిచంద్రాయామల తేజసే ।
పూర్ణాయ పుణ్యశీలాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ రామబ్రహ్మసుపుత్రాయ రామనామసుఖాత్మనే ।
రామచంద్రస్వరూపాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ నారదాచార్యకరుణా పాత్రాయాద్భుతకీర్తయే ।
ధీరాయ నిర్వికారాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ శ్రీకారుణ్యసముద్రాయ లోకానుగ్రహకారిణే ।
సాకేతాధిపభక్తాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ యోగిపుఙ్గవమిత్రాయ యోగానన్దస్వరూపిణే ।
రాగలోభవిముక్తాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ గానశాస్త్రప్రవీణాయ కలికల్మషనాశినే ।
శరణాగతపోషాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ కావేరీతీరవాసాయ కారుణ్యామృతవర్షిణే ।
అవనీసురరాజాయ త్యాగరాజాయ మఙ్గళం ॥

శ్లో॥ స్వస్తిప్రజాభ్యః పరిపాలయన్తాం న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః ।
గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాస్సుఖినో భవన్తు ॥

ఇతి శ్రీ త్యాగరాజగురుస్వామి కృతులు
సమాప్తము.